సంపుటము VI
నెం. 3

9 ఏప్రిల్, 1990
సోమవారం
(శక సం. 1912,
చైత్రము 19).

# ఆంధ్రప్రదేశ్ శాసనసభ కార్యకలాపములు

## అధికార నివేదిక

### విషయ సూచిక


| | | పేజీ నెం. |
|---|---|---|
| 1. | ప్రశ్నలు – వాగ్రూప సమాధానములు. | 201 |
| 2. | స్వల్పవ్యవధి ప్రశ్న – వాగ్రూప సమాధానములు. | 226 |
| 3. | సభా కార్యక్రమము. | 231 |
| 4. | రూలు–304 క్రింద సభా దృష్టికి తేసుకువచ్చిన విషయము: రంగారెడ్డి జిల్లా ఇబ్రహీంపట్నం శాసన సభ్యులు శ్రీ కె. రాములుపై జరిగిన దాడి గురించి. | 243 |
| 5. | 1990–91 సంవత్సరానికి బడ్జెటు గ్రాంట్లకొరకు అభ్యర్థన. | 253 |

(1) అభ్యర్థన నెం. XXXIII – మత్స్య పరిశ్రమ
(2) అభ్యర్థన నెం. XXXV – సహకారం
(3) అభ్యర్థన నెం. XXXI – వ్యవసాయం
(4) అభ్యర్థన నెం. XXXIV – అడవులు
(5) అభ్యర్థన నెం. XLVIII – పౌర సరఫరాల పరిపాలన
(6) అభ్యర్థన నెం. XXXII – పశు సంవర్థక మరియు పాడి పరిశ్రమ అభివృద్ధి
(ప్రతిపాదించబడినవి)


(మిగతా 3వ కవరులో)

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ముద్రణాలయ కమీషనరుగారిచే శాసనసభ
ముద్రణాలయము, హైదరాబాదునందు ముద్రించబడినది.

1992.

# ఆంధ్రప్రదేశ్ శాసనసభ

## ప్రధానాధికారులు

| | |
|---|---|
| సభాపతి | : శ్రీ పి. రామచంద్రారెడ్డి |
| ఉపసభాపతి | : శ్రీ ఎ. ధర్మారావు |
| అధ్యక్షుల పేర్ల పట్టిక | : శ్రీ కె. ప్రభాకరరావు<br>శ్రీమతి ఎస్. ఉమాదేవి వెంకటస్వామి<br>శ్రీ డి. శ్రీపాదరావు<br>శ్రీ కె. కళావెంకటరావు<br>శ్రీ కె. ఎర్రన్నాయుడు<br>శ్రీ టి. యాదగిరిరెడ్డి |
| కార్యదర్శి | : శ్రీ ఎ.వి.జి. కృష్ణమూర్తి |
| సంయుక్త కార్యదర్శి | : శ్రీ పి. సత్యనారాయణ శాస్త్రి |
| ఉపకార్యదర్శులు | : శ్రీ వి.వి. భాస్కరరావు<br>శ్రీ ఎస్. సూర్యనారాయణ మూర్తి |
| సహాయ కార్యదర్శులు | : శ్రీమతి ఎస్.బి. సుమిత్రాబాయి<br>శ్రీ వి. పద్మనాభన్<br>శ్రీ టి. సూర్యనారాయణరెడ్డి<br>శ్రీమతి ఎం.వి.ఎస్. జయలక్ష్మి<br>శ్రీ బి.వి. రామారావు<br>శ్రీ టి. రంగారెడ్డి<br>శ్రీ కె. శౌరిరెడ్డి<br>శ్రీ డి. సుబ్రహ్మణ్యం<br>శ్రీ ఎ.డి. భాస్కరరెడ్డి |
| చీఫ్ రిపోర్టర్ | శ్రీ ఎం.హెచ్. కేశవరావు |

పేజీ. నెం

6. పంచాయతీరాజ్ శాఖామంత్రి ప్రకటన. .. 258
మండల ప్రజాపరిషత్ అధ్యక్షులు, జిల్లా ప్రజాపరిషత్
అధ్యక్షులు ప్రభుత్వ ఉత్తర్వులను అమలుచేయుట
గురించి.

7. 1990-91 సంవత్సరానికి బడ్జెటు గ్రాంట్లకొరకు .. 262
అభ్యర్థన.
(1) అభ్యర్థన నెం. XIX – సాంకేతిక విద్య
(2) అభ్యర్థన నెం. XVIII – సాధారణ విద్య, క్రీడలు
కళలు మరియు సంస్కృతి
(చర్చ కొనసాగుతున్నది)

8. ప్రకటన : శ్రీ జె. రామమోహనరావు అరెస్టు, .. 287
తదుపరి విడుదల గురించి.

ఆంధ్రప్రదేశ్ శాసనసభ చర్చలు
అధికార నివేదిక

(రెండవ సమావేశము: పదహారవ రోజు)

---

సోమవారము, 9 ఏప్రిల్, 1990

---

(సభ ఉదయం 8.30 గంటలకు సమావేశమైనది)

(సభాపతి అధ్యక్షస్థానములో ఉన్నారు)

## ప్రశ్నలు - వాగ్రూప సమాధానములు

### ద్రావిడ భాషలకు కుప్పంలో విశ్వవిద్యాలయం

189-

*773- సర్వశ్రీ ఎన్. చంద్రబాబునాయుడు (కుప్పం), జి. ముద్దుకృష్ణమ నాయుడు (పుత్తూరు):- ఆర్థిక, విద్యుచ్ఛక్తి శాఖ మంత్రి దయచేసి ఈ క్రింది విషయములు తెలిపెదరా:

(అ) చిత్తూరు జిల్లా, కుప్పంలో ద్రావిడ భాషల కొరకు ఒక విశ్వవిద్యాలయాన్ని నెలకొల్పుటకు ఏదేని ప్రతిపాదన కలదా;

(ఆ) అయినచో, అందు గూర్చిన వివరములేవి?

ఆర్థిక, విద్యుచ్ఛక్తి శాఖామంత్రి (శ్రీ కె. రోశయ్య): (అ) అవునండి.

(ఆ) యాజమన్యంలో దక్షిణాది రాష్ట్రాలకు భాగస్వామ్యం కల్పిస్తూ ఒక విశ్వవిదాలయాన్ని కేంద్ర విశ్వవిద్యాలయంగా, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ఏర్పాటు చేయవలసిందిగా 29-3-1990 తేదీన కేంద్ర ప్రభుత్వాన్ని కోరడం జరిగింది.

ఇది చెబుతూ ఇంతకు ముందు ద్రావిడ యూనివర్సిటీని పెట్టాలనే ఆలోచన వచ్చినప్పుడు దాని పరిశీలన కోసం జస్టిస్ శ్రీ ఆవుల సాంబశివరావుగారి అధ్వర్యంలో ఒక కమిటీని వేశారు. ఆ కమిటీ పరిశీలన చేసి కావలసిన సలహాలు ఇచ్చారు. దక్షిణాదిరాష్ట్రాలను అన్నిటిని కలుపుకుని, కేంద్రాన్ని కూడా కలుపుకుని చేస్తే బాగుంటుందని అప్పట్లో ప్రభుత్వం ఆలోచన చేసింది. ఏ ఒక్క దక్షిణాది రాష్ట్రాల నుంచి కూడా అనుకూలమైన ధోరణి కనిపించలేదు. మద్రాసువారు, కేరళవారు మావల్ల కాదని చెప్పారు. కర్నాటక

---

*An asterisk before the name indicates confirmation by the Member.



J.No. 47-1

ఆనాటి గవర్నరు పాప్యులర్ గవర్నమెంటు ఎన్నికైన తరువాత వారితో మాట్లాడండని అన్నారు. ఏమైనప్పటికీ రాష్ట్రం దాన్ని ప్రారంభించేటటువంటి పరిస్థితి మాత్రం కనిపించడంలేదు. అందువల్ల 29–3–90 న రాష్ట్ర ముఖ్యమంత్రి కేంద్రప్రభుత్వానికి వ్రాశారు. కేంద్ర యూనివర్సిటీగా దీన్ని ఆంధ్రరాష్ట్రంలో పెట్టాలని వ్రాశారు.

శ్రీ ఎన్. టి. రామారావు (హిందూపూర్) :– అధ్యక్షా, ఇది అతి ముఖ్యమైనటువంటిది. దక్షిణాది రాష్ట్రాల సమన్వయ సిద్ధాంతానికి పునాదిరాయిగా ఉంటుందని మనవి చేస్తున్నాను. ఇది వరకు మీకుతెలుసు, బ్రిటిష్ ప్రభుత్వం హయాంలో ఉమ్మడి మద్రాసు రాష్ట్రంగా ఉన్నవారము, ఉమ్మడి సంస్కృతి కలిగినటువంటిది, సంస్కృతి సిద్ధాంతపరమైనటువంటి సమస్యలుగాని, ముఖ్యంగా రాష్ట్రాలన్నిటికి కూడా సంబంధించినవి; మేలు కలయికకు ఎంతో అవసరం అనేది కాబట్టి, భాషలో కూడా ఒక విధమైన సమన్వయమైన, ప్రత్యేకమైన అవగాహన ఉంటే బాగుంటుందని ఆనాడు ఆలోచించడం జరిగింది. అప్పుడు, ముఖ్యంగా, ప్రభుత్వానికి సంబంధించినంతవరకు కుప్పం దగ్గర ఆ ద్రావిడ విశ్వవిద్యాలయాన్ని పెట్టాలని అక్కడ సుమారు వెయ్యి ఎకరాల భూమిని కూడా కేటాయించడం జరిగింది. అది నేను ప్రత్యేకంగా మద్రాసులలో డి.ఎం.కె. సమావేశానికి వెళ్లినప్పుడు, అప్పుడు వారిని కోరడం కూడా జరిగింది. కర్నాటకలో కరుణానిధిని మీరు అది అంగీకరించాలని కోరాను. ఈ సందర్భంగా చెప్పుతున్నాను; అక్కడ కర్నాటక ముఖ్యమంత్రి వర్యులు ఉన్నారు; తమిళనాడు ముఖ్యమంత్రివర్యులు ఉన్నారు. కేరళ ముఖ్యమంత్రివర్యులు ఉన్నారు. వారందరి సమక్షంలో నేను యీ విశ్వవిద్యాలయం సంగతి ప్రస్తావనకు తెచ్చి అప్పుడు ఉన్న తెలుగుదేశం, ప్రభుత్వం వెయ్యి ఎకరాల భూమిని మంజూరు చేయడానికి నిర్ణయించినట్లు చెప్పాను. మనమందరం కూడా ఒక సంస్కృతికి చెందినవారము; ఇటువంటి సమైక్యతా భావం మన రాష్ట్రాలకు పటిష్ఠంగా ఉంటుంది; అవగాహన బాగా ఉంటుందనే ఉద్దేశ్యంతో ఆనాడు చేయడం జరిగింది. దానికి సంబంధించినంతవరకు అప్పటి సిద్ధాంతాన్ని మేము వదిలేస్తాము, ప్రభుత్వం కోరితే వారికి ఏమైనా సలహాలు కూడా అందచేస్తాము. గౌరవ మంత్రిగారితో కోరేది ఏమిటంటే, అప్పుడు ఉన్నవారందరు కూడా అంగీకరించారు. నామమాత్రంగా అంగీకరించారు. వ్రాతపూర్వకంగా నిర్ధారణ చేయడం లేదు. నేను చెప్పాను అప్పుడు – అది సమంజసంగా ఉన్నదనే భావం నేను ముఖ్యంగా మనవి చేశాను. ఈ సమక్యతా భావనా సిద్ధాంతానికి బద్ధులై ఉన్నారా? మీరు ఏవిధంగా దీన్ని చేయడానికి నిర్ణయం చేసుకున్నారో దయచేసి చెప్పవలసిందిగా కోరుతున్నాను.

శ్రీ కె. రోశయ్య:– నేను ప్రశ్నకు కేవలం రిటెన్ ఆన్సర్‌ను చదివి ఊరుకోకుండా ఎలాబొరేట్‌గా చెప్పడం జరిగింది. ప్రతిపక్షనాయకులవారితో మాట్లాడినప్పుడు సూత్రప్రాయంగా అంగీకరించారన్నారనే మాట చెప్పారు. ఈ ప్రభుత్వం డ్రాఫ్టు బిల్లును వారికి పంపిస్తూ, మీరు కూడా కలిసిరండి, మీ పార్టిసిపేషన్ కావాలని వ్రాసినప్పుడు అధ్యక్షా, దీనిలో కేరళ ముఖ్యమంత్రి అని స్పష్టంగా తెలియపరచడం జరిగింది. మేము కలిసి రాలేము అనే మాట తెలియపరచడం జరిగింది. కర్నాటకలో ఆనాడు ఉన్న గౌరవనీయులైన శ్రీ పెండేకంటి వెంకట సుబ్బయ్యగారు గవర్నరుగా ఉన్నారు; వారు ఏమి వ్రాశారంటే, గవర్నరుగా నిర్ణయంతీసుకోవడం సమంజసంకాదు; ఎన్నికలు అయిన తరువాత, పాప్యులర్ ప్రభుత్వం ఏర్పడితే, వారితో మాట్లాడండి అనే మాట వారు వ్రాశారు. తమిళనాడు ప్రభుత్వానికి సంబంధించినంతవరకు కరుణానిధి గారు అనేకమైన క్వొరేస్

వేస్తూ మనకు ఉత్తరం రాయడం జరిగింది. పాండిచెరి నుంచి సమాధానం లేదు. వాటి అన్నిటిని చూచిన తరువాత యీ రాష్ట్ర ప్రభుత్వం కేబినెట్ మీటింగు ది. 17–3–1990వ తారీఖున వారు తెలియపరచినటువంటి అభిప్రాయాలు, అది కాకుండా యీ ద్రావిడ విశ్వ విద్యాలయం ఎస్టాబ్లిష్ చేయాలంటే మొట్టమొదట రు. 8 కోట్లు కావాలి. ఎస్టాబ్లిష్ మెంటు ఆఫ్ యూనివర్సిటీ బిల్డింగ్స్ కోసం దాని తరువాత మరో 10 కోట్లు రికరింగు ఎక్స్‌పెండిచరు కూడా రాబోయేటటువంటి 5 సంవత్సరాలలో ఖర్చుచేయవలసిన అవసరం ఉంటుంది. ఇంత పెద్ద మొత్తాన్ని మనం ఖర్చు చేసే స్థితిలో లేము. మిగతా దక్షిణాది రాష్ట్రాల వారు కలిసి వచ్చే సూచనలు లేవు. అయినప్పటికీ కూడా యీ యూనివర్సిటీ రావడం మంచిదనే భావన ఉన్నది. కాబట్టి, కేంద్రప్రభుత్వానికి ముఖ్యమంత్రిగారు ఉత్తరం వ్రాశారు. ఇది సెంట్రల్ యూనివర్సిటీగా మీరు టేకప్ చేయండని వ్రాయడం జరిగింది. ప్రతిపక్ష నాయకులు చెప్పింది వాస్తవమే. వెయ్యిఎకరాలు కుప్పంలో భూమిని కేటాయించవలసిందిగా రెవిన్యూ డిపార్టుమెంటుకు వ్రాయడం జరిగింది. వీటిని దృష్టిలో పెట్టుకుని, ఇది రావాలనే కోరిక ఉన్నది – రావడానికి మన దగ్గర వనరులు పరిమితంగా ఉన్నాయి. ప్రక్క రాష్ట్రాలతోడ్పాటు అంతగా లేదు. అయినా కూడా ఇది రావాలనుకుని, కేంద్రప్రభుత్వానికి అభ్యర్థన చేయడం జరిగింది. మంత్రివర్గం ఆ నిర్ణయం తీసుకున్నది ఆ నిర్ణయాన్ని తెలియచేస్తూ మార్చి 29వ తారీఖున ముఖ్యమంత్రిగారు కేంద్రప్రభుత్వానికి ఉత్తరం వ్రాశారనే మాట మనవి చేస్తున్నాను.

శ్రీ ఎన్. చంద్రబాబునాయుడు:– అధ్యక్షా, జస్టిస్ ఆవుల సాంబశివరావుగారి కమిటీని ఎవరు వేశారు? ఆ కమిటీ యొక్క రెకమండేషన్స్ ఏమిటి? అదేవిధంగా, మంత్రిగారు చెప్పినట్లుగా లెటర్స్ వ్రాశారని అన్నారు. చాలా ముఖ్యమైన విషయం. ద్రావిడ కల్చర్ కోసం ఒక సెపరేట్ యూనివర్సిటీని పెడతారా? కుప్పంలో వెయ్యి ఎకరాల భూమిని ఇచ్చారని చెప్పారు. నేను మంత్రిగారిని కోరడమేమంటే, వీలైనంతతొందరలో మీరు కేంద్రప్రభుత్వానికి, మూడు రాష్ట్రాలను ఫాలో అప్ చేసి పెట్టడానికి ఏర్పాటు చేస్తారా? రెండవది – శ్రీ ఆవుల సాంబశివరావు కమిటీని ఎవరు వేశారు? అందులోని రికమండేషన్స్ ఏమిటి?

శ్రీ కె. రోశయ్య:– అధ్యక్షా, 1989 మేలో, సాంబశివరావు అధ్యక్షులుగా ఒక కమిటీ డ్రాఫ్టు బిల్లును ప్రభుత్వానికి అందించినట్లుగా సమాచారం ఉంది. వారిని ఏ తారీఖున వేశారనే మాట తెలియదు కాని, ఎర్లియర్ గవర్నమెంటే, అంటే శ్రీ రామారావు ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు, ఆవుల సాంబశివరావు అధ్వర్యంలో దీన్ని పరిశీలనచేయడానికి కమిటీ వేయడంజరిగింది. ఇప్పుడు శ్రీ చంద్రబాబునాయుడుగారు చెప్పినట్లుగా ఒక వైపున కేంద్రప్రభుత్వంతో పరష్యూ చేస్తూ, మరొకవైపున తిరిగి రాష్ట్రాలను సంప్రదించడానికి మాకు ఎలాంటి అభ్యంతరం కూడా లేదు. ఆ ప్రయత్నం కూడా చేస్తామని మనవి చేస్తున్నాను.

శ్రీ జి. ముద్దుకృష్ణమనాయుడు:– పాయింట్ ఆఫ్ క్లారిఫికేషన్. కేంద్ర ప్రభుత్వానికి వ్రాసినట్లుగా గౌరవ మంత్రిగారు చెప్పారు. ఈ నాలుగు రాష్ట్రాలలో ప్రజా ప్రభుత్వాలున్నాయి. కనుక ముఖ్యమంత్రుల సమావేశం ఏర్పాటు చేస్తే, ఒక అంగీకారం కుదురుతుంది. కేంద్రప్రభుత్వంలోని హ్యూమన్ రిసోర్సెస్ డెవలప్‌మెంట్ మినిష్టర్ కానీ, యు.జి.సి ఛైర్మన్ మరియు నాలుగు రాష్ట్రాల ముఖ్యమంత్రుల సమావేశం సి.ఎం. గారు ఏర్పాటు చేసే అవకాశం ఉందా?

శ్రీ కె. రోశయ్య:– దీని కోసం దక్షిణాది రాష్ట్రాల సమావేశం అవసరం లేదు. సదరన్ రీజినల్ కౌన్సిల్ సమావేశం జరిగినప్పుడు, దానిలో నేను కూడా సభ్యుడినే కనుక అక్కడ ప్రస్తావిస్తాను. మరొకసారి చర్చిస్తాను.

## కాకతీయ విశ్వవిద్యాలయపు పి.జి. కేంద్రములను ఉస్మానియా విశ్వవిద్యాలయం స్వాధీనం చేసుకొనుట

190–

*324–క్యూ– సర్వశ్రీ పొన్నాల లక్ష్మయ్య (జనగామ), జి. ముకుందరెడ్డి (పెద్దపల్లి), డి. శ్రీపాదరావు (మంథని), పి. రాజం (నేరెళ్ల), పి. జగన్నాయక్ (ములుగు) పి.వి. రంగారావు (హనుమకొండ):– ఆర్థిక, విద్యుచ్ఛక్తి శాఖ మంత్రి దయచేసి ఈ క్రింది విషయములు తెలిపెదరా:

(అ) కాకతీయ విశ్వవిద్యాలయపు కొన్ని పి.జి. కేంద్రాలను ఉస్మానియా విశ్వవిద్యాలయం స్వాధీనం చేసుకొన్న విషయం వాస్తవమేనా;

(ఆ) అయినచో, అందుకు గల కారణములేవి?

శ్రీ కె. రోశయ్య:– (అ) అవునండీ.

(ఆ) ఈప్రశ్న ఉత్పన్నం కాదు.

శ్రీ ఎం. ఓంకార్ (నర్సంపేట):– అధ్యక్షా, ఇటీవల కాకతీయ విశ్వవిద్యాలయానికి కరీంనగర్, ఖమ్మం జిల్లాలో గల పి.జి. సెంటర్స్‌ను అనుబంధం చేసి మరింత పటిష్ఠం చేయాలని విజ్ఞప్తులు అందాయా? అందితే ఏం చర్యలు తీసుకుంటారు?

శ్రీ కె. రోశయ్య:– అధ్యక్షా, ఖమ్మం, కరీంనగర్, ఆదిలాబాదు, వరంగల్ జిల్లాలు ఈ యూనివర్సిటీ పరిధిలో ఉన్నాయి. దీనిని స్ట్రెంగ్తెన్ చేయడానికి కావలసిన సంస్థలను అనుబంధీకరణ చేయడం జరిగింది. అసలు యూనివర్సిటీ పెట్టినప్పుడు గోదావరి ఖని, కొత్తగూడెంలలోని రెండు పి.జి. సెంటర్స్‌ను కాకతీయ యూనివర్సిటీకి ఇవ్వడం కానీ, తిరిగి తీసుకోవడం కానీ జరగలేదు. ఈ రెండు పి.జి. సెంటర్స్ ఉస్మానియా విశ్వ విద్యాలయం క్రింద కాకతీయ యూనివర్సిటీ పెట్టేటప్పటికే ఉన్నాయి. దీని క్రింద కొన్ని కోర్టు వ్యవహారాలు జరిగాయి. సర్వీసు విషయాల పేచీలు వస్తాయని కొందరు అధ్యాపకులు కోర్టులో వేయడం జరిగింది కోర్టు డైరెక్షన్స్‌వున్నాయి. నాలుగు జిల్లాలకు చెందిన సాధారణ కాలేజీలను కాకతీయ యూనివర్సిటీ పరిధిలోకి తీసుకు వెళ్లి, గోదావరిఖని, కొత్తగూడెం పి.జి. సెంటర్స్‌ను మాత్రం ఉస్మానియా యూనివర్సిటీ క్రింద ఉంచారు. కొత్తగూడెంలో గల మైన్స్ కాలేజీ కూడా ఉస్మానియా విశ్వవిద్యాలయం పరిధిలో ఉంది. అవి పోను మిగతా అన్నీ కూడా కాకతీయ యూనివర్సిటీ పరిధిలో ఉన్నాయి.

శ్రీ బి. వెంకటేశ్వరరావు (మధిర):– కొత్తగూడెం విషయం చెప్పారు. సిద్దిపేట, నిజామాబాదు, ఖమ్మం, వైరాలలో ఈన్ని చోట్ల పి.జి. సెంటర్స్ ఏర్పాటు చేశారా? అక్కడ ఈ పి.జి. సెంటర్స్‌ను కాకతీయ యూనివర్సిటీ పరిధి క్రింద పెట్టకుండా, నేరుగా ప్రభుత్వమే నడిపే అవకాశం లేదా? అక్కడ ఎం.ఫిల్. పి.హెచ్.డి. చేసిన వారే అధ్యాపకులుగా ఉన్నారు. అటువంటి అర్హతలు గల వారు లేరా? సూటిగా సమాధానం చెప్పాలి. మైనింగ్ విషయం చెప్పారు. నిజామాబాదు, రాజమండ్రి, ఖమ్మం, సిద్దిపేట, వైరాలలో : సెంటర్స్ నేరుగా ప్రభుత్వం నడపవచ్చు కదా? లేక అక్కడ గలవారికే అప్పచెప్పే ప్రతిపాదన ఉందా?

శ్రీ కె. రోశయ్య:– సిద్దిపేట మెదక్ జిల్లాలో ఉంది. ఈ సెంటర్ కాకతీయ యూనివర్సిటీ పరిధిలోకి రాదు. ఖమ్మం, కరీంనగర్, వరంగల్, ఆదిలాబాదు, ఈ నాలుగు జిల్లాలలో గల పి.జి. సెంటర్స్ 2. గోదావరిఖని, కొత్తగూడెంలలో ఉన్న రెండు పి.జి. సెంటర్స్ ఉస్మానియా విశ్వవిద్యాలయం ఆధ్వర్యంలో ఉన్నాయి. కొన్ని రాష్ట్ర ప్రభుత్వం నేరుగా పెట్టిన పి.జి. సెంటర్స్ ఉన్నాయి. ఆ వివరాలు నా వద్ద లేవు. యూనివర్సిటీ పరిధిలో పెట్టిన పి.జి. సెంటర్స్ మరికొన్ని ఉన్నాయి. ఖమ్మం, గోదావరిఖని సెంటర్స్‌ను యూనివర్సిటీ పరిధి నుంచి తప్పించి, రాష్ట్ర ప్రభుత్వం తీసుకునే అవకాశం లేదు. ఇది కూడా బహుశా ఊహాజనితమైన జవాబు కావచ్చు. కాకతీయ యూనివర్సిటీ పరిధిలోకి వెడితే సర్వీసు విషయాలకు ఇబ్బంది వస్తుందని కోర్టుకి వెళ్లిన విషయంగా చెబుతున్నారు. ఆ ఇబ్బంది రేపు రాష్ట్ర ప్రభుత్వం తీసుకున్నా రావచ్చును. ఏమయినా రాష్ట్ర ప్రభుత్వానికి తీసుకునే ప్రతిపాదన, ఆలోచన లేదు.

శ్రీ జి. ముద్దుకృష్ణమ నాయుడు:– కర్నూలు జిల్లా శ్రీ కృష్ణదేవరాయ యూనివర్సిటీ, నూజివీడు నాగార్జునా యూనివర్సిటీ పరిధులలో వున్నాయి అక్కడ కూడా ఈ ఇబ్బంది ఉంది. కోర్టుకి వెళ్లినట్లు మంత్రిగారు చెప్పింది వాస్తవమే. సర్వీస్ మేటర్స్ దెబ్బతింటాయని, ఉస్మానియా, ఆంధ్ర, వెంకటేశ్వరా విశ్వవిద్యాలయాల లోనే ఉండాలని కోరినమాట వాస్తవం. పి.జి. సెంటర్స్‌ను యూనివర్సిటీలకు పెట్టారు కనుక యూనివర్సిటీల వైస్ ఛాన్సలర్స్‌తో, లా డిపార్ట్‌మెంటులో సమావేశాన్ని ఏర్పాటుచేసి, చర్చిస్తారా?

శ్రీ కె. రోశయ్య:– అందుకు నాకు అభ్యంతరం లేదు. గౌరవ సభ్యులు విద్యా శాఖామంత్రిగా కూడా పని చేశారు కనుక వారికి కూడా అనుభవం ఉంటుంది. ఏమయినా సూచనలు వ్రాసి పంపితే వాటిని ఆహ్వానిస్తాము. పంపాలి.

శ్రీ డి. శ్రీపాదరావు:– కాకతీయ యూనివర్సిటీలో కొన్ని ఉస్మానియా యూనివర్సిటీ క్రింద తీసుకున్నారని అన్నారు. కరీంనగర్ శాతవాహన పి.జి. సెంటర్‌ను ఇంత వరకూ ఎవరూ టేకప్ చేయలేదు. ఉస్మానియా యూనివర్సిటీతో సంబంధం ఉంది కనుక వారు టేకప్ చేస్తారా?

శ్రీ కె. రోశయ్య:– ఇది ఆంధ్రప్రదేశ్ యూనివర్సిటీ అమెండ్‌మెంట్ యాక్ట్, 1987– నెం. 28, 1987 క్రింద నాలుగు జిల్లాలను కాకతీయ యూనివర్సిటీ క్రిందకు తెస్తూ, ఈ చట్టం వచ్చింది. అక్కడ గల సాధారణ కళాశాలలన్నీ నిర్వహించబడుతున్నాయి. ఒకటో, రెండో తప్ప. శాతవాహన సంస్థ ఉస్మానియా యూనివర్సిటీకి 1980–81లో

అప్లియేట్ అయింది. అక్కడగల స్టాఫ్, స్టూడెంట్స్ కోరిన ప్రకారం 1981వ సంవత్సరంలో ఉస్మానియా విశ్వవిద్యాలయం క్రిందకు వచ్చింది. గవర్నమెంటు 8-9-89నాడు జి.ఓ.ఎం.ఎస్.నెం. 287, ఎడ్యుకేషన్ ప్రకారం దీనిని టేకోవర్‌చేసి 1989-90 నుంచి టేకోవర్ చేయాలని ప్రభుత్వం ఆదేశం ఇచ్చింది. రికరింగ్ గ్రాంటు రూ. 20 లక్షలు సంవత్సరానికి మంజూరు చేయడం జరిగింది. ఉస్మానియా యూనివర్సిటీ రిజిస్ట్రారు కాకతీయ యూనివర్సిటీ కన్‌కరెన్స్ కావాలనే మాట చెప్పారు. శాతవాహన సెంటర్ కరీంనగర్‌లో లొకేట్ అయింది. కరీంనగర్ కాకతీయ యూనివర్సిటీ పరిధి క్రిందకు వస్తుంది. కనుక కన్‌కరెన్స్ కావాలని కోరారు.

## కె.సి. కెనాల్ క్రింద రెండవ పంటకు నీటి సరఫరాపై నిషేధం

182—

*275–శ్రీమతి జి. అరుణ (చంద్రగిరి):– ముఖ్యమంత్రి దయచేసి ఈ క్రింది విషయములు తెలిపెదరా:

(అ) కె.సి. కెనాల్ క్రింద రెండవ పంటకు నీటి సరఫరాపై నిషేధం ఉన్నదా;

(ఆ) అయినచో, ప్రభుత్వం ఆ నిషేధాన్ని ఎత్తివేస్తుందా?

ముఖ్యమంత్రి తరఫున పంచాయతీరాజ్ శాఖమంత్రి (శ్రీ ఆర్. చెంగారెడ్డి):–(అ), (ఆ) తుంగభద్ర డ్యాంలో నీటిలభ్యత, ఏ జల సంవత్సరంలోనైనా కె.సి.కెనాల్‌కు చేసే నీటి కేటాయింపు, ఖరీఫ్ సీజనులో వాడుకొన్న నీరు, ఖరీఫ్ సీజను చివరినాటికి హక్కుప్రకారం రావలసిన మిగిలిన నీరు ఆధారంగా కె.సి. కాల్వ క్రింద రెండవ పంటకు నీరు అందించడం జరుగుతుంది.

శ్రీమతి జి. అరుణ:– అధ్యక్షా, కె.సి. కెనాల్ కెపాసిటీ ఎంత? ఎంత నీరు వస్తుంది? వరి రెండవ పంటకు నీరు ఇవ్వకపోయినా, మెట్ట పంటలకు అయినా నీరు ఇవ్వవచ్చును కదా?

శ్రీ ఆర్. చెంగారెడ్డి:– తుంగభద్ర నుంచి 10 టి.ఎం.సి. వస్తుంది. దానిలో ఈ ఖరీఫ్ సీజన్‌లో 7.93 టి.ఎం.సి. మాత్రమే ఎలొకేట్ అయింది. కేవలం వర్షాలు లేకపోవడంతోనే ఖరీఫ్‌కు ఇవ్వలేని పరిస్థితి ఉంది. వర్షాలు వస్తే రెండు పంటలకు ఇవ్వడం జరుగుతుంది.

శ్రీ కె. సుబ్బారెడ్డి (కోయిలకుంట్ల):– కె.సి. కెనాల్ పరిస్థితి 'అంగట్లో అన్నీ ఉన్నా అల్లుడి నోట్లో శని' అన్నట్లుంది. పేరుకు మాత్రం కడప–కర్నూలు జిల్లాలకు వ్యవసాయ పనులకు నీటిని సప్లయి చేయడానికి కె.సి. కెనాల్ ఉంది కానీ 1961వ సంవత్సరంలో తయారయిన కెనాల్ అది. చాలా దుస్థితిలో ఉంది. నీరుపారే వసతి లేదు. నీరు వదిలినా కాలువల వెంట పోకుండా, ప్రక్కకు పోతుంది. కర్నూలు, కడప జిల్లాలకు నీరు చేరడం లేదు. కె.సి. కెనాల్‌ను సక్రమంగా అభివృద్ధి చేయడానికి, ఆధునీకరణ

చేయడానికి కె.సి. కెనాల్ సిస్టంను నేషనల్ వాటర్ మేనేజిమెంటు స్కీము క్రింద తీసుకోవడం జరిగింది. ప్రపంచ బ్యాంక్ ఎయిడ్ ఇవ్వడానికి ముందుకు వచ్చింది. కానీ మన ఇరిగేషన్ డిపార్టుమెంటు వారు ఇన్వెస్టిగేషన్ చేయనందువల్ల వర్క్స్ పెండింగులో ఉన్నాయి. మొదలు పెట్టలేదు. కనీసం త్రాగడానికి కూడా నీరు సప్లయి చేయడానికి వీలు లేకుండా ఉంది. కాలువలు పర్మిట్ చేయడం లేదు. కె.సి. కెనాల్ సిస్టం వల్ల రైతులకు చాలా నష్టాలు జరుగుతున్నాయి కనుక సమగ్ర చర్చ దీనిపై జరుగవలసిన వసరం ఉంది. క్వశ్చన్, ఆన్సర్ తీసుకున్నా సమస్య తీరదు. ఒక గంట చర్చకు దయచేసి అవకాశం కల్పించాలని కోరుతున్నాను. ఒకప్పుడు కె.సి. కెనాల్ క్రింద 60 టి.ఎం.సి. నీరు పారేది. ఇప్పుడు గత కాంగ్రెస్ ప్రభుత్వ దయవల్ల 10 టి.ఎం.సి.లు మాత్రమే తుంగభద్ర డ్యాం నుంచి ఇస్తున్నారు. మిగతా 29 టి.ఎం.సి.లకు వర్షాధారం అవసరం. తుంగభద్ర పరివాహక పరిసరాలలో వర్షాలు ఎంత వరకూ కురుస్తున్నాయో తెలిసినదే. రాయలసీమలో ఎప్పుడు వర్షాలు కురుస్తాయి, ఎప్పుడు నీరు దొరుకుతుంది? ప్రతి సంవత్సరం ఆనవాయితీగా త్రాగడానికి నీరు వచ్చేది. ఈ సంవత్సరం నా నియోజక వర్గంలో నీరు వెనక్కి పోయింది. త్రాగడానికి వచ్చేది కూడా రాక 30, 40 గ్రామాల వారు నానా ఇబ్బందులూ పడుతున్నారు. త్రాగడానికయినా నీరు సప్లయి చేస్తారా?

శ్రీ ఆర్. చెంగారెడ్డి:– అధ్యక్షా, కె.సి. కెనాల్ రిపేర్స్ కోసం ఈ సంవత్సరం రూ. 1 కోటి కేటాయించాము. ఎస్టిమేట్స్ తయారయినాయి. టెండర్స్ పిలుస్తున్నారు. నేషనల్ వాటర్ మేనేజిమెంటు ప్రకారం కూడా రూ. 9.5 కోట్లు ప్రపోజల్స్ ఉన్నాయి. అవి కూడా ప్రిపేర్ చేయడం జరుగుతోంది.

మిస్టర్ స్పీకర్:– వారు ఒక గంట చర్చ కోసం అడిగారు. వీలు కాదు. సంబంధిత ఎం.ఎల్.ఏ.లను పిలిచి, మీ ఛేంబర్‌లో మీటింగ్ పెట్టి ఏం చేయబోతున్నారో చెబితే సరిపోతుంది. డేట్ పెట్టి చెప్పండి.

శ్రీ ఆర్. చెంగారెడ్డి:– అందుకు అభ్యంతరంలేదు.

శ్రీ పి. శివారెడ్డి (జమ్మలమడుగు):– మంత్రిగారు ఒక గంట చర్చకు అవకాశ మిస్తానన్నారు.

శ్రీ ఆర్. చెంగారెడ్డి:– కాదు. ఛేంబర్‌లో మీటింగ్ పెడతాము.

శ్రీ ఎన్.టి. రామారావు:– అధ్యక్షా, ఒక విధంగా చిన్నదిగా చూసినా, తీవ్రమైన సమస్య ఇది. 1961వ సంవత్సరంలో నిర్మించినా, ఈనాటి వరకూ దానికి ఆధునీకరణ జరగలేదు. లీకేజేస్ చాలా ఉన్నాయి. దీనిపై గత ప్రభుత్వం కూడా ఆలోచించింది. ఎట్లా చేయాలని అనుకోవడం జరిగింది. ప్రపంచ బ్యాంకు నిధులు సేకరించాలనేది ఉంది. కనుక ప్రజలకు, వ్యవసాయానికి, రాయలసీమ ప్రాంతానికి సంబంధించిన సమస్య కనుక గౌరవ సభ్యులందరూ పాల్గొనడానికి అవకాశం కల్పించాలి. "లెట్ ఇట్ బి ఓపెన్ డిస్కషన్".

శ్రీ ఆర్. చెంగారెడ్డి:– ప్రతిపక్ష నాయకులు చెప్పినట్లుగా వారి సలహాలు తీసుకోవడం జరుగుతుంది. సంబంధిత శాసన సభ్యులను పిలిచి మాట్లాడడం జరుగుతుంది.

శ్రీ ఆర్. రాజగోపాలరెడ్డి (లక్కిరెడ్డిపల్లి):– అధ్యక్షా, కె.సి. కెనాల్ చాలా ఓల్డ్ ఆయకట్స్‌లో ఒకటి. అయినప్పటికీ చాలా దుస్థితిలో ఉంది. మొదటి పంటకు కూడా నీరు అందించలేని స్థితిలో ఉన్నట్లు చెబుతున్నారు. పైన రిజర్వాయర్స్ కట్టడం, మధ్యలో పంపింగ్ తీవ్రంగా ఉండడం. వర్షం వస్తే నీరు క్రిందకు పోవడం, కావలసిన బ్యాలెన్సింగ్ రిజర్వాయర్లు లేకపోవడంవల్ల ఈ దుస్థితి ఏర్పడింది. ఆధునీకరణ, ఇంప్రూవ్‌మెంట్ చేస్తామంటున్నారు. నీరు లేకుండా ఎన్ని చేసినా ప్రయోజనం లేదు. అలగనూరు కంటె పెద్ద రిజర్వాయరు అక్కడ కట్టడానికి వీలుంది. ఫ్లడ్ వచ్చినప్పుడు నిలువ పెట్టుకునే వీలుంటుంది. కనుక 10, 15 యూనిట్స్‌కి బ్యాలెన్సింగ్ రిజర్వాయరు కడితే బాగుంటుంది. వర్షం వస్తే నీరు కృష్ణకు పోతుంది. సముద్రానికి పోతుంది. ఆ నీరు అక్కడ నిలువ చేస్తే తప్ప, కె.సి. కెనాల్ సమస్య పరిష్కారం కాదు. పైన రిజర్వాయర్లు కట్టారు – అఫ్ వోర్ల క్రింద. అక్కడ నుంచి క్రింద పంపింగ్ పద్ధతి లేకుండా చేస్తున్నారు. కనుక నిర్దిష్టంగా ఒక సూచన చేశాను. తలమడుగు వద్ద 10, 15 టి.ఎం.సి.లకు బ్యాలెన్సింగ్ రిజర్వాయరు కట్టాలి. లేకపోతే ప్రయోజనం ఉండదు. దీని గురించి త్వరలో పరిశీలిస్తారా?

శ్రీ ఆర్. చెంగారెడ్డి:– అలగనూరు వద్ద రిజర్వాయరు గురించి చెప్పారు. ప్రభుత్వ ప్రతిపాదనలో 25.2 కోట్ల పథకం ఉంది. రూ. 3.5 కోట్లకు అడ్మినిస్ట్రేటివ్ అప్రూవల్ ఇవ్వడం జరిగింది. ఎన్ని టి.ఎం.సి.లనేది చెప్పలేను.

శ్రీ ఆర్. రాజగోపాలరెడ్డి:– అక్కడ పెద్ద రిజర్వాయరు కనీసం 10, 15 టి.ఎం.సి.లకు సరిపడా కట్టాలి. స్థలం ఉంది. రైట్ కెనాల్ నుండి తీసుకోవచ్చు. అన్ని అవకాశాలున్నాయి. దానికి ప్రయత్నిస్తారా?

శ్రీ ఆర్. చెంగారెడ్డి:– ప్రభుత్వం పరిశీలిస్తుంది.

మిస్టర్ స్పీకర్:– మీటింగ్ పెడతామన్నారు. అక్కడ మాట్లాడండి.

డా. ఎం.వి. మైసూరారెడ్డి (కమలాపురం):– కె.సి.కెనాల్ క్రింద రెండవ పంటకు నీరు అందడం లేదంటున్నారు. ఈ సంవత్సరం వర్షాలు పడలేదు కనుక వచ్చే సంవత్సరం వర్షాలు పడితే ఇస్తామన్నారు. గత శాసనసభలో కూడా ఒకసారి ఈ విషయం వచ్చింది. అన్‌ఆథరైజ్డ్ ఆయకట్టుకు నీరు ఇవ్వడంతో, ఆథరైజ్డ్ ఆయకట్టుకు నీరు సక్రమంగా రావడం లేదని ఎన్.టి.ఆర్., బాలకృష్ణ అభిమాన సంఘాలవారు అని చెప్పి సభలో ప్రస్తావనకు వచ్చింది. ఈ అన్‌ఆథరైజ్డ్ ఆయకట్టుకు నీరు ఇచ్చే దానిని ఈ సంవత్సరం అరికడతారా? మొదటి పంటకు అసిస్టెన్స్ శ్రీశైలం రిజర్వాయరు నుంచి బనకచెర్ల రెగ్యులేటర్ ద్వారా ఇస్తారా? రబీకి తుంగభద్ర ద్వారా ఇస్తారా?

శ్రీ ఆర్.చెంగారెడ్డి:– గౌరవ సభ్యులన్నట్లు అన్‌ఆథరైజ్డ్ ఆయకట్టు అన్నది నిజమే. కల్టివేషన్ అనాథరైజ్డ్‌గా జరుగుతోంది. దీనివల్ల కడప బిలెండ్‌కు నీరు రావడం లేదు. చర్యలు తీసుకోవడం జరుగుతుంది. మొదటి పంటకు నీరు కృష్ణా నుంచి ఇవ్వాలన్నారు. అదే ప్రయత్నం చేయడం జరుగుతుంది. కృష్ణ నీరు ఎప్పుడెప్పుడు అవసరమైతే అప్పుడు ఇస్తున్నాము. అది కూడా ప్రయత్నిస్తాము.

డా. ఎం. వి. మైసూరారెడ్డి:– తుంగభద్ర అసిస్టెన్స్‌తో 10 టి.ఎం.సి. ఉంది. అది రబీ సీజన్‌లో ఇస్తే, కె.సి. కెనాల్ సమస్య కొంతవరకూ తీరుతుంది. అది చేస్తారా?

శ్రీ ఆర్. చెంగారెడ్డి:– వర్షాలు వస్తే రబీకి కానీ ఖరీఫ్‌కుకానీ ఇవ్వవలసిందే. అట్లాగే ఇవ్వడం జరుగుతుంది.

శ్రీ టి. పెంచలయ్య (కోడూరు):– నిషేధం ఉందా లేదా అంటే చెప్పలేదు. రెండు పంటలకు సంబంధించిన విషయం ఇది. నీరు ఇచ్చి, పన్ను వసూలు చేస్తున్నారు. రెండవ పంటకు నీరు ఇవ్వకుండా నిషేధం పెట్టి, పన్ను వసూలు చేయడం మాత్రం భావ్యం కాదు. దానిని నిలుపు చేస్తారా? రెండవ పంటకు మీరు నీళ్ళు అందించడంలేదు. అందించకపోగా 9
ఆరుతడి పంటకు ఇస్తున్నటువంటి పన్నులు కూడా వసూలు చేస్తున్నారు. దానిని నిలుపదల చేస్తారా?

శ్రీ ఆర్. చెంగారెడ్డి:– నిషేధం పెట్టలేదు. ప్రశ్న ఉత్పన్నం కాదు. నిషేధం ఏది కూడా లేదు. పెట్టలేదు.

శ్రీ టి. పెంచలయ్య:– నిషేధం పెట్టలేదు కానీ నీళ్ళు మాత్రం ఇవ్వడం లేదు.

శ్రీ ఆర్. చెంగారెడ్డి:– తుంగభద్రా నీళ్ళు ఉన్నప్పుడు అక్కడ నుంచే నీళ్ళు వాడుకోవడం జరుగుతుంది. కాబట్టి సభ్యులు చెప్పిన నిషేధం అన్న ప్రశ్న ఉత్పన్నం కాదు.

మిస్టర్ స్పీకర్:– రెండవ పంటకు పన్నులు వసూలు చేస్తున్నారా?

శ్రీ ఆర్. చెంగారెడ్డి:– అది పరిశీలన చేస్తాము.

శ్రీ ఎన్.టి.రామారావు:– అనంతపురం జిల్లా నియోజకవర్గ సభ్యునిగా నేను మంత్రివర్యులకు మనవిచేస్తున్నాను. తుంగభద్ర నీరు మాత్రం పూర్తిగా అనంతపురానికి చెందాలని ఇదివరకు ప్రభుత్వము చేసిన నిర్ణయం. ఆ నీళ్ళు కూడా కె.సి. కెనాల్‌కు పెడతామని హామీ ఇవ్వడం సమంజసం కాదు. అనంతపురం జిల్లాకు వచ్చే నీరు తుంగభద్ర నుంచే వెళ్ళాలని గత ప్రభుత్వం చేసిన నిర్ధారణ. అదే విధంగా అమలు జరగడానికి కూడా ఏర్పాట్లు జరుగుతున్నాయి. ధర్మవరం, యాడికి కెనాల్ కూడా నిర్మించడం, ఆ పనులు మరుకుగా చేస్తామనే, నీళ్ళు అనంతపురం జిల్లాకు ఇవ్వాలని చెప్పి మంత్రిగారు హామీ ఇస్తారా? నిష్కర్షగా అడుగుతున్నాను.

శ్రీ ఆర్. చెంగారెడ్డి:– గౌరవ ప్రతి పక్షనాయకులు చెప్పారు. ఈ తుంగభద్ర నీటిని అనంతపురంకు పెన్నా అహోబిలం రిజర్వాయర్ ద్వారా గానీ హైలెవల్ కెనాల్ ద్వారా ఇవ్వాలని వారు కోరడం జరిగింది. అది ఇంకా నిర్ణయం తీసుకోలేదు. అది నిర్ణయం తీసుకొన్న తరువాత తుంగభద్ర నీరు హై. కెనాల్‌కు వస్తే కృష్ణా వాటర్‌ను తీసుకోవడం

జరుగుతుంది. ఇంకా తుంగభద్రా బోర్డులో నిర్ణయం తీసుకోలేదు కాబట్టి ఇప్పుడు చెప్పడం కూడా వీలు కాదు.

శ్రీ ఎన్.టి.రామారావు:- దాని విషయం ఇంతవరకూ నిర్ణయం చేయలేదు అన్నారు. తమరి ద్వారా మనవి చేస్తున్నాను.

డాక్టర్ ఎం.వి. మైసూరారెడ్డి:- ఏమి నిర్ణయం చేసారో చెబితే బాగుంటుంది.

మిష్టర్ స్పీకర్:- మినిష్టరుగారు వారి ఛాంబర్‌లో డిస్కస్ చేసినప్పుడు అన్ని విషయాలు తెలుసుకోండి.

శ్రీ సి. నర్సిరెడ్డి (మక్తల్):- మంత్రిగారు సమాధానం చెబుతూ కె.సి. కెనాల్‌కు ఎస్యూర్డ్ వాటర్ 10 టి.ఎం.సి.లని చెప్పారు. ఆ 10 టి.ఎం.సి.లకు గానూ ఈ సంవత్సరం 7.9 టి.ఎం.సి.లు వారు వాడుకొన్నామని చెప్పారు. అంటే దాదాపు 8 టి.ఎం.సి.లు వాడుకొన్నారు. ఇంకా 2 టి.ఎం.సి.ల షార్ట్‌ఫాల్ ఉందన్న మాట. దానికి సమాధానం వర్షాలు తక్కువ ఉన్నందువల్ల, వాడుకోలేదని చెప్పారు. అది నిజంకాదు. ఎందుకంటే ఈ కె.సి. కెనాల్ ఎప్పుడో జరిగిన నిర్మాణం. ఈ రోజు జరిగింది కాదు. మనకు రైపేరియన్ రైట్ ఉంది. అంటే పైన ఉంటేనే తుంగభద్రా ప్రాజెక్టు నుంచే కూడా నీళ్ళు తప్పకుండా 10 టి.ఎం.సి.లు ఈ నదికి వదలాలి. "యాజ్ పర్ ది రైపేరియన్ రైట్" దానిని క్లెయిమ్ చేయడం లేదు. నీళ్ళు కర్నాటక ప్రభుత్వాన్ని అడగడం లేదా? మనకు వచ్చే 10 టి.ఎం.సి.ల నీళ్ళు వదలాలి అని.

శ్రీ ఆర్. చెంగారెడ్డి:- ఇంతకు ముందు గౌరవ సభ్యులు చెప్పారు. తుంగభద్ర పైన కొన్ని అనాథరైజ్డ్‌గా కట్టుకొన్నారని చెప్పారు. నేను చెప్పాను - నార్త్ ఈస్ట్ మాన్సూన్ సరిగా లేనందువల్ల ఈ నీరు అక్కడి నుంచి రావడం లేదని. 10 టి.ఎం.సి.లు ఉన్నప్పటికీ మనకు 7.931 టి.ఎం.సి.లు వస్తున్నది. వచ్చే నీరు చాలా తక్కువగా ఉంది కాబట్టి అది వీలు కాదు. కాబట్టి వర్షాలు పడితే నీరు వస్తుంది. అప్పుడు మనం కర్నాటక రాష్ట్రంతో సంప్రదించి ఎంత నీరు కావాలంటే దానిని మనం డిమాండ్ చేయవచ్చు. వర్షాలు లేనప్పుడూ, తుంగభద్రలో నీరు లేనప్పుడు మనకు వచ్చే నీరు చాలా తక్కువగా ఉంటుంది.

శ్రీ సి. నర్సిరెడ్డి:- నేను అడిగింది మన రైపేరియన్ రైట్ గురించి. తుంగభద్రా ప్రాజెక్టు కంటే ముందు నిర్మాణమయిన ప్రాజెక్టు ఇది. దీనిలో 10 టి.ఎం.సి.ల నీరు అట్టి పెట్టి తక్కిన నీళ్ళు వాడుకోవాలి కదా. వాడుకోవడానికి మనకే రైపేరియన్ రైట్ ఉంది. వారికి లేదు. మీరు ఎందుకు కర్నాటక ప్రభుత్వంతో గట్టిగా అడగడం లేదు? మన హక్కును సాధించుకోవడానికి ఎందుకు ప్రయత్నం చేయడం లేదు?

శ్రీ ఆర్. చెంగారెడ్డి:- మన హక్కును సాధించుకోవడానికి ప్రయత్నం చేస్తాము కానీ వర్షాలు లేనప్పుడు మనం ప్రయత్నం చేసినా, నీళ్ళు రానప్పుడు ప్రయత్నం చేసి మాత్రం ఏమీ చేయలేము.

శ్రీ సి. నర్సిరెడ్డి:- వర్షాలతో సంబంధం ఉన్నదా? లేదు అధ్యక్షా.

శ్రీ ఆర్. చెంగారెడ్డి:– రిపేరియన్ రైట్ కోసం కర్నాటక ప్రభుత్వం వారిని అడగడం జరుగుతుంది.

డాక్టర్ ఎం. వి. మైసూరారెడ్డి:– 10 టి.ఎం.సి.లు అసిస్యెన్సు అన్నది ఖచ్చితంగా మనకు రావలసిన నీటి కోటా. దానిని గురించి కర్నాటక ప్రభుత్వం వారితో చర్చించి తుంగభద్రా బోర్డు నుంచి 10 టి.ఎం.సి.లు ప్రతి సంవత్సరం రబీ పంటకు రిలీజ్ చేసేట్లుగా ప్రయత్నం చేస్తారా? ఖచ్చితంగా వర్షాలు వచ్చినా, రాకపోయినా మనకు రావలిసిన 10 టి.ఎం.సి.లు రబీకి రిలీజ్ చేయిస్తారా?

శ్రీ ఆర్. చెంగారెడ్డి:– ప్రయత్నం చేస్తాము.

మిస్టర్ స్పీకర్:– మినిస్టరుగారు సమావేశం ఏర్పాటు చేస్తున్నారు. దీనిమీద ఇప్పటికే చాలా టైం పట్టింది.

శ్రీ టి. పెంచలయ్య:– 1/2 గంట చర్చకు అనుమతివ్వండి.

మిస్టర్ స్పీకర్:– మినిస్టరుగారి ఛాంబర్‌లో డిస్కషన్‌కు ఒప్పుకున్నారు.

శ్రీ బి. నారాయణరెడ్డి (అనంతపురం):– మనకు రావలసిన 32.5 టి.ఎం.సి.లు హెచ్.ఎల్.సి. ద్వారా – కెనాల్ పుట్టిన తరువాత ఇప్పటి వరకూ రాలేదు. ఇప్పుడు మళ్ళీ కె.సి. కెనాల్ వాటర్ డైవర్షన్ చేసేటప్పుడు ఈ 32.5 టి.ఎం.సి.లు డ్రా చేసే దానికి గానీ కెనాల్ కెపాసిటి గానీ డిస్చార్జింగ్ గానీ లేదు కాబట్టి మనకు పేరలల్ కెనాల్ ఏదయినా యాడ్ చేసి ఇచ్చేదానికి ప్రయత్నం చేయాలని కోరుతున్నాను. 32.5కు 10 టి.ఎం.సి.లు ఇవ్వాలి. ఆంధ్ర రాష్ట్రంలో అనంతపురం జిల్లాలో తక్కువ వర్షపాతం ఉంటుంది. ఆయకట్ 92 వేల ఎకరాలు మాత్రం డెవలప్ అయింది. యాక్చ్యువల్ ఆయకట్ డెవలప్ చేయవలసిన దానిని డెవలప్ చేయాలని కోరుతున్నాను.

మిస్టర్ స్పీకర్:– మీటింగుకు పిలుస్తారు. అక్కడ సుదీర్ఘంగా చర్చించండి. ఇప్పటికే చాలా టైం అందరికీ ఇచ్చాను.

శ్రీ ఆర్. చెంగారెడ్డి:– అది కడా పరిశీలన చేయడం జరుగుతుంది.

## నాగార్జునసాగర్ డామ్‌లో గుల్ల ప్రదేశం

183–

*757– సర్వశ్రీ శ్రీ కోడెల శివప్రసాదరావు (నరసరావుపేట), బద్దం బాల్‌రెడ్డి (కార్వాన్):– ముఖ్యమంత్రి దయచేసి ఈ క్రింది విషయములు తెలిపెదరా:

(అ) నాగార్జునసాగర్ డామ్ నిర్మాణములో ఒక గుల్ల ప్రదేశమున్నట్లుగా నిపుణులు నిర్ధారించిన విషయం వాస్తవమేనా;

(ఆ) అయినచో, దానిని పూడ్చుటకు తీసికొన్న చర్యలేవి?

శ్రీ ఆర్. చెంగారెడ్డి:– (అ) 7-11-1989న నాగార్జునసాగర్ కుడి మట్టిడామ్ 600 అడుగుల ఎత్తున 8'x12' ప్రమాణంలో ఒక సందును (క్యావిటి) గమనించడమయింది.

(ఆ) ఈ కార్యం నిమిత్తం ఏర్పాటుచేసిన నిపుణుల సంఘం సిఫార్సులకు అనుగుణంగా సందును నింపే పని కొనసాగుతున్నది. ఈ పనిని 15-4-1990 నాటికి పూర్తిచేయాలని తలపెట్టడమయింది.

శ్రీ కె. ప్రభాకరరావు (అమలాపురం):– ఇప్పుడు 600 అడుగుల ఎత్తున అంటున్నారు. ఇది సముద్రమట్టం నుంచీ 600 అడుగులా ఏమిటీ అన్నది అర్థం కావడంలేదు. సి. లెవలా? సెస్మోటాజికల్ డిఫెక్టు ఏమయినా వచ్చిందా? లేక నిర్మాణంలో ఏదయినా లోపం వచ్చిందా?

శ్రీ ఆర్. చెంగారెడ్డి:– మన దగ్గర నాగార్జున సాగర్ సెసిమిక్ డేటా కూడా ఉంది. దానికి సంబంధించి ఇదేమీ రాలేదు. నిర్మాణంలో కూడా ఏమీ రాలేదు. ఎప్పుడయితే పైన నీళ్ళు వచ్చినా కూడా, చిన్న కాలువల ద్వారా నీళ్ళు వచ్చినా సందు పడడం కావిటీ పడడం జరుగుతుంది.

శ్రీ కె. ప్రభాకరరావు:– ఈ కావిటీ అన్నది గతంలో కోయనా ప్రాజెక్టులో అక్కడ రిజర్వాయర్ ఉండడంవల్ల సెస్మోలాజికల్ ఎఫెక్టు వచ్చి కొంత భూగర్భంలో డిస్టర్బన్స్ వచ్చి ఎర్త్ కేక్స్ రావడం జరిగింది. ఆ విధంగా ఇక్కడేదయినా సమ్ సెస్మోలాజికల్ డిస్టర్బెన్సెస్ – ఎందుకంటే అండర్ గ్రౌండ్ డిఫెక్టు ఏమయినా వచ్చిందా? ఏది ఏమయినా డిపార్టుమెంటు వాళ్ళ ద్వారా టెక్నాలజీ స్కెంటిఫిక్‌గా మీరేమయినా దీనిని ఎక్జామిన్ చేసారా?

శ్రీ ఆర్. చెంగారెడ్డి:– అండర్ గ్రౌండులో సెసిమిక్ దానివల్ల వచ్చింది ఏమీ కాదు. కానీ దీని కోసం ఎక్స్‌పర్టు కమిటీ ఏర్పాటు చేయడం జరిగింది. విచారణ చేసి ఎర్త్ క్వేక్ వల్ల వచ్చింది కాదని తెలియచేయడం జరిగింది. సాధారణంగా అలలు వచ్చినప్పుడు, ఎక్కువ వాటర్ వచ్చినప్పుడు కావిటీస్ అందులో పడడం జరుగుతుంది. ప్రాజెక్టు నిర్మాణంలో ఏ మాత్రం లోపం లేదు.

శ్రీ యం. రఘుమారెడ్డి (నల్గొండ):– అధ్యక్షా, ఒక ఎక్స్‌పర్టు కమిటీని వేశామన్నారు, ఎర్త్‌క్వేక్‌వల్ల కాదన్నారు. మంత్రిగారు రీజన్స్ సరిగా చెప్పలేదు. ఎందుకు అది దారి తీసింది, ఏ పరిస్థితులలో యీ క్యావిటీ వచ్చిందనేది చెప్పలేదు. ఆ క్యావిటీని ఫిలప్ చేయడానికి ఎంత డబ్బు ఖర్చు అయింది? ఎంత తొందరలోగా పూర్తి చేస్తారు? 15వ తేదీ వరకు అవుతుందనే నమ్మకం వుందా? ఇంకొకటి – నాగార్జునసాగర్ ఆయకట్టు....

Mr. Speaker:– I always advise the Members to put one supplementary to get me the answer in stead of putting multiple supplementaries with no answer.

శ్రీ యం. రఘుమారెడ్డి:– ఇంపార్టెంట్ సర్. ఆయకట్టుదారులకు నీరు ఆపు జేశారని రైతులు గోల చేస్తున్నారు. నాగార్జునసాగర్ కుడి ఎడమ కాలవల క్రింద వేలు

వున్నాయి. ఇంకా 15 రోజులు అదనంగా నీరు యిచ్చే ప్రతిపాదన వుందా? రైతులను ఆదుకోడానికి -

శ్రీ ఆర్. చెంగారెడ్డి:- మొదటి దానికి సమాధానం చెప్పాను. క్యావిటీ ఏ విధంగా పడిందనేది చెప్పాను. అదే ప్రశ్న మళ్లీ అడిగారు. ఎక్కువ వాటరు ప్రాజెక్టులోకి వచ్చినప్పుడు అవకాశం వుంది, వాటరు అలలు వచ్చినప్పుడు సందులుపడే అవకాశం వుంటుందనే కారణం చెప్పాను. ఎక్స్‌పర్ట్సు కమిటీని ఏర్పాటు చేశాము. వారు నేరుగా యిన్‌స్పెక్ట్‌చేసి దానికి ఎర్త్‌క్వేక్‌గాని లేకపోతే ప్రాజెక్టు నిర్మాణములో ఏ మాత్రము లోపం గాని లేదని నిర్ణయం చేయడం జరిగింది. దానిమీద ఎక్స్‌పెరిమెంట్సు చేయడం జరిగింది. ట్రెంచెస్, పిట్స్ - ఎక్స్‌పెరిమెంటల్ పిట్స్ త్రవ్వి అది ఏ విధంగా జరిగిందని ఎక్స్‌పెరిమెంట్ చేయడం జరిగింది. దానికి 20 వేల రూపాయలు ఖర్చు పెట్టడం జరిగింది. క్యావిటీని పూడ్చడానికి కోర్స్ స్యాండ్‌వేసి చేయడానికి 50 వేల రూపాయలు అవుతుంది. మొత్తం 70 వేల రూపాయలు ఖర్చు అవుతుంది.

శ్రీ ఆర్. రాజగోపాలరెడ్డి:- మంత్రిగారి సమాధానములో, యీ నెల 15వ తేదీకి పూర్తి చేస్తామన్నారు. క్యావిటీ స్కైజ్ ఎంత? వాల్యూమ్ ఆఫ్ వర్కు ఎంత యిన్‌వాల్వ్ అయి వుంది? దాని ఎస్టిమేట్ ఎంత? అది 15వ తేదీలోపల పూర్తి అవుతుందా లేదా స్పష్టంగా చెప్పాలి.

శ్రీ ఆర్. చెంగారెడ్డి:- క్యావిటీ స్కైజ్ 8'×12' అని ఆన్సర్‌లో చెప్పాను. ఈ ఎక్స్‌పర్ట్సు కమిటీ ట్రెంచెస్ త్రవ్వడానికి 20 వేలు ఖర్చు అయింది. ఆ పని కూడ పూర్తి అయింది. క్యావిటీ పూడ్చడానికి 50 వేలు అవుతుంది. 14 వ తేదీవరకు పూర్తి అవుతుంది.

డాక్టరు ఆర్. రవీంద్రనాథ్‌రెడ్డి:- మంత్రిగారు, యిది భూకంపం వల్ల రావడం లేదు, అలల వల్ల జరుగుతుంది అన్నారు. మామూలుగా అలలు డామ్‌కు తగలడంవల్ల క్యావిటీ రావడం జరుగుతుంది. భవిష్యత్తులో అటువంటివి రాకుండా ఎటువంటి చర్యలు తీసుకోబోతున్నారు?

శ్రీ ఆర్. చెంగారెడ్డి:- నిఘా చర్యలకొరకు అక్కడ వున్నటువంటి వారిని ఏర్పాటుచేసి అప్పుడప్పుడు చూడడం జరుగుతుంది. ఫ్లడ్స్ వచ్చినప్పుడు, వర్షాలు వచ్చినప్పుడుగాని నిఘా చర్యలు తీసుకోవడం జరుగుతుంది. ఏమి జరగకుండా చూడడానికి ప్రభుత్వము అన్ని చర్యలు తీసుకోవడం జరుగుతుంది.

శ్రీ టి. వెంకటేశ్వరరావు:- ఇది మన ఆంధ్ర జాతికి గర్వకారణమైనటువంటి ప్రాజెక్టు. కొన్ని వందల కోట్లతో నిర్మించిన ప్రాజెక్టు. 20 లక్షల ఎకరాలు సేద్యం అయ్యే ప్రాజెక్టు. ఈ క్యావిటీ విషయములో ప్రజలు చాలా ఆందోళన చెందుతున్నారు. ప్రభుత్వం స్పష్టపరచాలి. ఎర్త్‌క్వేక్‌వల్ల వచ్చింది కాదంటున్నారు, అలల వల్ల వచ్చింది అంటున్నారు. దీనిని ఎప్పటిలోగా పూర్తి చేస్తారు? జూన్‌లోగా పూర్తి చేస్తారా? దాని గురించి స్పష్టంగా చెప్పాలి.

శ్రీ ఆర్. చెంగారెడ్డి:- 15-4-90 లోపల పూర్తి అవుతుందని చెప్పాను. no extention of water supply is possible beyond 10-4-1990.

శ్రీ సి. నర్సిరెడ్డి:- ఈ ప్రాజెక్టు చాలా ముఖ్యమైనటువంటి ప్రాజెక్టు, అతి పెద్ద ప్రాజెక్టు. అందులో క్యావిటీ ఏర్పడడం చాలా ఆందోళనకరమైనటువంటి విషయము. దీనిని మామూలుగా తీసుకోకూడదని మనవి చేస్తున్నాను. దానివల్ల ఆ ప్రాజెక్టుకు కలిగే ప్రమాదం ఏ మేరకు వుంది? ఈ ప్రాజెక్టు తెగిపోయే అవకాశం వుందా? ఒకవేళ తెగిపోతుందనుకుంటే ఎప్పుడు తెగిపోతుందని అంచనా వేశారు?

శ్రీ ఆర్. చెంగారెడ్డి:- ఈ ప్రాజెక్టుకు ప్రమాదం ఏర్పడే ప్రశ్నే లేదు. ఎందుకంటే దాని కనస్ట్రక్షనులో గాని, ఎర్త్‌వర్క్‌కు సంబంధించి గాని అది కాదని నిపుణులు తేల్చారు. ప్రమాదం ఏర్పడే ప్రశ్న లేదని మనవి చేస్తున్నాను.

శ్రీ ఎన్. రాఘవరెడ్డి (నక్రెకల్):- మంత్రిగారు సమాధానం చెబుతూ, అలాంటి గుల్లలు ఏర్పడకుండా ఏమి చర్యలు తీసుకుంటారు అంటే, అన్ని చర్యలు తీసుకుంటా మన్నారు. అన్ని చర్యలు అంటే ఏమిటి? కేటగరికల్‌గా అడిగారు. ఇప్పుడు రాయి పేర్చి పెట్టారు, దానిని సిమెంటు ఏర్పాటు చేస్తారా? కాలవలకు బండరాయిని పరిస్తే లోపల బొక్కలు పడిపోయినవి. అలాంటి మంచి కాంట్రాక్టర్లను బ్రహ్మాండంగా ఏర్పాటు చేస్తున్నారా? దీనికి కట్టుదిట్టంగా చేస్తున్నది ఏమిటి అనేది మంత్రిగారు చెప్పాలి.

శ్రీ ఆర్. చెంగారెడ్డి:- నేను చెప్పాను. ఎక్స్‌పెరిమెంటల్ పిట్స్ కూడ చేయడం జరిగింది - మధ్యలో లూజ్ సాయిల్ వుందా అని - పెనెట్రేషన్ టెస్ట్ ఒకటి చేశారు. దానిలోపల 20 అడుగులు వేసి - అక్కడి నుండి లూజ్ సాయిల్ వస్తుందా లేదా అని చూస్తున్నారు. లూజ్ సాయిల్ వున్నప్పుడు కోర్స్ స్యాండ్ వేసి చేయడం జరుగుతోంది. అదే విధంగా మిగతా చోట్ల టెస్ట్ చేయడం జరిగింది. ఆ టెస్ట్స్ వల్ల, ఏమి ప్రమాదం వుండదని కూడ తేల్చడం జరిగింది.

శ్రీ యం. రఘుమారెడ్డి:- అప్పటి ముఖ్యమంత్రిగారు స్పాట్ యినస్పెక్షను చేసి యిక్కడ కాంట్రాక్టరు లోపం వున్నట్లు తెలుస్తున్నదని, దాని మీద చర్య తీసుకోవాలని ఆదేశించారు. ఈ మంత్రిగారు చూశారా? అక్కడ లూజ్ సాయిల్ వుండడంవల్ల క్యావిటీస్ వచ్చే ప్రమాదం వుంది, కాంట్రాక్టరు సరిగా పని చేయలేదనే అభియోగము వుంది. దాని మీద మంత్రిగారు పూర్తిగా విచారించి ఆ కాంట్రాక్టరు మీద సంబంధిత అధికారులమీద తగు చర్య తీసుకుంటారా? చాలా పెద్ద యిష్యూ యిది. దీనిని మామూలు గుల్ల అంటున్నారు. పెద్ద ఎత్తున ప్రమాదానికి దారి తీసే అవకాశం వుంది. టెక్నికల్ రిపోర్టు వచ్చింది అంటున్నారు. సమగ్రంగా, ఆ రిపోర్టు వివరాలు అన్ని సభ ముందు వుంచుతారా?

శ్రీ ఆర్. చెంగారెడ్డి:- అది, కాంట్రాక్టర్లవల్ల, లోపం వచ్చిందని మా దృష్టికి రాలేదు. ముందే కారణాలు చెప్పాను. ఏ విధంగా క్యావిటీ ఏర్పడిందనేది చెప్పడం జరిగింది. అది ఏదైనా వుంటే తప్పకుండా వారి మీద చర్య తీసుకోవడం జరుగుతుంది.

## ఆదిలాబాద్ జిల్లా, పెందలవాడ సర్పంచి హత్య

184—

*1362– సర్వశ్రీ వి. నారాయణరావు (మునుగోడు), సి. విఠల్‌రెడ్డి (నర్సాపూర్), డి. చినమల్లయ్య (ఇందుర్తి):– ముఖ్యమంత్రి దయచేసి ఈ క్రింది విషయములు తెలిపెదరా:

(అ) 4–2–1990 తేదీన ఆదిలాబాద్ జిల్లాలోని పెందలవాడ సర్పంచిని దారుణంగా హత్య చేసిన విషయం వాస్తవమేనా;

(ఆ) నేరస్థులను ఇంతవరకూ అరెస్టు చేయని విషయం కూడా వాస్తవమేనా;

(ఇ) సదరు సర్పంచి దారుణహత్య విషయంలో న్యాయ విచారణకు ఆదేశిస్తారా?

ముఖ్యమంత్రి తరఫున రెవిన్యూశాఖ మంత్రి (శ్రీ డి.కె. సమరసింహారెడ్డి):– (అ) అవునండీ.

(ఆ) లేదండీ. ఈ హత్యకు ఆరుగురు నిందితులు బాధ్యులు. జంగిలి రమేష్ అనే నిందితునిప్పై మృతుడు దాడి జరిపాడు. గాయాలతో ఆసుపత్రికి వెళుతూ మార్గమధ్యంలో మరణించాడు. మిగిలిన 5 గురు నిందితులను 21–2–1990 తేదీన అరెస్టు చేయడం జరిగింది.

(ఇ) లేదండీ.

శ్రీ సిహెచ్. విఠల్‌రెడ్డి:– అధ్యక్షా, సి.పి.ఐ. నాయకుడు, వ్యవసాయ కార్మిక సంఘ కార్యదర్శి, భూస్వాముల దోపిడీకి వ్యతిరేకంగా పోరాటం చేసిన నాయకుడు గంగా రెడ్డి యింటిప్పై మారణాయుధాలతో దాడి చేయడానికి ప్రయత్నం చేశారు. చివరకు దాడి చేశారు. ఆత్మరక్షణ కొరకు ఆ వ్యక్తి దెబ్బ కొట్టాడు. అయినప్పటికీ ఆరుగురు దాడి చేసిన సంగతి వాస్తవము. వారి జవాబులో అది లేదు. 4–2–90 నాడు దాడి చేసి హత్యచేస్తే 22–2–90 వరకు వారిని అరెస్టు చేయకపోవడానికి, ఆలస్యంగా అరెస్టు చేయడానికి కారణం ఏమిటి? ఈ సందర్భములో మంత్రిగారు దయచేసి న్యాయవిచారణకు అంగీకరిస్తారా? దాడిచేసిన వారి పేర్లు వివరాలు సభా సమక్షములో పెడుతారా?

Sri D.K. Samarasimha Reddy:– It is a question of a case in counter. యీ పెందలవాడ విలేజ్‌లో గ్రూప్ రైవల్రీ వుంది. ఈ గ్రూప్ రైవల్రీలో రెండు రాజకీయ పార్టీలకు చెందినవారు వున్నమాట వాస్తవము. సి.పి.ఐ., కాంగ్రెస్ పార్టీకి సంబంధించిన వ్యవహారముల మధ్య జరుగుతున్నది. ముఖ్యంగా హనుమాన్ టెంపుల్ యొక్క ఫండ్సు డైవర్షన్‌తో మొదలైన గొడవ చిలికి చిలికి గాలివాన అయినట్లు ఆఖరుకు రాజకీయ కక్ష క్రింద మారడం జరిగింది. ఈ గంగారెడ్డిగారి మీద ఎన్నో కేసులు ఉన్నాయి, ఇటూ కేసులు ఉన్నాయి. ఆ వివరాలన్నింటిలోకి నేను పోవడంలేదు. ఈ ఇద్దరిలో ఎవరూ తక్కువ తిన్నట్లుగా కనిపించలేదు. ఒకరిమీద ఒకరు ఎటాక్ చేసుకున్నారు. ఈ హత్య జరిగిన రోజు 4–2–1990వ తేదీన – జంగిల్ రమేష్ అనేటువంటి వ్యక్తి,

కాంగ్రెస్ పార్టీకి సంబంధించిన వాడు – ఈయన డిసీజు అయిన రంగారెడ్డిగారి ఇంటి ముందు ఐదుగురు వ్యక్తులతో కలిసి వెళుతూ ఉంటే గంగారెడ్డిగారు who was on a bail in an attempt to murder case, who was staying at Adilabad till then, ఆ రోజున ఊరికి వచ్చి ఉన్నాడు. ఈ జంగిల్ రమేష్ ఆయన ఇంటిముందు నుంచి వెళుతూ ఉంటే. He was attacked by Mr. Ganga Reddy and others and Jungle Ramesh received three stab injuries and he died on the way. ఈ ఇన్సిడెంటు జరిగేప్పుడు – కత్తిపోట్లు పడుతున్నప్పుడు ఆయన వేసిన కేకలవల్ల ఆ చుట్టుప్రక్కల ఉన్నటువంటి ఆయన అనుచరులు వచ్చి వీరిమీద ఎటాక్ చేయడంతో కేసు కౌంటర్‌గా పరిణమించడం, ఇద్దరి వ్యక్తులమీద కేసులు రిజిస్టరు చేయడం, వారు పొడవడంలో గంగారెడ్డిగారు చనిపోవడం – ఇది జరిగిన మాట వాస్తవం. రెండు వైపుల ఉన్నటువంటి నిందితులనందరినీ అరెస్టు చేయడం జరిగింది. జుడీషియల్ కస్టడీకి రిమాండ్ వేయడం జరిగింది. The matter is under investigation. On receipt of post-mortem report and other medical certificates, a charge sheet will be filed, after completion of the investigation. In cases of these nature where there are cases in counter, asking for a judicial enquiry will not be proper. It has to be adjudicated by a Criminal Court of Judicature. It is in the Criminal Court.

శ్రీ పి. నాగేశ్వరరావు (ఖమ్మం):– మంత్రిగారు వారికి ఉన్న సమాచారం మేరకు చెప్పారు. మాకు ఉన్నటువంటి సమాచారం ఏమిటంటే – ఆయన ఆ రోజున బెయిలు తీసుకొని వెళ్ళిన తరువాత ఆ ఇన్సిడెంటు జరిగింది ఆయన ఇంటి ఎదరే. వీరు ఎటాక్ కోసమే వెళ్ళారు. ఆయనమీద కావాలని ఎటాక్ చేసారు. అందులో ఆయన హతుడైనాడు. హత్య జరిగిన తరువాత ప్రక్కన మనుషులు ఉంటారు కదా. తరువాత వారు ఆత్మరక్షణ కోసం చేసిన కేసు అని కౌంటర్‌పెట్టి మర్డరు కేసును లేకపోతే ఏదో గొడవ జరిగినదానిని ఒక రకంగాచేసి ఇద్దరినీ చేసే పరిస్థితి ఉంది. అక్కడ పొలిటికల్ ఇన్‌ఫ్లూయన్సు చేస్తున్నారు. కాంగ్రెస్‌వారు రాష్ట్రంలో అధికారంలోకి వచ్చిన తరువాత ఇటువంటి ఘటనలు జరుగుతున్నాయని గతంలో చెప్పాము. దయచేసి మీరు ఇప్పటికైనా న్యాయ విచారణకు సిద్ధపడితే వాస్తవాలు బైటపడతాయి. ఒకవేళ మా తప్పు ఉన్నా బైట పడుతుంది. కేసు ఎన్ కౌంటరు అని మీరు అంటున్నారు. ఎటాక్‌చేస్తూ ఉంటే ఆత్మరక్షణకోసం చేసినదానిలో హత్య చేసారని అంటున్నారు. ప్లాన్డుగా ఎటాక్‌చేసి హత్య చేసారని మేము అంటున్నాము. The very nature of it shows that we are in trouble. అందుకని దయచేసి న్యాయ విచారణకు అంగీకరించండి. మీ కంటెన్షన్ రైటా, మా కంటెన్షన్ రైటా అనేది తెలుస్తుంది. లేకపోతే మంత్రిగారే ఈక్వేట్ చేస్తే పోలీసు ఎట్లాగ చేస్తుందో చూడాలని కోరుతున్నాను.

Sri D.K. Samarasimha Reddy:- Sir, I am not interested in equating. I am only interested in placing the facts, as they are, before the House. There have been two crime numbers which are registered. As you are very well aware as to what will be the procedure that has to be adopted--here, two deaths have taken place, one from each side. Sir, the first was

as crime No. 50/89 wherein Jungle Ramesh died. In that case, there has been five accused Balli Vittal, Kandala Asanna, Mothukuri Ramesh, Ramala Chinnaiah and Sunkam Vittal. All these five people have been arrested and remanded to judicial custody. The other murder of Baddam Ganga Reddy case as crime No. 60/89 has been registered. In that case also five people, Jakkula Hussanna, Katipalli Rami Reddy, Elthipadu Ramesh, Elthipadu Madhu and Elthipu Jagdish, all these five accused who have been named in the F.I.R. have been arrested. They are alleged to have been participated in the crimes. Specific charges have been prepared on the basis of these ten cases. In both the cases, the accused have been remanded to the judicial custody. You are very well aware Sir, whenever a criminal case in counter is registered, there is no question of asking for a judicial enquiry.

శ్రీ ఎన్. రాఘవరెడ్డి:- అధ్యక్షా, మీరు న్యాయ కోవిదులు, మాకన్నా మీకు బాగా తెలుసు. ఇప్పుడు మంత్రిగారు చెప్పిన సమాధానం చూడండి. జంగిల్ రమేష్ అనే ఆయన గంగారెడ్డి ఇంటిముందు నుంచి పోతున్నాడు. పోతూ ఉంటే గంగారెడ్డి వచ్చి ఇతనిని పొడిచాడు, పొడిస్తే ఆయన పెట్టిన కేకలకు మంది వచ్చి ఈయనను పొడిచారట. అటువంటప్పుడు ఏమి అవుతుంది. సెల్ఫు డిఫెన్సు అవుతుంది. అది కాదు. ఈ కేసు ఎన్ కౌంటరు అని చెబుతున్నారు. గంగారెడ్డిని చంపడానికి ఇంటి మీదకు వస్తే గంగారెడ్డి చంపినా సెల్ఫు డిఫెన్సు క్రింద చంపితే ఒకరు మర్డరుగా వస్తారు, రెండవ వాడు సెల్ఫు డిఫెన్సు క్రింద చేసినట్లు వస్తుంది. ఇది ఎన్‌కౌంటరు ఎట్లాగ అవుతుంది. మంత్రిగారు ఆ విధంగా ఆ కేసును తప్పుగా పట్టి దానిని ఈక్వేట్ చేయడానికి ప్రయత్నం చేసి ఇద్దరూ నేరస్థులే కనుక ఇద్దరూ ఒకే తీరువాళ్లు అని చెప్పే పద్ధతి ఇందులో లేదా అని అడుగుతున్నాను. ఆ విధంగా చెప్పడం సబబా? క్రయిం నంబరు అది ముందు అని మంత్రిగారు చెబుతున్నారు. ఆయన ఇంటిముందుకు 5, 6 మందిని వెంటవేసుకొని ఎందుకు వచ్చారు? వీరు ఐదుగురు అని చెబుతున్నారు. ఈ ఇంటిమీదకు వాళ్లు ఎందుకు వచ్చారు. అది చెప్పకుండా ఇంటిముందు నుంచిపోతూ ఉంటే ఆయన వచ్చి పొడిచాడు అని చెబితే ఆయన ఇంటిముందు నుంచి పోతాడని తయారుగా కత్తిపుచ్చుకొని ఉన్నాడా?

మిష్టరు స్పీకర్:- కౌంటరు కేసు అనే పదం వాడారు.

శ్రీ ఎన్. రాఘవరెడ్డి:- అది కౌంటరు ఎట్లాగ అవుతుంది, తమరు దయచేసి సెలవియ్యండి. ఆయన ఇంటిముందుకు వచ్చి ఆయనను చంపుతూ ఉంటే సెల్ఫు డిఫెన్సు చేసుకోడా చెప్పండి.

Sri D.K. Samarasimha Reddy:- Sir, I have been very cautious enough; I did not use the word self-defence because I did not want to create a plea for the other side. That is the very purpose I did not use the word self-defence. If the Hon'ble Members used that word, I will once again request them not to use that word. Let us leave it to the Police Department which is an investigating agency.

శ్రీ సిహెచ్. విఠల్‌రెడ్డి:- అధ్యక్షా, ఇప్పుడు జంగిల్ రమేష్ అనే నిందితుడిని ఎవరు చంపారు. మృతుడు దాడిచేసి చంపారని చెబుతున్నారు వారి జవాబులో. అంటే గంగారెడ్డి

చంపాడని చెబుతున్నారు. అంటే ఇది ఆత్మరక్షణకు చేసిన సమస్య. కౌంటరు కేసుపెట్టి ఆ కౌంటరు కేసులో ఇంకొక ఐదుగురిని ఇన్‌వాల్వుచేసి ఇక్కడ ప్రస్తావన ఎందుకు వస్తుంది? ఆత్మరక్షణకోసం ఆయన ఒకరిని చంపారు. ఆరుగురు దాడిచేస్తే ఒకరిని చంపారు. దీనిలో కౌంటరు కేసు పెట్టవలసిన అవసరం ఏమిటి? పక్షపాతంతో, రాజకీయ కక్షతో కౌంటరు కేసు పెట్టడం జరిగింది. కాంగ్రెస్ వారికి చెందినవారు కనుక మామీద కౌంటరు కేసు పెట్టడం జరిగింది. చనిపోయిన గంగారెడ్డిగారి మీద మీరు కౌంటరు కేసు పెట్టారనుకోండి, మిగిలిన ఐదుగురి మీద ఎందుకు కౌంటరు కేసు పెట్టవలసి వచ్చింది? ఇప్పుడు ఐదుగురు ఎవరైతే ఉన్నారో వారిని అరెస్టు చేసారు, సంతోషం. అది కూడా ఆలస్యంగా చేసారు. కౌంటరు కేసు తీసివేయవలసిన అవసరం ఉంది. మంత్రిగారు ఇప్పటికైనా అది ఆలోచిస్తారా?

Sri D.K. Samarasimha Reddy:- Sir, with due respect to the Hon'ble Member, whenever an F.I.R. has been issued, particularly of a criminal nature, I must humbly submit that it has to be decided by investigation. No. 2 is this Ganga Reddy, along with 41 associates attacked nine persons with nine sticks.... పక్షపాత వైఖరితో చేసారని వారు చెబుతున్నారు. గంగారెడ్డిగారు 13-11-1989వ తేదీన including one Kotipalli Rami Reddy involved in Crime No. 21/89 for offences under Secs. 147, 148, 307 read with 149 and he was remanded to judicial custody. He was in jail for one and half years and was released on 28-12-89 by the Hon'ble Court, in C.M.P. 2029. After he was released on bail, he was staying at Adilabad for a long time. Then again he has shifted back. When this Jungle Ramesh was passing through in front of his house, he was subjected to an attack; then, there was a counter attack. In that first attack on Jungle Ramesh, it is alleged that the present diseased Mr. Ganga Reddy is also one of the participants along with the five others in the attack. Unfortunately in a counter attack Jungle Ramesh died and Ganga Reddy also died. All the culprits against specific overacts have been implicated in the first F.I.R., the matter under investigation. There is no question of favouring this side that side.

శ్రీ డి. చినమల్లయ్య:- మంత్రి ప్రభుత్వ న్యాయవాదిగా వాదిస్తున్నారు - ఒకే పక్షం వాదించడంవల్ల హోమ్ డిపార్టుమెంట్ యొక్క విధిని నిర్వహించడం లేదు. ఇరువురూ నేరస్థులే అనుకొన్నప్పుడు - వాస్తవాన్ని బయటికి లాగడానికి జుడిషియల్ ఎంక్వయిరీ ఎందుకు వేయకూడదు? వారు ప్రత్యేకంగా ఒకవైపు వాదించకుండా, జుడిషియల్ ఎంక్వయిరీ వేయమనండి.

మిస్టర్ స్పీకర్:- అది నిరాకరించినారు.

శ్రీ పి. నాగేశ్వరరావు:– విజయవాడ కేసులు అన్నీ కాగ్నయిజ్ కాలేదు. మేము న్యాయం కోసం రిక్వెస్టు చేస్తున్నాము సి.బి., సి.ఐ.డి., ఎంక్వయిరీ వేయండి. మాకు తెలిసినంతవరకు ఇది అన్యాయంగా జరిగింది. వారి ఇంటి ముందుకు వెళ్ళారు – సెల్ఫ్ డిఫెన్స్ అంటున్నారు – బెయిల్ తీసుకున్నవాడు కాదు. సి బి., సి.ఐ.డి., ఎంక్వయిరీ వేయండి; ఇలాంటి కాగ్నిజబుల్ ఎఫెన్సుల్లో మీ వారు ఇన్‌వాల్వ్ అయినచోట కేసులు ఎత్తి వేశారు. దయచేసి సి.బి.సి.ఐ.డి. ఎంక్వయిరీ వేయండి.

Mr. Speaker:- Agency of investigation.....

Sri D.K. Samarasimha Reddy:- We will examine, Sir.

Sri P. Nageswara Rao:- That shows your weakness. That shows his weakness, Sir. That shows the weakness of the Government. Let them come out. మేము చాలా విజ్ఞప్తి చేస్తున్నాము – మాకు మీరు రక్షణకు రావాలి – మాకు నెగెటివ్ ఆన్సర్ రావడానికి కాదు అడగడం – పరిశీలన చేస్తాము అంటే – you are going back. You want to support your police.

శ్రీ డి కె. సమరసింహారెడ్డి:– వారు చెప్పారు –నేను పరిశీలన చేస్తానని చెప్పాను – లేదంటే ఎలా? – we will see what to be done.

Sri P. Nageswara Rao:- That shows your weakness. You want to support your police and your party.

(Interruptions)

## జంటనగరాలలోని రోడ్లను వెడల్పు చేయుటపై వ్యయం

185—

*341– సర్వశ్రీ పి. జనార్ధన్‌రెడ్డి (ఖైరతాబాద్), పి. రాజం, కె. ప్రభాకరరావు:– పంచాయతీరాజ్ శాఖ మంత్రి దయచేసి ఈ క్రింది విషయములు తెలిపెదరా:

(అ) హైదరాబాద్, సికింద్రాబాద్ జంటనగరాలలోని రోడ్లను వెడల్పు చేయుటకై ఎంత మొత్తం ఖర్చు చేశారు;

(ఆ) సదరు వెడల్పుచేయు పథకంలో నిర్మాణాలను, భూములను స్వాధీనం చేసు కొనడంలో అనేక అక్రమాలు, అవినీతి చర్యలు చోటు చేసుకున్న విషయం కూడా వాస్తవమేనా;

(ఇ) అయినచో, తప్పిదం చేసిన అధికారులపై తీసుకున్న చర్యలేవి?

శ్రీ ఆర్. చెంగారెడ్డి:– (అ) హైదరాబాదు, సికింద్రాబాదు జంట నగరాలలోని రోడ్లను వెడల్పు చేయటానికి హైదరాబాదు మున్సిపలు కార్పొరేషను సుమారు

రూ. 1768.35 లక్షలు ఖర్చు చేసింది. ప్లైదానికి అదనంగా పాతనగరంలో రోడ్ల వెడల్పు చేయటానికి కులీకుతుబ్‌షా పట్టణాభివృద్ధి సంస్థ రూ. 598.46 లక్షలు ఖర్చు చేసింది.

(ఆ) ఈ విషయంలో యిప్పటి వరకు అక్రమాలు, అవినీతి చర్యలు జరిగినట్లు ప్రభుత్వం దృష్టికి రాలేదు.

(ఇ) ఈ ప్రశ్నకు తావులేదు.

శ్రీ పి. జనార్ధనరెడ్డి:– ఎంత ఖర్చు అయింది చెప్పారు. కొత్త పట్టణంలో, పాత పట్టణంలో. అమీర్‌పేట క్రాస్ రోడ్స్‌లో బొంబాయి రోడ్డు మీద విమల్ షో రూమ్ ఉంది. కూకట్‌పల్లి నుంచి మొత్తం రోడ్డు వైడనింగ్‌లో వచ్చింది – అది ఎందుకు తీయలేదు? అసెంబ్లీ వైపు చేసారు గాని, ఎదుట జం జం హోటల్, ఆలిండియా రేడియో స్టేషన్ వైపు చేయలేదు. అట్లాగే సెక్రటేరియట్ ఎదుట సరోవర్ హోటల్ దగ్గర కూడా వైడన్ కాలేదు. నోటీసులు ఇచ్చినా కూడా, రోడ్ల వైడనింగ్ కేసుల్లో డబ్బులు ఇచ్చినా కూడా చేయలేదు. కోర్టుల్లో ఏమన్నా కేసులు ఉన్నాయా?

శ్రీ ఆర్. చెంగారెడ్డి:– అమీర్‌పేటలో, జం జం కేఫ్, సరోవర్ హోటల్ దగ్గర వైడన్ చేయడానికి చర్య తీసుకోలేదు అన్నారు. దానిమీద పరిశీలన చేయడం జరుగుతుంది.

శ్రీ పి. జనార్ధనరెడ్డి:– ఏమన్నా డిస్‌మాంటిల్ చేయకుండా ఉన్నాయా?

మిస్టర్ స్పీకర్:– ప్రశ్న ఒకటి ఉంది, మీరు అడిగేది ఒకటి ఉంది.

శ్రీ ఆర్. చెంగారెడ్డి:– స్పెసిఫిక్‌గా మా దృష్టికి తీసుకువస్తే ఎగ్జామిన్ చేస్తాము. చాలా లిస్టులు ఉన్నాయి. కావాలంటే టేబిల్ మీద పెడ్తాను.

శ్రీ పి. జనార్ధనరెడ్డి:– మంత్రి అక్కడ ఉన్నప్పుడు అడిగారు.

మిష్టర్ స్పీకర్:– వారు మూడు అడిగారు, ఆ మూడింటికి సభ్యునికి రిటెన్ ఆన్సర్ పంపించండి (మంత్రిగారితో)

శ్రీ ఆర్. చెంగారెడ్డి:– రోడ్డు వైడింగ్, డిస్‌మేంటిల్ విషయంలో వారికి వివరాలు కావాలంటే తెప్పించి పంపించడం జరుగుతుంది – I will place it on the Table of the House.

మిష్టర్ స్పీకర్:– ఆ మూడింటికి జవాబు పంపిస్తారు – (మంత్రిగారితో) డిమాండు నాడు టేబిల్‌మీద పెట్టండి.

## కృష్ణా బేసిన్‌లో పామాయిల్ తోటలు

186—

*1064– శ్రీ జి. వెంకటరెడ్డి (దుగ్గిరాల):– వ్యవసాయ శాఖమంత్రి దయచేసి ఈ క్రింది విషయములు తెలిపెదరా:

(అ) కృష్ణానది బేసిన్‌లో పామాయిల్ తోటలను ప్రవేశపెట్టి అభివృద్ధి చేయుటకు ఏదేని ప్రతిపాదన కలదా;

(ఆ) గుంటూరు జిల్లాలోని భూములు కూడా ఈ పథకంలో చేరిపున్నాయా;

(ఇ) లేనిచో, దీనిని గుంటూరు జిల్లాకు కూడా విస్తరింపజేయుటకు ప్రభుత్వం పరిశీలించునా?

వ్యవసాయ శాఖ మంత్రి (శ్రీ ఎన్. జనార్ధనరెడ్డి):– (అ) లేదండీ.

(ఆ) గుంటూరు జిల్లాకు కూడా అటువంటి పథకం ఏదీలేదు.

(ఇ) ఈ ప్రశ్నకు తావులేదు.

శ్రీ ఏ. రాంబాబు (రేపల్లె):– లేదు అని అన్నారు మంత్రిగారు. రాష్ట్రంలో పామాలిన్ చెట్లు పెంచే పథకం ఉందా? పామాలిన్ చెట్లు పెంచడానికి అనుకూలమైన ప్రాంతంగా గుంటూరు జిల్లాను భావిస్తున్నారు కనుక గుంటూరు జిల్లాలో ఉన్న భూములను పరిశీలన చేయిస్తారా?

శ్రీ ఎన్. జనార్ధనరెడ్డి:– 1987–88లో కేంద్ర ప్రభుత్వం, రాష్ట్ర ప్రభుత్వం కొంత మంది ఎక్స్‌పర్ట్సుతో ఒక కమిటీ వేయడం జరిగింది. ఆ ఎక్స్‌పర్ట్సు కమిటీలో కోస్టారికా నుంచి రిచర్డ్సన్ అనే ఎక్స్‌పర్ట్ వచ్చాడు. వీరు రాష్ట్రంలో తిరిగి దీనికి ఎంత భూములు కావాలి, హ్యుమిడిటీ ఎంత ఉండాలి, స్కైక్లోన్‌కు ఎఫెక్ట్ కాకుండా ఉండాలి అనే విష యాలు పరిశీలించి కృష్ణా, ఈస్ట్ గోదావరి జిల్లాల్లో వెయ్యి హెక్టార్ల భూమి దీనికి అనుకూలమైనదని చెప్పడం జరిగింది. వారు చెప్పినటువంటి కృష్ణా బేసిన్‌లో దీనికి డ్రెయినేజ్ సమస్య ఉంటే పనికి రాదు. దీనికి మెరక ప్రాంతం ఉండాలి. నీటి వసతి ఉండాలి. అందు వల్ల మొదట యిక్కడ ప్రయత్నం చేస్తున్నాము. ఇది సక్సెస్ అయితే యీ పథకం కేంద్ర ప్రభుత్వం సహాయంతో బయోటెక్నాలజీ డిపార్టుమెంటు వారు రాష్ట్ర ప్రభుత్వం కలిసి రూ. 580 కోట్లతో తయారు చేస్తున్నాము. ఇప్పుడు కొన్ని పామోలిన్ చెట్లు వేయడం జరిగింది. ఈ పథకం సక్సెస్ అయితే యితర ప్రాంతాలలో ఎక్కడయినా విస్తరింప చేయ డానికి అవకాశం ఉంటుందని మనవిచేస్తున్నాను.

Mr. Speaker:– Question No. 187 (*388) is postponed at the request of the Member.

## దేవాలయ భూముల అమ్మకము

188–

*1160– సర్వశ్రీ వి. రామయ్య (నిడుమోలు), బి. వెంకటేశ్వరరావు, ఎన్. రాఘవ రెడ్డి, డి. రాజగోపాల్ (ఆచంట):– దేవాదాయ శాఖ మంత్రి దయచేసి ఈ క్రింది విషయములు తెలిపెదరా:

(అ) దేవాలయ భూములను అమ్మివేయాలని ప్రభుత్వం యోచించు చున్నదా;

(ఆ) అయినచో, అందు గూర్చిన వివరములేవి?

దేవాదాయ ధర్మాదాయ శాఖా మంత్రి (శ్రీ ఎం. రవీంద్రనాథ్ చౌదరి) :-(అ) ఔనండీ, ఆదాయము సరిగా రాని భూములు, బీడు భూములను దేవాలయముల ప్రయోజనముల కొరకు దేవాదాయ చట్ట ప్రకారము అమ్మకములు జరుపుటకు అనుమతి యివ్వబడుచున్నవి.

(ఆ) 1987వ సంవత్సరమునుంచి యింతవరకు సుమారు 2242 ఏకరముల భూమిని అమ్ముటకు ప్రభుత్వము అనుమతి యివ్వడమైనది.

శ్రీ పి. రామయ్య:- ఆదాయం సరిగా రాని భూములు అనే పేరుతో యిప్పుడు వేలాది మంది వాస్తవ సాగుదార్లుగా ఉన్నవారినందరినీ కూడా బేదఖలు చేసే దానికి, వారి పొట్టగొట్టేదానికి యీ ప్రభుత్వం ఒడిగట్టిందనేది ప్రభుత్వం యిచ్చిన సమాధానంవల్ల అర్థం అవుతున్నది. తమరు దీనిని గుర్తించాలి. 1987లో యిక్కడ ఒక బిల్లు మీద చర్చించేటప్పుడు కొత్త అభిప్రాయాలు వచ్చినాయి. 1988లో మేము యిక్కడ కొన్ని అభిప్రాయాలను వెల్లడి చేసినాము. మేము చెప్పేది యేమిటంటే ఆ పేరుతో వారిని బేదఖలు చేయవద్దు. ఆదాయం సరిగా రాకపోవడం యేమిటి? పెద్ద లీజుదార్లు ఉన్నారు. యాక్చువల్‌గా సబ్‌లీజ్‌వారు కల్టివేట్ చేస్తున్నారు. వారిని రికార్డు చేయమని యింతకు ముందు కొన్ని సంవత్సరాలుగా కోరినాము. ఇంతకు ముందు అస్యూరెన్స్ యిచ్చింది. అది యేమి చేసినారు? పండిన పంటలో 4వ వంతు లీజు నిర్ణయించండి. ఆ పేదవారిని తొలగించకండి. యాక్చువల్‌గా దీనిని కల్టివేట్ చేసేది సబ్‌లీజ్‌దారు. వీరు పండించి ఆ లీజు చెల్లిస్తున్నారు. కాని ఆ పెద్ద లీజ్‌దారు గవర్నమెంటుకు సరిగా పే చేయక ఎగనామం పెడుతున్నారు. గవర్నమెంటు అది దృష్టిలో పెట్టుకుని ఆదాయం సరిగా రాలేదనే పేరుతో వీరిని తొలగించడం వీరి పొట్టగొట్టడం న్యాయం కాదు. అందువల్ల నేను మనవి చేసేదేమిటంటే పండే పంటలో 4వ వంతు, 5వ వంతు పంట నిర్ణయించి యాక్చువల్ లీజ్‌దార్లుగా ఉండే యీ లీజ్‌దార్లను రికార్డుచేసి వారి దగ్గర వసూలు చేస్తే సక్రమంగా వసూలు అవుతుంది. ఆదాయం పెరుగుతుంది. వీరిని అనవసరంగా తొలగించకండి. వీరిని యెట్లా నిర్ణయిస్తారంటే స్వంత భూమితో కలుపుకుని 5 ఎకరములు మాగాణి 10 ఎకరముల మెట్ట లోపు ఉన్నవారిని ఆ భూముల్లు మీద ఉంచండి. ఆ పైన ఉన్నవారిని తొలగించండి. మాకు అభ్యంతరం లేదు. ఆ పద్ధతిని అవలంబించాలి. లేకపోతే ఆందోళన జరుగుతుంది. న్యాయం జరగకపోతే పోరాటానికి సిద్ధపడతారు.

శ్రీ ఎం. రవీంద్రనాథ్ చౌదరి:- గౌరవనీయులైన రామయ్యగారి ప్రశ్నకు యేదైనా దేవస్థానం ట్రస్టీవారు సిఫార్సు చేస్తేనే అమ్మకానికి మేము పర్మిషన్ యిస్తాను. తర్వాత యీ విషయం సుప్రీం కోర్టులో ఉంది. రెండున్నర ఎకరముల పొలం, 8 ఎకరముల మెరకు వారికి యివ్వాలా? లేదా? లేక 8 ఎకరాల పొలం, 10 ఎకరముల మెరకు వారికి యివ్వాలా? లేదా? అనేది సుప్రీం కోర్టులో ఉంది. అట్లాగే రామయ్యగారి సలహాను సుప్రీం కోర్టు తీర్పు వచ్చిన తర్వాత పాటిస్తామని మనవి చేస్తున్నాను.

## జాతీయ రహదారులు

191-

*649- సర్వశ్రీ బద్దం బాల్‌రెడ్డి, సిహెచ్. విద్యాసాగరరావు (మెట్‌పల్లి), టి. రాజేశ్వరరావు (వర్ధన్నపేట), ఆర్. రవీందనాథ్‌రెడ్డి, వి. జయపాల్ (పరకాల) :- రోడ్లు, భవనాల శాఖామంత్రి దయచేసి ఈ క్రింది విషయములు తెలిపెదరా:

(అ) రాష్ట్రంలో రహదారుల విస్తీర్ణం, రోడ్ల అభివృద్ధి పథకం క్రింద కేంద్ర ప్రభుత్వం ఆమోదించిన దానిలో సగం కూడా లేదన్న విషయం వాస్తవమేనా;

(ఆ) రాష్ట్రంలోని జాతీయ రహదారుల నిర్ణీత విస్తీర్ణం ఎంత, ఇప్పుడున్న విస్తీర్ణం ఎంత;

(ఇ) ప్రభుత్వం జాతీయ రహదారులుగా అభివృద్ధి చేయదలచిన రోడ్లు ఏవైనా వున్నవా;

(ఈ) అయినచో, వాటికి సంబంధించిన వివరాలెవ్వి?

రోడ్లు, భవనాల శాఖమంత్రి ( శ్రీ నల్లపరెడ్డి శ్రీనివాసులురెడ్డి):—(అ) అవునండీ.

(ఆ) ఆంధ్రప్రదేశ్‌లో నిర్దిష్టపరచిన జాతీయ రహదారుల పొడవు 5540 కి.మీ.లు. ప్రస్తుతం వున్న రోడ్ల పొడవు 2587 కిలో మీటర్లు మాత్రమే.

(ఇ) అవునండీ, 14 రాష్ట్ర రోడ్లను జాతీయ రహదారుల స్థాయికి పెంచవలసిందిగా కేంద్ర ప్రభుత్వానికి ప్రతిపాదించడం జరిగింది.

(ఈ) జాబితా సభా సమక్షంలో ఉంచడమయింది.

సర్వశ్రీ బద్దం బాల్‌రెడ్డి, సిహెచ్. విద్యాసాగరరావు, టి. రాజేశ్వరరావు, ఆర్.రవీంధ్రనాథ్‌రెడ్డి, వి. జయపాల్, ఎం.ఎల్.ఏ.లు, ఇచ్చిన ప్రశ్న నెం. 649 లోని (డి) ఖండాన్ని పురస్కరించుకుని జాతీయరహదారుల స్థాయికి పెంచేందుకు ఉద్దేశించిన 14 రాష్ట్ర రహదారుల జాబితాను సభా సమక్షంలో ఉంచడమయింది.

1. విజయవాడ నుండి మచిలీపట్నం వరకు
2. నెల్లూరు నుండి గుత్తిమీదుగా పూట్ల వరకు
3. కాకినాడ నుండి రాజమండ్రి — భద్రాచలం, వెంకటాపురం మీదుగా జగ్దాల్‌పూర్.
4. హైదరాబాదు నుండి వరంగల్లు, నగారం మీదుగా వెంకటాపురం.
5. నిజామాబాదు నుండి జగిత్యాల — పెద్దపల్లి — మంథని, భూపాలపట్నం మీదుగా జగ్దాల్‌పూర్.
6. ఒంగోలు నుండి గిద్దలూరు — నంద్యాల — కర్నూలు — ఉప్పల్ మీదుగా రాయచూర్.
7. చిత్తూరు నుండి కడప — మార్కాపురం — మాచర్ల — నాగార్జునసాగరు — ఖమ్మం మీదుగా భద్రాచలం వరకు.
8. హైదరాబాదు నుండి కరీంనగరు — మంచిర్యాల మీదుగా చంద్రాపూర్ వరకు
9. భద్రాచలం — చింతూరు — సీలేరు — చింతపల్లి — పాడేరు — అరకు — విజయనగరం — పాలకొండ — శ్రీకాకుళం.
10. నాయుడుపేట — తిరుపతి — చిత్తూరు.

11· తమిళనాడులోని 5వ జాతీయ రహదారిపై వున్న రెడ్ హిల్స్ నుండి పుత్తూరు – రేణిగుంట – కడప – యర్రగుంట్ల మీదుగా ఆంధ్రప్రదేశ్‌లోని 7వ జాతీయ రహదారిపైవున్న గుత్తివరకు·

12· పలమనేరు నుండి పుంగనూరు – మదనపల్లి – కదిరిమీదుగా అనంతపురం వరకు·

13· కర్నూలు నుండి పూతలపేట – పీలేరు – రాయచోటి – కడప – మైదుకూరు – ఆళ్ళగడ్డ – నంద్యాల మీదుగా చిత్తూరు వరకు·

14· పెనుకొండ – హిందూపురం – మడకసిర·

శ్రీ ఆర్· రవీంద్రనాథ్‌రెడ్డి:– ఇప్పుడు సెంట్రల్ గవర్నమెంటు 5540 కిలోమీటర్లు అప్రూవ్ చేసింది· అందుకుగాను 2,587 కిలోమీటర్లు అభివృద్ధి కావడం జరిగింది· There is a shortfall of 2,953 kms. అయితే యీ షార్ట్‌ఫాల్ కావడానికి కేంద్ర ప్రభుత్వం బాధ్యతవహిస్తుందా? లేక రాష్ట్ర ప్రభుత్వం వహిస్తుందా? దీనిని పూర్తి చేయడానికి అంటే అభివృద్ధికావడానికి ప్రభుత్వం ఎటువంటి చర్యతీసుకుంటుంది?

శ్రీ నల్లపరెడ్డి శ్రీనివాసులురెడ్డి:– కేంద్ర ప్రభుత్వం నిర్దేశించిన సూత్రం ప్రకారం మన రాష్ట్రం నుంచి 5,540 కిలోమీటర్లు పొడవు జాతీయ రహదార్లు ఉండాలి· కాని కేంద్ర ప్రభుత్వం 2,587 కిలోమీటర్లు జాతీయ రహదార్లుగా ప్రకటించి మెయిన్‌టైన్ చేస్తూ ఉన్నది· నారమ్స్ ప్రకారం యిదిలేదు· అందువల్ల మరొక 14 రోడ్లను జాతీయ రహదార్లుగా స్వీకరించమని కోరుతూనే ఉన్నాము· ఒక రోడ్డు మాత్రం నిజామాబాద్ నుంచి జగదల్‌పూర్ దాకా మరల తీసుకున్నారు – ఇంతకు ముందు కేంద్రప్రభుత్వం· సంవత్సరం క్రిందట 235 కిలోమీటర్లు మాత్రమే తీసుకున్నారు· మిగిలిన జాతీయ రహదారులు విషయంలో మార్పు లేదు· పర్స్యూ చేస్తున్నాము· ఈ ప్రభుత్వం వచ్చిన తర్వాత నేను ఉన్ని కృష్ణన్‌గారికి ఉత్తరం వ్రాసినాను· పర్స్యూ చేస్తున్నాము· కేంద్ర ప్రభుత్వం తీసుకోవాలి· మనము బలవంతం చేసినా వారు తీసుకోకపోతే మనము చేయగల్గింది యేమీ లేదు· మనము పర్స్యూ చేస్తూనే ఉన్నాము·

**OPEN SEPTIC LAVATORIES FOR TRIBALS IN ADILABAD DISTRICT**

192--

*848-Q.- Sarvasri D. Narasaiah (Asifabad) and C. Ramchandra Reddy (Adilabad):- Will the Minister for Social Welfare be pleased to state:

(a) whether it is a fact that the Government is providing Open Septic Lavatories for the benefit of Tribals in Adilabad District under "VIMUKTI" Programme; and

(b) if so, the details of the Scheme?

Minister for Social Welfare (Dr. J. Geetha Reddy):- (a) Yes, Sir.

(b) In Integrated Tribal Development Agency, Utnoor area of Adilabad District 2,507 units of individual low cost pour flush water seal latrines with two leach pits were taken up at a cost of Rs. 1,000/- per each unit and completed. So far an amount of about Rs. 31.00 lakhs was released and an amount of Rs. 25.07 lakhs so far spent.

శ్రీ డి. నర్సయ్య:- ఈ విముక్తి స్కీమువల్ల కంట్రాక్టర్లకు భుక్తి కలిగింది కానీ గిరిజనులకు విముక్తి కలగలేదు. ఇది కేవలం కంట్రాక్టర్లు బ్రతకడానికి ఏర్పాటుచేసిన స్కీము. ఏ గిరిజనుడు యీ సెప్టిక్ మరుగుదొడ్లను ఉపయోగించరు. ఈ ట్రైబ్స్ కోసం యేర్పాటు చేసిన స్కీము దుర్వినియోగం అయింది. ఈ స్కీముకు రూ. 1000 లు చొప్పున రూ. 25 లక్షలు ఖర్చు పెట్టినారు. ఇది దుర్వినియోగం కావడమే కాకుండా యీ ఓపెన్ లేవట్రీస్ యెవరూ వాడడం లేదు. ఇటువంటి స్కీము యేర్పాటు చేసింది అధికారులు వారు లాభపడడానికే చేసిన స్కీము. దీనిని విచారణ జరిపిస్తారా?

డా. శ్రీమతి జె. గీతారెడ్డి:- తప్పక పరిశీలిస్తాము.

## ABOLITION OF DEVADASI AND JOGINI SYSTEMS

193--

*657-Q.- Sarvasri G. Nagi Reddy (Dharmavaram), B.V. Sekhar Reddy (Allagadda) and Baddam Bal Reddy:- Will the Minister for Social Welfare be pleased to state :

(a) whether it is a fact that the Devadasi, Basivini, Venkatasani and Jogini custom is still in existance in the State; and

(b) if so, the steps taken by the Government to abolish such customs and rehabilitate them?

Dr. J. Geetha Reddy:- (a) Yes, Sir.

(b) Government have taken up various socio-economic measures for the eradication of this system and rehabilitation of the families. A legislation with the objective of curbing this evil practice was introduced in the Legislature and the Andhra Pradesh Devadasi (Prohibition and Dedication Act, 1988) has been passed and the Act is under implementation with effect from 15-8-1988.

For their rehabilitation, Government have taken up several programmes such as allotment of providing house sites, social security pension, assignment of land, adult education programme etc. Government spent an amount of Rs.80.51 lakhs so far.

శ్రీమతి జి. అరుణ:- ఏ ఏ జిల్లాలో ఎంతెంతమంది ఉన్నారో లెక్కలు కావాలండి. 9.
ఎక్కడెక్కడ ఉన్నారు వారు; వారికి ఎక్కడెక్కడ పునరావాసం కల్పించారు? చాలా చోట్లనూ, 6
మా జిల్లాలోను కొంతమంది ఉన్నారు. వారికి ఏ విధంగాను సహాయం చేయడం లేదు - వారికి వృత్తి లేక బాధపడుతున్నారు. తప్పనిసరిగా యీ శాసనాన్ని రద్దుచేసి వారికి జీవనోపాధి కల్పిస్తారా? వారు ఎంతమంది ఉన్నారో లెక్కలు కావాలి? అవి సప్లయి చేస్తారా?

డాక్టరు జె. గీతారెడ్డి:– నా దగ్గర లెక్కలు ఉన్నాయండి. ఆవిడకు సర్క్యులేట్ చేస్తాను.

మిస్టర్ స్పీకర్:– అన్ని జిల్లాల నుంచి లెక్కలు తెప్పించండి.

శ్రీ సిహెచ్. విఠల్‌రెడ్డి:– ఎంతమందిని విముక్తి చేశారు?

మిస్టర్ స్పీకర్:– విఠల్‌రెడ్డిగారూ. లాస్ట్ క్వశ్చను. ఒక్కటే సప్లిమెంటరీ ఎలా చేస్తున్నాను. హౌస్ నడవాలా లేదా? ప్రిన్సిపుల్స్‌కు వ్యతిరేకంగా డీవియేట్ అవుతున్నారు.. సిద్ధాంతం ఏమిటంటే నో సెకండ్ సప్లిమెంటరీ.... భారతి దేవి గారూ సప్లిమెంటరీకి యిక అవకాశం లేదండి.

## స్వల్పవ్యవధి ప్రశ్నలు – వాగ్రూప సమాధానములు

### పశ్చిమ గోదావరి జిల్లా, అత్తిలి మండలం, మంచిలి గ్రామంలో 30 పడకల ఆసుపత్రి

193ఎ–

1697–(యు)– శ్రీ డి. శివరామరాజు (అత్తిలి):– గౌరవనీయులైన వైద్య, ఆరోగ్య శాఖ మంత్రిగారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారా:

(అ) పశ్చిమగోదావరి జిల్లా అత్తిలి మండలంలోని మంచిలి గ్రామంలో 30 పడకల ఆసుపత్రిని 14–2–1990న ప్రారంభించిన మాట వాస్తవమేనా?

(ఆ) ఆసుపత్రి ప్రారంభోత్సవానికి తీసుకొని వచ్చిన 30 మంచాలు, తదితర పరికరాలను ఆ మరసటి రోజునే తిరిగి పంపించివేసిన మాట వాస్తవమేనా;

(ఇ) అయితే, అందుకుగల కారణాలేవి?

వైద్య, ఆరోగ్య శాఖామాత్యులు (శ్రీ ఎన్. శ్రీనివాసులురెడ్డి):– (అ) అవునండీ.

(ఆ) అవునండీ.

(ఇ) స్థాయి పెంచిన ప్రాథమిక ఆరోగ్య కేంద్రభవనం ప్రారంభోత్సవానికి పశ్చిమ గోదావరి జిల్లా, జిల్లా వైద్య, ఆరోగ్య అధికారి మంచాలు, ఇతర పరికరాలను ప్రక్కనవున్న ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల నుండి తీసుకొని వచ్చినందున, ఆ కార్యక్రమం ముగిసిన తరువాత వాటిని తిరిగి ఆ కేంద్రాలకు పంపించివేశారు. అదనపు సిబ్బందని, పరికరాలను మంజూరుచేసే విషయం ప్రభుత్వ పరిశీలనలో వుంది.

(ప్రతిపక్ష సభ్యులనుండి – షేమ్, షేమ్ అని అరుపులు)

Sri M. Raghuma Reddy:– Sir......

Mr. Speaker:– This is not the way to elicit information.

శ్రీ డి. శివరామరాజు:– అధ్యక్షా, 'ప్రాథమిక, ఆరోగ్య కేంద్రభవన ప్రారంభోత్సవం జరిగిందా' అంటే మంత్రిగారు అవునన్నారు. అక్కడకు పరికరాలను, 30 పడకలను ఎక్కడ నుంచి తెచ్చారు? ప్రక్కనున్న రెండు ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల నుంచి మీరు మంచాలు తెప్పించి అక్కడున్నటువంటి రోగులను నేల మీద పడేసి – మీరు దీనికి రిబ్బన్ కట్ చేసి దీనికి ప్రారంభోత్సవం చేశారు. మూడు లారీలలో మందులు, పరికరాలు, మంచాలు ఈ కేంద్రానికి తెప్పించి ప్రారంభోత్సవం చేయించవలసిన అవసరం ఏమి వచ్చింది? ఒక్క రోజు ప్రారంభోత్సవం గురించి చుట్టు ప్రక్కల నుంచి నాలుగు రోజుల నుంచి ఆరోగ్య కేంద్రాల నుంచి మంచాలు పరికరాలు తెప్పించి అక్కడున్న రోగులను నేలమీద పరుండబెట్టారు? వారిని నేల మీద పరుండబెట్టి ఆ ప్రారంభోత్సవంలో పాల్గొని అమాత్యులు······· రిబ్బను కట్ చేశారు. అక్కడ అంతా నవ్వులు పాలు అయినది. మంత్రి చేసిన నిర్వాకమువలన. అదనపు సిబ్బందిని మంజూరు చేసే విషయం ఆలోచించారా? సిబ్బంది, మందులులేకుండా వారు ప్రారంభోత్సవం చేశారు. యిది ప్రచార ప్రారంభోత్సవం కాదా అని అడుగుతున్నాను. యిది సంచార ప్రారంభోత్సవము కాదా అని అడుగుతున్నాను. ఈ అమాత్యులకు అక్కడ మాజీ శీనయ్య సేన కార్యకర్త ఉంటే అక్కడ విందు చేయడానికి వెళ్ళుతూ ఈ ప్రోగ్రాము ఎన్నుకున్నాడు. ఇన్విటేషను మాకు తెలియపరచలేదు. ఇన్విటేషను మీద పేరు వ్రాసిన సంగతి తెలియదు ప్రచారం జరిగింది. ప్రక్క కాన్స్టిట్యూయన్సీ యం.యల్.ఏ.గారు వచ్చి ప్రిసైడు చేశారు. నేను ఇన్వైటీని మాత్రమే. సిబ్బందిని ఎప్పుడు నియామకము చేస్తారు? 30 మంచాలు ఎప్పుడు ఏర్పాటు చేస్తారు? క్రొత్త భవనంలో ఎప్పుడు మందులు, పరికరాలు సప్లయి చేస్తారు? శీనయ్య సేన సమాధి అయిన తరువాత – అక్కడ వారి మాజీ కార్యకర్త గురించి వీరు ఈ ప్రోగ్రాము పెట్టారు. యన్.టి. రామారావుగారు ఏమి చేశారని అడిగేవారు. మీరు ఏమి చేస్తున్నారో దమ్ములుంటే – ఏమి చేస్తారో చెప్పండి.

(ఇంటరప్షన్స్)

శ్రీ నల్లపరెడ్డి శ్రీనివాసులురెడ్డి:– నేను చాలా సంతోషంగా జవాబు చెప్పదలచుకున్నాను. నాకు స్నేహితులు శ్రీ శివరామరాజుగారు·······

మిస్టర్ స్పీకర్:– వారు అడిగిన రెలివెంట్ దానికి సమాధానం చెప్పండి. ఎన్ని రోజులలో వారు అడిగినవి సప్లయి చేస్తారు·····

శ్రీ నల్లపరెడ్డి శ్రీనివాసులురెడ్డి:– వారు శీనయ్య సేన గురించి ప్రస్తావన చేశారు. వారు అడిగిన ప్రశ్నలకు సమాధానం చెబుతాను. దీనికి కూడా సమాధానం చెబుతాను.

మిస్టర్ స్పీకర్:– వారు అడిగిన రెలివెంట్ క్వశ్చన్స్‌కే సమాధానం చెప్పండి.

శ్రీ నల్లపరెడ్డి శ్రీనివాసులురెడ్డి:– నేను వారు అడిగిన ప్రశ్నలకు జవాబు చెబుతాను. బిల్డింగు తయారు అయినది. కాని పడకలు మంజూరు చేయలేదు. అప్పటి పరిస్థితి – అప్పటి ఆర్థిక బాధలే అని మాకు తెలుసు. ఆ పరిస్థితులలో బిల్డింగు పూర్తి అయినది – ఒక పరుపో, చాప వేసుకుని రోగులు పరుండునట్లయితే చికిత్స చేయించవచ్చునని ఇనాగరేషను చేయడం జరిగింది. డి.యం. అండ్ హెచ్.ఓ. ఒక పొరపాటు చేశారు. వేరే ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల నుంచి మంచాలు తెప్పించి అక్కడ మంచాలు

ఏర్పాటు చేశారు. ఆ విషయంలో వారిని నేను మందలించాను. తరువాత వేరే ఆరోగ్య కేంద్రాల నుంచి మంచాలు తెప్పించడం మంచిది కాదనే డి.యం.అండ్ హెచ్.ఓ. గారికి చెప్పాను. Let us not rob the patients. తిరిగి వారికి మంచాలు పంపించారు. ఆనాడు ఉన్నటువంటి ఆర్థిక బాధలవలన ప్రభుత్వము మంజూరు చేయలేకపోయినది.

(ఇంటరప్షన్స్)

మిష్టర్ స్పీకర్:– లోకల్ యం.యల్.ఏ.గారిని తప్పక పిలవాలి.

Sri Nallapureddy Srinivasulu Reddy:- We have inherited liabilities. You know it pretty well. అటువంటి ఆర్థిక పరిస్థితిలో ఒక మంచము కూడా మంజూరు చేయడానికి వీలులేని పరిస్థితులలో ఈ కార్యక్రమము ఏర్పాటు చేశాము. 8 వారములలోగా మంచాలు యిస్తామని, పరుపులు యిస్తామని మనవి చేస్తున్నాను. తప్పకుండా యిస్తామని మనవి చేస్తున్నాను. భవనాలు శాంక్షను చేసినది గత ప్రభుత్వము. భవనాలు శాంక్షను చేసినది కాని ఎక్విప్‌మెంటు శాంక్షను చేయలేదు. నేను ఒక్కటే మనవి చేస్తున్నాను...... శ్రీ శివరామరాజుగారు నాకు బాల్య స్నేహితులు. వారి విమర్శలు వాస్తవం కాదు. నేను వారి పేర ప్రోగ్రాము పంపాను. వారు 20 రోజులు లేరు. టూరులో ఉన్నారు. అక్కడ వంతెన ప్రారంభోత్సవం ప్రోగ్రాము జరిపితే యం.యల్.ఏ.గా వారి పేరు అక్కడ చెక్కించింది నేను అని మీ అందరికి తెలియ చేస్తున్నాను. ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేయడం నాకు చాత కాదు. 10 వేల కోట్ల రూపాయలు ఖరీదు చేసే ప్రాజెక్టుకు – నీళ్ళు లేకుండా – డబ్బు లేకుండా నేను ఏమీ పునాదులు వేయలేదు. ప్రాథమిక ధర్యాప్తు లేకుండా నేను పునాదులు వేయలేదు. నేను అటువంటి వాడిని కాను. We have inherited liabilities.

(ఇంటరప్షన్)

శ్రీ జి. ముద్దు క్రిష్ణమనాయుడు:– "సిగ్గు లేదూ మీకు?" పథకలు లేకుండా – గత ప్రభుత్వములో ఎన్.టి.రామారావు గారు చేసిన దాన్ని ... మీరు చేసింది ఏమిటి ఇప్పుడు?

(ఇంటరప్షన్)

మిష్టర్ స్పీకర్:– మిష్టర్ మాధవరెడ్డి రెజ్యూమ్ యువర్ సీట్. మిష్టర్ బాబూ, ప్లీస్ రెజ్యూమ్ యువర్ సీట్.

(ఇంటరప్షన్)

శ్రీ జి. ముద్దు క్రిష్ణమనాయుడు:– శంకుస్థాపనల మీద, ఇనాగురేషన్ల మీద హౌస్ కమిటీని వేయమనండి.

శ్రీ ఎ. మాధవరెడ్డి (భువనగిరి):– అధ్యక్షా,

శ్రీ జి. ముద్దు క్రిష్ణమనాయుడు:– అధ్యక్షా,

Mr. Speaker:- I request you both of you to resume your seats.

(Interruptions)

Nothing will go on record. I have to conduct the House in an orderly manner. Sometimes, any insinuation or any provocation will create a problem. Some Members are canvassing in the lobby that the Speaker is not hearing anything from the Opposition, unlike that of the Previous Speaker. There is no truth in it.

(Interruptions)

If you have heard the last sentence, the things would have been calm and good. I appeal you all to maintain calm atmosphere to run the house for which the co-operation from the Treasury Benches is also required.

In future, you have to invite the local M.L.As also. You (the Minister for Health) said that in future, information will be sent, about your programme, to all the concerned constituencies.

శ్రీ నల్లపరెడ్డి శ్రీనివాసులురెడ్డి:- రెండు నెలల లోపల దానికి కావలసిన మంచాలు, పరుపులు, పరికరాలు తీసుకొని వచ్చే అన్ని ఏర్పాట్లు చేస్తున్నాము. ఇప్పుడయినా వీలుంటే, డి.ఎం.హెచ్.ఓ.ను ఆఫీసులో లేదా ఇంకెక్కడయినా, స్టెరిలైజేషన్ ఆపరేషన్ వింగ్‌లోనైనా మంచాలుంటే, తాత్కాలికంగా, కొత్త మంచాలు తెచ్చేవరకు, వాటిని తీసుకొని వచ్చి పెట్టడానికి ప్రయత్నము చేయాలని చెబుతున్నాను. చాలా ఉద్దేశముతో వున్నాను. You know Sir, that we have inherited liabilities to a tune of Rs. 700 crores. అటువంటి పరిస్థితులలో ఏదో ఇబ్బందులు జరిగాయి గాని, అంత కన్నా ఏమీ లేదు. అందువల్లనే ఈ ప్రభుత్వము, 127.50 కోట్లకు మొన్న వరల్డ్ హెల్త్ డే నాడు ఈ ప్రభుత్వము గవర్నమెంటు ఆఫ్ ఇండియాద్వారా ప్రపంచ బ్యాంకుకు ఎక్స్‌టర్నల్ ఎయిడ్‌కుగాను, పంపిస్తున్నాము. ఇవన్నీ సర్దుకోడానికే, పంపిస్తున్నాము. ఇక్కడ ఆ శీనయ్య నేనను ప్రస్తావించి నా అంతుతేల్చడానికి ప్రయత్నం చేయడం దురదృష్టకరమని మనవి చేస్తున్నాను.

(Interruptions)

Mr. Speaker:- It is not relevant. Let the Members know that Questions and Answers are there just to seek information but not for making speeches, lectures. If any Member, puts any question, the Minister need not answer, if he things so.

శ్రీ బి. వెంకటేశ్వరరావు:- మంత్రిగారు ఆన్సర్ చేశారు. డి.ఎం.హెచ్.ఓ.ను మందలించామని చెప్పారు. సరే. ఆ రకంగా చేయకూడదు అని. ఆ రకంగా జాగ్రత్తలు తీసుకోవడం మంచిదే. గతములో వారు ఇక్కడ ఉన్నప్పుడు, అంటే శ్రీనివాసులురెడ్డిగారు అక్కడే వున్నారు. ఒక ఎం.ఎల్.ఎ.ను పిలువలేదనే పేరుతో ఎం.ఎల్.ఎ.కు తెలియకుండా చేశారని చెప్పి, చాలా సీరియస్‌గా చర్చ జరిగింది. తమరే ఆ సందర్భంలో ఎం.ఎల్.ఏ.కు వున్నటువంటి దాన్ని గురించి చాలా స్పష్టంగా చెప్పారు. ఈ కార్డు చూడండి, మీ దగ్గరకు పంపిస్తాను. తోటి శాసన సభ్యుడిని, ప్రక్కనవున్న శాసన సభ్యుడిని - గౌరవనీయ అల్లూరి సుభాష్ చంద్రబోస్‌గారు శివరామరాజుగారి నియోజక వర్గములో ఒక ఫంక్షన్‌కు అధ్యక్షత వహిస్తారు. శివరామరాజుగారు ఆ మీటింగుకు ఇన్వయిటీగా పోతారు. తమరు కార్డును చదవండి. సరియైన పద్ధతేనా ఇది? స్థానిక సభ్యుడిని అగౌరవ పరచడమే కదా? ఆనాడు

మనము చాలా స్పష్టంగా చెప్పాము. 20 రోజుల ముందు మంత్రిగారు ప్రోగ్రాం పంపిస్తామని అన్నారు. కానీ అక్కడున్నటువంటి డి.ఎం.హెచ్.ఓ.గాని అక్కడి స్థానిక శాసనసభ్యుడికి ఇచ్చిన సలహా ఏమిటి? దీనిమీద శాసన సభ్యునికున్న హక్కులు ఏమి? తమరు ఇక్కడ వున్నప్పుడు స్పీకర్‌గారు రూలింగ్ ఇచ్చారు. తమరు చెప్పారు; లోకల్ శాసన సభ్యుడిని ఇది చేయవద్దని. తమరు పరిశీలన చేయండి. లోకల్ శాసన సభ్యుడు అక్కడ ప్రెసైడ్ చేయాలి. దానికి ఎందుకు వ్యతిరేకంగా జరిగిందో చెప్పాలి.

(కార్డు సభాపతికి అందజేశారు)

మిష్టర్ స్పీకర్:– దీనికి సంబంధించి 1958లో ఎం.ఎల్.ఎ.లకు ఒక సర్క్యులర్ వెళ్లింది. 1972లో ఒకసారి, 1976లో 1984లో ఒకటి, సర్క్యులర్ ఇస్యూ అయింది. ప్రభుత్వోద్యోగులు దాన్ని పాటించాలని క్లియర్‌గా సలహా ఇచ్చారు. ప్రభుత్వోద్యోగులు ఎక్కడయినా సభ జరిగితే ఎం.ఎల్.ఏ.ను కాన్స్పిక్యుఎస్ ప్లేసెస్‌లో కూర్చో బెట్టాలి. ఎక్కడయినా సభ జరిగితే ఎం.ఎల్.ఎ.లను గౌరవించాలని వుంది. ఇంటర్వ్యూలకు సంబంధించింది కూడా వుంది. పబ్లిక్ ఫంక్షన్స్‌కు సంబంధించింది వుంది. ఎం.ఎల్.ఎ.లకు ఇచ్చిన బుక్‌లెట్‌లో ఇచ్చారు. దానిలోని ఇన్‌స్ట్రక్షన్స్‌ను అధికారులు ఎవరయినా పాటించకపోతే సంబంధించిన మినిష్టరు దృష్టికి తెచ్చినట్లయితే చర్య తీసుకొంటారని వుంది. అందరి ఎం.ఎల్.ఏ.లను సమానంగా ఇన్‌స్ట్రక్షన్స్ ప్రకారం చూడవలసి వుంది. ఆ విధంగా చూడాలని కోరుతున్నాను.

శ్రీ కె. విద్యాధరరావు (చింతలపూడి):– మంత్రిగారు సమాధానము చెబుతూ – వారికి చాలా అనుభవం వుంది. సభను రెచ్చగొట్టే విధంగానే కాకుండా, బిల్డింగ్ తయారయింది, క్రిందనే చాపల మీదనే పండుకొని, అయినా వైద్యము ఇవ్వడం జరుగుతుందనే సదుద్దేశముతో ప్రారంభించారని అన్నారు. చాలా సంతోషం. వారిచ్చిన జవాబులోనే వుంది. అదనపు సిబ్బందిని, పరికరాలను మంజూరు చేసే విషయం ప్రభుత్వ పరిశీలనలో వుందని అన్నారు. వారికి అంత ఉత్సాహం వుంటే ప్రారంభోత్సవము చేయాలనుకొన్నప్పుడు, సిబ్బందిని పరికరాలను మంజూరు చేయకుండా, అరుగుల మీద పండబెట్టి, వారికి ఎట్లా వైద్యము చేస్తారు? మంత్రిగారు సమాధానము చెప్పాలి. అవి లేకుండా ఏ ఉత్సాహముతో ప్రారంభోత్సవము చేశారు? మంత్రిగారే జవాబు చెప్పాలి. ఇవి శాంక్షన్ చేయకుండా, ఇంకా రెండు నెలల లోపల మంజూరు చేస్తామని అన్నారు. ఇదెక్కడ పద్ధతి? క్రింద పండబెడతారా రోగులను? సిబ్బంది లేకుండా, ఏట్లా వైద్యము చేస్తారు?

శ్రీ నల్లపరెడ్డి శ్రీనివాసులురెడ్డి:– ఎగ్జిస్టింగ్ సిబ్బందితో ఎంత మంది రోగులు వచ్చినా ఆపత్సమయంలోవున్న రోగులను ఆదుకోవడం జరుగుతుంది. అంతేగానీ....

శ్రీ కె. విద్యాధరరావు:– పరికరాలు లేకుండా, సిబ్బంది లేకుండా రోగులను క్రింద ఎట్లా పడుకోబెడతారు? రెచ్చగొట్టే విధంగా.......

శ్రీ నల్లపరెడ్డి శ్రీనివాసులురెడ్డి:– బిల్డింగ్ శాంక్షన్ చేసినట్లుగా అప్పుడు ఎక్విప్‌మెంట్ శాంక్షన్ కాలేదు. ఇప్పుడు బిల్డింగు ఎలాగూ శాంక్షన్ అయింది కాబట్టి, వున్న సిబ్బందితో సర్దుకొనిపోయి ట్రీట్‌మెంట్ ఇద్దామనే సదుద్దేశముతో వున్నాము. అంతేగానీ మరేమీ కాదు.

శ్రీ ఎ. మాధవరెడ్డి:- ఒక ఆసుపత్రినే కాదు. రాష్ట్రములో చాలా ఆసుపత్రులకు బిల్డింగ్సు తయారయ్యాయి. అయితే అక్కడ ఫర్నిచరు గాని, సిబ్బంది గాని లేదు. శ్రీనివాసులురెడ్డిగారు మాట్లాడుతూ - లెట్రిన్స్‌కు, టాయిలెట్స్‌కు ఫౌండేషన్, శంకుస్థాపన చేసే శ్రీనివాసులురెడ్డిగారు యాక్చువల్‌గా ఇప్పుడు ఎన్ని శంకుస్థాపన చేశారో వివరాలు ఇవ్వాలని కోరుతున్నారు. అదేవిధంగా గత ప్రభుత్వములో ఎన్ని శంకుస్థాపనలు జరిగాయో సభ ముందు పెట్టాలి? రాష్ట్రంలోని ఆసుపత్రులకు సిబ్బందిని, ఫర్నిచరును ఎప్పుడు ఇస్తారో చెప్పాలని కోరుతున్నాను.

Mr. Speaker:- Please confine to the Question. I would 10
not allow irrelevant things. ఉ.

శ్రీ నల్లపరెడ్డి శ్రీనివాసులురెడ్డి:- పదివేల కోట్లతో ఇన్వెస్టిగేషన్ కూడ లేకుండా ఫౌండేషన్సు వేసినట్లు నేను రుజువు చేస్తాను. విగ్రహాలమీద వందల కోట్లు ధారపోసి ప్రయారిటీస్ లేకుండా ఈ రాష్ట్రాన్ని సర్వనాశనం చేశారని నేను రుజువు చేస్తాను. జీవం లేని విగ్రహాల మీద.......

(ఇంటరప్షన్స్)

Mr. Speaker:- (To the Audio Technicians) Withdraw all the mikes. Nothing will go on record.

This is not a place for excitement. Only relevant things will go on record. There is one institution. The Minister has admitted there were certain lapses, and he said they will not be repeated.

I saw the cards myself. There appears to be some discrimination from constituency to constituency. This will not happen. This is for other Ministers also and they are expected to be careful in future and follow the instructions issued in this regard earlier.

(Questions and Answers are over)

## సభా కార్యక్రమము

శ్రీ పి. నాగేశ్వరరావు:- జీరో అవరుకి వెళ్ళేముందు శనివారమునాడు శాసనసభలో దురదృష్టకరంగా ఎమోషన్సు వచ్చి రెండుసార్లు వాయిదా పడింది. శాసనసభ బయట కూడ కొన్ని విషయాలు - వాయిదా పడే రోజున రెండుసార్లు శాసనసభలో ఉద్రిక్త పరిస్థితి ఏర్పడింది. బయటకూడ దురదృష్టవశాత్తు కొన్ని అంశాలు పత్రికలలో వచ్చినాయి. కాని ఒక అంగీకారానికి ప్రతిపక్షనాయకుల సమావేశంలో వచ్చాము. బతకమ్మ కుంటకి సంబంధించినటువంటి అంశం మీద ఏదో ఒక రోజున స్టేటుమెంటు, డిస్కషనుకి మీరు పర్మిషన్ ఇస్తామని చెప్పారు అధ్యక్షా. లేకపోతే మంత్రిగారైనా చెప్పినా ఫరవాలేదు. తరువాత సభ బయట జరిగినటువంటి అంశాలు పత్రికలలో కూడ వచ్చినాయి. దురదృష్టకరం, ఇటువైపు నుంచి ఆవేశకావేశాలు పెరిగినా కూడ అటువంటి వాటిని ఆర్డరులో పెట్టుకోవలసినటువంటి అవసరం ఉంది. నేను శాసనసభ వ్యవహారాల మంత్రిగారికి విజ్ఞప్తి చేసేది ఏమిటంటే స్పోర్టివ్‌గా తీసుకోమని ఆయన విజ్ఞప్తి చేయడం ద్వారా ఈ సమస్యని ఇంతటితోనే సమసి పోయేటట్లు చేస్తే సభా వ్యవహారాలు

కొనసాగించడానికి బాగుంటుంది. వారు ఏకపక్షంగానే, నేను రిక్వెస్టు చేస్తూ ఉన్నాను, స్పోర్టివ్‌గా తీసుకోమని ఆయన వైపునుంచి అప్పీలు చేస్తే బాగుంటుందనే అభిప్రాయంతో నేను విజ్ఞప్తి చేస్తున్నాను.

శ్రీ డి.కె. సమరసింహారెడ్డి:- సర్, ఇప్పుడు రెండు చేతులూ ఉన్నాయి అంటే ఇట్లా కొడితే తప్పట్లు అవుతాయి. ఇట్లా పట్టుకోవడంవల్ల షేక్‌హాండు అవుతుంది. అట్లా కొట్టడం తప్పట్లు అయింది ఇట్లా పట్టుకుంటే షేక్‌హాండు అవుతుంది. షేక్ హాండు రూపకంగా పోదాము అని వారు చెబితే We are prepared to forget the whole episode. You will also have to forget. And we are ready to shake hands. అని చెప్పాను సర్.

శ్రీ పి. నాగేశ్వరరావు:- అధ్యక్షా, నేను విజ్ఞప్తి చేసింది, సభలో జరిగే వ్యవహారాలు సభ అవతల ప్రజలు కూడ చూస్తూ ఉన్నారు; సభను సక్రమంగా నడిపింపడానికి నేను అడిగాను. నేను రెండు పక్షాలకు ఆ విజ్ఞప్తి చేశాను. ఆవేశాలు కావేశాలవల్ల పరిస్థితి చక్కబడదు. బయట వ్యవహారాలు సభలో చర్చించడం మంచిది కాదు. దురదృష్ట వశాత్తు అవి అన్నీ వెళ్ళినాయి. నేను స్పోర్టివ్‌గా బోత్ అపోజిషన్, ఒరిజినల్ అపోజిషన్ ప్రభుత్వపక్షం ఆర్డరులో ఉండాలని కోరాను. ఆ మాట తరఫున ఏకపక్షంగా స్పోర్టివ్‌గా తీసుకొన్నాను అని మంత్రిగారు అప్పీలు చేస్తే సభా కార్యక్రమాలు మంచిగా జరగడానికి బాగుంటుంది. మీరు కండిషనల్గా చేయకండి

శ్రీ డి.కె. సమరసింహారెడ్డి:- అధ్యక్షా, కండిషన్ కాదు. అన్ కండిషనల్‌గా చెబుతూ ఉన్నాను. We will forget what happened outside. We are going to bury it and we will act according to Rules.

(ఇంటరప్షన్సు)

శ్రీ డి.కె. సమరసింహారెడ్డి:- ఇంకొకటి అధ్యక్షా, నాగేశ్వరరావుగారు ఇంకో అంశం చెప్పారు. దానిని గురించి గౌరవ మున్సిపల్ శాఖామాత్యులు గారు చెబుతారు.

శ్రీ ఆర్. చెంగారెడ్డి:- అధ్యక్షా, నేను మొన్న శనివారం రోజునే చెప్పాను. ఈ బతకమ్మ గుంట గురించి. కొన్ని ప్రశ్నలకు సమాధానం చెప్పినప్పుడు క్లారిఫికేషన్ కూడ ఇవ్వడం కూడ జరిగింది. కొందరు మొన్న లేవదీసిన ప్రశ్నలకు కూడ సరిఅయిన టైములో ఎప్రోప్రియేట్ టైమ్‌లో నేను స్టేటుమెంటు ఇస్తానని కూడ చెప్పడం జరిగింది. గౌరవ నీయులైన స్పీకరుగారు లోపలకి పిలిచి ఛాంబరులో మాట్లాడినప్పుడు కూడ దానికి ఒప్పు కోవడం కూడ జరిగింది. దానిని బి.ఎ.సి.లో పెట్టి దానికి డేటు ఎప్పుడు నిర్ణయిస్తే అప్పుడు చేస్తాము. దానికి కట్టుబడి ఉండడానికి సిద్ధముగా ఉన్నాము.

Mr. Speaker:- After the business is over, I will convene a meeting of the floor leaders in my chambers - leave it there.

శ్రీ కె. విద్యాధరరావు:- అధ్యక్షా, తమరు బి.ఏ.సి.లో స్టేటుమెంటు గురించి అన్నారు. కాని ఆ రోజు కాన్సెన్స్ ప్రకారం చర్చకి అవకాశం ఇవ్వాలి అని మేము విజ్ఞప్తి

చేస్తాము. దయచేసి చర్చకు ఇవ్వాలని చెప్పి కోరుతూ, తరువాత ఆనాడు శనివారంనాడు – You have given the mike, and now you want to dictate.

Mr. Speaker:- You go to some other subject. You use my language. I am very serious about what is said here. I never 'dictated' anybody. I have every right to speak and guide and ask to follow rules. Floor leaders have made their efforts and the cordiality has been shown. One has to be cautious before uttering any word. I am very serious about what the Members say here - I mean everybody. Everybody wants to dictate the Chair.

Sri K. Vidyadhara Rao:- We never dictated.

Mr. Speaker:- My advice is not only for you but it is addressed to all the Members.

Sri K. Vidyadhara Rao:- In a Democracy we can say whatever we 'like'. If there is something irrelevant, you may expunge it.

Mr. Speaker:- Please speak on subject.

శ్రీ కె. విద్యాధరరావు:- అధ్యక్షా, శనివారమునాడు సభ వాయిదా వేసినప్పుడు ఉప సభాపతిగారు ప్రెస్ గురించి ప్రస్తావించారు; లెజిస్లేటివ్ ఎఫైర్సు మంత్రిగారు. టేప్ వినిస్తాము, వినిపించి అందులో ఉన్న విషయాలు ఫ్లోరు లీడర్సుకి తెలియపరిచి దాని ప్రకారం చర్య తీసుకుంటాము అన్నారు. అది ఇంతవరకు జరగలేదు. దయచేసి తమరికి కూడ మేము విజ్ఞప్తి చేస్తున్నాము. స్పీకరుగా ఆస్థానంలో కూర్చుని ఏ రూలింగు ఇచ్చారో ఆ రూలింగుని పాటించవలసిందిగా ఎప్పుడు దానిని వినిపిస్తారు అని కోరుతున్నాను. రెండవది తమరు పిలిచారు. మేమందరము లోనికి వచ్చాము. అక్కడ జరిగిన విషయాలు అన్ని కూడ అవి మాకు అవమానంగా నేను భావించడంలేదు. అది ప్రభుత్వానికి ఈ శాసన సభాపతిపట్ల ఉన్న గౌరవం అనేది అది ప్రజలకు తెలుస్తుంది. ఆ విజ్ఞప్తి అనేది వారికే వదలివేస్తున్నాను. ఇది మీరు సభలో జరిగిన అవమానానికి గాని మంచి గాని చెడ్డగాని తమరేబాధ్యత వహించి, ఎందుకంటే తమరి సమక్షంలో జరిగింది. తమరి నిర్ణయానికి కట్టుబడుతున్నాము. ఇది ప్రత్యేకంగా మాకు ఏదో జరిగింది అని చెప్పి మేము భావించడం లేదు. తమరు పిలిస్తే మేము అక్కడికి వచ్చాము కాబట్టి దయచేసి ఉపసభాపతిగారు ఆనాడు ఇచ్చిన రూలింగుపైన ఈ టేప్పు ప్రతిపక్షలీడర్లకి ఫ్లోరు లీడర్సుకి అందరికి వినిపిస్తాము అన్నారు. ఎప్పుడు వినిపిస్తారు అనేది తెలియజేయాలని తమరిని కోరుతున్నాను.

Mr. Speaker:- Mr. Vidyadhara Rao - you please answer my question. There will be some complicated issues. I always call the members and floor leaders in my chambers. But, is it proper on the part of anybody (any member) to rush to the Press and say what has happened in the chambers?

శ్రీ కె. విద్యాధరరావు:- అధ్యక్షా, తమ సభలో, ప్రతిపక్ష పార్టీగా తమరు పిలిచి నప్పుడు మేము వచ్చాము. అక్కడ శాసన సభ వ్యవహారాల శాఖ మంత్రిగారు సమస్యలను పరిష్కరించేది పోయి, మాకు అవమానం జరిగినప్పుడు....

Mr. Speaker:- You have not heard my question.

Sri K. Vidyadhara Rao:- It was not strictly official. It was a cordial meeting, to thrash out some of the matters which arise in the House. We were insulted then. Therefore, we had to bring this tonotice, the attitude of the Government.

శ్రీ పి. నాగేశ్వరరావు:- హైదరాబాదు జిల్లా పరిసర ప్రాంతాలలో మూడు గురుకుల పాఠశాలలు ఉన్నాయి. భవనాలు లేకుండా ఉన్నాయి. బాలురకు, బాలికలకు, ఉర్దూ మీడియం వారికి అందరికీ కూడా భవనాలు లేకుండా నడిపిస్తున్నారు. భవన సముదాయానికి గాను శాసన సభ వరకూ వచ్చి ఆ తల్లిదండ్రులు పిటిషన్ ఇవ్వడానికి వస్తున్నారు. దయచేసి మీరు దానిని రిసీవ్ చేసుకోవాలి. ఈ గురుకుల పాఠశాలల స్థాయిని ఇంటర్‌మీడియేట్, డిగ్రీ స్థాయి వరకూ పెంచడానికి చర్య తీసుకోవాలి. ఈ పిటిషన్ మీకు అందచేస్తున్నాను.

(పిటిషన్‌ను సభాపతికి అందజేశారు)

శ్రీ బి. వెంకటేశ్వరరావు:- అధ్యక్షా, 5వ తేదీనాడు ఇబ్రహీంపట్నం, రంగారెడ్డి జిల్లాలో వడగళ్ల వాన పడి చాలా తీవ్రమైన నష్టం జరిగింది. ఆ విషయాన్ని మంత్రిగారికి, జిల్లా కలెక్టరుకు చెప్పకోవాలని లంబాడీలు - చాలా వెనుకబడిన ప్రజలు, ఆడ, మగా విచక్షణ లేకుండా వచ్చి కలెక్టరుకు మెమోరాండం ఇచ్చారు. వారికి ఇచ్చి, వస్తుంటే, విచక్షణారహితంగా, చాలా దారుణంగా, ఆడ, మగ అని కూడా లేకుండా లాఠీ ఛార్జి జరిపారు. దీని విషయంలో రాఘవరెడ్డి గారు రెవెన్యూ మంత్రిగారి దృష్టికి తెచ్చారు. ఇందుకు బాధ్యులమైన చర్యతీసుకోవాలని కోరారు. నా విజ్ఞప్తి ఏమంటే దానిని ఆలోచించాలి. మంత్రిగారు దీని మీద ప్రకటన చేయ్యాలి. ఏ రకమైన ప్రొవొకేషన్ లేకుండా దారుణంగా కొట్టారు.

శ్రీ డి.కె. సమరసింహారెడ్డి:- అధ్యక్షా, ఆ రోజ వాస్తవానికి నేను సభలోనే ఒక ప్రకటన చేశాను. ఇబ్రహీంపట్నం మండల పరిధిలోగల రెండు ప్రాంతాలకు ఏ పద్ధతిలో నష్టం జరిగింది అనేది చెప్పాను. అదేరోజు కొంధరు వ్యక్తులు లారీలలో రావడం జిల్లా కలెక్టరుకు రిప్రజంటేషన్ ఇవ్వడం జరిగిన మాటవాస్తవం. ఆ తరువాత అయిదుగురు వ్యక్తులు కలిసి నాకు కూడా ఒక పిటిషన్ ఇచ్చారు. అధ్యక్షా, తమరికి తెలుసు. శాసన సభా ప్రాంగణం చుట్టుప్రక్కల ఏ పద్ధతిలో రక్షణ ఏర్పాట్లు చేయబడినాయో తెలిసినదే సభ్యులకు రక్షణ కల్పించడానికి, శాసనసభ జరిగే సమయంలో ప్రొహిబిటరీ ఆర్డర్స్ ఇంపోజ్ చేసి విషయం గౌరవ సభ్యులకు చెప్పక్కర లేదు. వారికి ఈ విషయం బాగా తెలుసు. ఏ ప్రొసెషన్ కానీ ఇటు వైపు నుంచి ఏ పర్టిక్యులర్ పాయింట్ వద్ద ఆపడబడు తుంది, సెక్రటేరియట్ నుంచి వచ్చేటప్పుడు, ఏ పర్టిక్యులర్ పాయింట్ వద్ద ఆపబడుతుంది, లక్‌డికాపుల్ వద్ద నుంచి వచ్చేటప్పుడు, ఎక్కడ అపబడుతుంది అనే విషయాలు మొదలే ప్రజలకు ప్రెస్ ద్వారా చెప్పడం జరిగింది. ఆయా ఏరియాల గురించి చెప్పడం జరిగింది. లారీలలో వచ్చి, నిషేధాలను బ్రేక్ చేస్తే, పోలీసు యాక్షన్ తీసుకుంటారు. ఆ రోజున ఎక్సెసివ్‌గా జరిగినట్టుగా నా వద్దకు వచ్చి చెప్పారు. అప్పుడే అధికారులను విచారణ చేయవలసిందిగా చెప్పాము. విచారణలో ఎక్సెసివ్‌గా ఉన్నట్టు వస్తే, చర్య తీసుకుంటాము.

శ్రీ బి. వెంకటేశ్వరరావు:- ఏ పార్టీ అని కాదు. అమాయకులు వచ్చారు.

శ్రీ డి.కె. సమరసింహారెడ్డి:– నేను పార్టీ మాట చెప్పనే లేదు.

శ్రీ సి. నర్సిరెడ్డి:– మహబూబ్‌నగర్ జిల్లాలో అడవి పందుల బెడద చాలా ఎక్కువగా ఉంది. పంటలు నాశనం అవుతున్నాయి. రక్షించుకోలేకుండా ఉన్నారు. మక్తల్, మహబూబ్‌నగర్, కొడంగల్, అమరచింత, ఆత్మకూర్ ప్రాంతాలలో పంటలు నాశనం అవుతున్నాయి. ఈ విషయాన్ని అటవీశాఖ దృష్టికి తెచ్చాము. కానీ ఎటువంటి స్పందనా లేదు. చర్యలు తీసుకోలేదు. రక్షణ కల్పించలేదు. అటవీ శాఖమంత్రిగారు ఉన్నారు. రైతులకు సహాయం కోసం ఏం చర్యలు తీసుకుంటారు?

శ్రీ ఎన్. జనార్ధన్‌రెడ్డి:– అధ్యక్షా, వారికి తెలుసు. వైల్డ్ లైఫ్ కాపాడాలి. చాలా అవసరం. వాటిని చంపకుండా, తరిమే ప్రయత్నం చెయ్యాలి.

శ్రీ సి. నర్సిరెడ్డి:– చంపకుండా, తరిమితే మాకు అభ్యంతరం లేదు. చంపాలని మా ఉద్దేశం కాదు. కానీ వాటిని తరమలేకుండా ఉన్నాము? పంటలు నాశనం అవుతున్నాయి. పంటలు కాపాడాలి. లక్షలకు లక్షలు వస్తున్నాయి. ఎక్కడ తరమగలం? చేతకాకుండా ఉంది.

మిష్టర్ స్పీకర్:– ఎవరు కాపాడతారు?

శ్రీ సి. నర్సిరెడ్డి:– మంత్రిగారు కొట్టవద్దు అంటారు. రైతుల పంటలకు నష్టం వస్తున్నది. నష్టపరిహారం అన్నా ఇచ్చే ఆలోచన చేయాలని; కోరుతున్నాను.

మిష్టర్ స్పీకర్:– పంట చెడిపోతే, కొట్టవచ్చని ఉంది.

శ్రీ సి. నర్సిరెడ్డి:– ఎవరు కొడతారు? నియోజకవర్గానికి నన్ను రానివ్వడం లేదు. ప్రభుత్వం ఏమయినా చెయ్యాలి.

శ్రీ ఎన్. జనార్ధనరెడ్డి:– అధ్యక్షా, నేను రిప్రజెంట్ చేసేది వెంకటగిరి. ఒకప్పుడు వెంటగిరి జమీందారుతో రైతులు వచ్చి, దీన్నిప్పి అడిగితే, ఆయన ఒక సలహా ఇచ్చారు. ఇసుకతో కొడితే, పోతాయి అని చెప్పారు. కనుక తరిమే ప్రయత్నంలో చంపకుండా చేయండి. కాంపెన్‌సేషన్ అంటే అంతులేని విధంగా ఉంటుంది.

డాక్టర్ ఆర్. రవీంద్రనాథరెడ్డి:– ఫిబ్రవరి, 27, 28వ తేదీలలో కొందరు దుండగులు మారణాయుధాలతో ఆర్.డి.ఎస్. ఆనకట్ట వద్దకు వెళ్ళి, అక్కడగల వాచ్‌మెన్‌ను బెదిరించి, అక్కడున్న స్లూయిస్‌ని పగలకొట్టి, రాడ్స్ వంచి, తరువాత డ్యాంను బ్లాస్ట్ చేయడానికి ప్రయత్నించారు. ఇంతలో పోలీసు వచ్చి, వారిని అరెస్టు చేయడంవల్ల ఆ ప్రమాదం తప్పింది. దీని క్రింద 26 వేల ఎకరాల రబీ పంట వేసుకున్నారు. ఈ గొడవ వల్ల ఒక నెల నీరు అందించలేని పరిస్థితి వచ్చింది. పునర్నిర్మాణము జరిగే వరకూ నీరు అందలేదు. 14 వేల ఎకరాల పంటకు నష్టం వచ్చింది. దీన్నిప్పి 304 నోటీసు ఇచ్చాము. మంత్రిగారు సమాధానం ఇవ్వాలి.

శ్రీ ఆర్. చెంగారెడ్డి:– 304 నోటీసు ఇచ్చామన్నారు. అప్పుడు వారికి సమాధానం చెప్పడం జరుగుతుంది.

شری محمد امان اللہ خان :۔ سارے آندھرا پردیش میں ڈسٹرکٹ ڈیولپمنٹ بورڈ کا قیام عمل میں لایا گیا لیکن حیدرآباد میں ایک ضلع ہے یہاں پر بورڈ کا قیام عمل میں نہیں لایا گیا ۔ منسٹر صاحب سے گذارش ہے کہ حیدرآباد میں جو ناانصافیاں ہو رہی ہیں اسے دور کرنے کیلئے حیدرآباد ڈیولپمنٹ بورڈ کا قیام جلد سے جلد عمل میں لایا جائے ۔

شری ڈی ۔ کے ۔ سمر سمہا ریڈی :۔ ہم غور کرینگے ۔

شری محمد امان اللہ خان :۔ حیدرآباد ڈیولپمنٹ بورڈ پہلے ہی سے نہیں تھا ایک نیا بورڈ بنانا ہے ۔

شری ڈی ۔ کے ۔ سمر سمہا ریڈی :۔ ٹھیک ہے قائم کرینگے ۔

شری محمد امان اللہ خان :۔ سارے آندھرا پردیش میں ڈسٹرکٹ ڈیولپمنٹ بورڈ کا قیام عمل میں لایا گیا صرف حیدرآباد میں قائم نہیں کیا گیا ۔

Sri D.K. Samarasimha Reddy:- Whatever was the practice being followed, it will be revived and we will do it.

శ్రీ పి. జనార్ధనరెడ్డి:- అధ్యక్షా, డిస్ట్రిక్టు డెవలప్‌మెంట్ బోర్డు, హైదరాబాదు సిటీకి లేకపోతే ఎట్లా? చూస్తాము అని చెబితే ఎట్లా?

శ్రీ డి.కె. సమరసింహారెడ్డి:- తప్పకుండా ఈ విషయాన్ని పరిశీలిస్తాము.

శ్రీ ఆర్. చెంగారెడ్డి:- అవసరమనుకుంటే, తప్పకుండా చేద్దాము. దీనిమీద పరిశీలించడం జరుగుతుంది.

శ్రీ పి. జనార్ధనరెడ్డి:- అధ్యక్షా,....

Mr. Speaker:- Don't create new tradition. ఆలోచింపబడును అన్నారు – కూర్చోండి.

శ్రీ ఆర్. చెంగారెడ్డి:- హైదరాబాదుకు హైదరాబాదు అర్బన్ డెవలప్‌మెంట్ అథారిటీ ఉంది. కులీ కుతుబ్‌షా డెవలప్‌మెంట్ అథారిటీ ఉంది. అవసరం అయితే దానిని ఆలోచన చేయడం, పరిశీలన చేయడం జరుగుతుంది.

శ్రీ పి. జనార్ధనరెడ్డి:- హైదరాబాదు........

మిస్టర్ స్పీకర్:- ఇంకో సందర్భములో అడగవచ్చు, కూర్చోండి.

శ్రీ ఎమ్. ఓంకార్ (నర్సంపేట):- ఇదివరకు జిల్లా సెలెక్షన్ కమిటీలు సెలక్టు చేసినటువంటి కాన్‌డిడేట్స్‌కి ఉద్యోగాలు రాలేదు. అడిగినప్పుడు ఆ లిస్టు అలాగే ఉంటుంది, వారందరికి ఉద్యోగాలు దొరికేవరకు ఆ లిస్టుకి వాలిడిటీ ఉంటుందని చెప్పారు. కాని మొన్న జి.వో.ఎమ్.ఎస్.నెం. 95, మార్చి 30, 1990న కొత్త జి.వో. ఇష్యూ చేశారు. దానిలో ఏమన్నారంటే 23-2-1989 నాటికి ఈ కన్‌సాలిడేటెడ్ పే మీద ఉన్న టీచర్స్‌ను ఎంతమందిని తీసుకోవడం జరిగిందో ఆనాటికి ఏర్పడిన ఖాళీలవరకే వాటిని భర్తీ చేస్తాము, మిగతా వాటితో నిమిత్తం లేదన్నారు. దీనివల్ల మొదట వారు ఇచ్చిన హామీకి ఇది భిన్నముగా ఉంది. దయచేసి దీనిని రెక్టిఫై చేస్తారా?

శ్రీ ఆర్. చెంగారెడ్డి:- అది పరిశీలన చేయడం జరుగుతుంది.

శ్రీ ఆర్. దామోదర్‌రెడ్డి (తుంగతుర్తి):- అధ్యక్షా, ఈ మల్లెల బాబ్జి కమిషన్ జస్టిస్ శ్రీరాములుగారి ముందు మాజీ ముఖ్యమంత్రి, ప్రతిపక్ష నాయకుడు రామారావుగారు సాక్ష్యం ఇచ్చేటందుకు పోయినప్పుడు జస్టిస్ శ్రీరాములు గారిని ఉద్దేశించి - "నేను మిమ్మలను నియమించాను. మీరు విచారణకు రమ్మంటే వచ్చాను కనుక మీరు అడిగే ప్రశ్నలకు మాత్రమే సమాధానం చెపుతాను నేను - ఇంకొకరికి జవాబుదారీ కాదని" చెప్పి బెదిరించారు. దానితో జస్టిస్ శ్రీరాములు గారు రామమోహన రావుగారిని క్రాస్ ఎగ్జామినేషన్ చేయనివ్వలేదు. గతములో మీకు తెలుసు. మల్లెల బాబ్జిగారు చనిపోయిన తరువాత అది తెలుగుదేశం నాయకులు చంద్రబాబునాయుడుగారు, మాజీ ముఖ్యమంత్రి రామారావుగారు......

(ఇంటరప్షన్స్)

మిష్టర్ స్పీకర్:- నన్ను విననివ్వండి.

శ్రీ ఆర్. దామోదరరెడ్డి:- తెలుగుదేశం నాయకులు హత్య చేయించారని చెప్పి అనుకోవడముతో దీనిపైన కమిషన్ వేయడం జరిగింది. దీని గురించి వివరించాలని కోరుతున్నాను.

(ఇంటరప్షన్స్)

శ్రీ డి.కె. సమరసింహారెడ్డి:- ఎంక్వయిరీ కమీషన్ ముందు జరుగుతున్నటువంటి విషయాలను గౌరవసభ్యులు ప్రస్తావించడం అంత మంచి పనికాదు కానీ గౌరవసభ్యులు వ్యక్తపరచిన దానితో నేను పరిపూర్ణంగా ఏకీభవిస్తున్నాను. కానీ, the matter what the Hon'ble Member would like to point out is:- here is a case wherein a person who was a former Chief Minister and present Leader of the Opposition (recognised Opposition Parties) had spoken in a threatening tone saying:- "I have appointed you and I will answer only to your questions......" అని చెప్పి వారు ఎంతో ఆవేదనతో సభ దృష్టికి తెస్తున్నారు తప్ప..... Sir, I don't want anything on the merits to go on record. Because it is only on the point of threatening and if there is anything wrong, definitely it is a......

శ్రీ ఆర్. దామోదర్‌రెడ్డి:- మల్లెల బాబ్జీగారిని ఆ రోజు తెలుగుదేశం నాయకులు చంద్రబాబునాయుడుగారు, రామారావుగారు హత్య చేయించారని ప్రజలందరు అనుకుంటున్నప్పుడు కమీషన్ ఆఫ్ ఎంక్వయిరీ వేయడం జరిగింది. జస్టిస్ శ్రీరాములుగారిని నియమించారు. మొన్న సాక్ష్యం ఇచ్చేటప్పుడు జస్టిస్ శ్రీరాములుగారిని నేను నియమించాను. మీకు చెపుతాను, వేరే వారికి చెప్పనని బెదిరించడం అది న్యాయంగా రేపు వస్తుందో, రాదో, అది హత్యో, ఆత్మహత్యో అని చెప్పి అనుమానపడుతున్నారు కాబట్టి క్రాస్ ఎగ్జామినేషన్ చేసేటందుకు అవకాశం ఇవ్వాలని చెప్పి నేను ప్రభుత్వాన్ని కోరుతున్నాను.

మిష్టర్ స్పీకర్:- దామోదర్‌రెడ్డిగారు. మీరు చెప్పేది విన్నాను. మా ఇబ్బంది ఏమిటంటే కమీషన్ ఆఫ్ ఎంక్వయిరీ ముందు ఉన్నప్పుడు దానిని సభలో చర్చించకూడదని

మన నియమావళిలో ఉంది. చర్చించడం సాంప్రదాయం కాదు. మీరు మినిష్టర్ గారి దృష్టికి తెచ్చారు. ఇక్కడ నుంచి ఆయనకు డైరక్షన్ ఇచ్చే వీలులేదు. ఏదైనా లీగల్‌గా కమీషన్ ప్రిసైడింగ్ ఆఫీసర్ సరయిన చర్యతీసుకోవచ్చు. ఆయనకు అన్ని హక్కులూ ఉన్నాయి. కనుక దానిని అక్కడనే వదలివేయడం మంచిది.

శ్రీ ఎమ్. నరసింహులు (ఆలేరు):- అధ్యక్షా, ఈ వడగళ్ల వర్షం....

మిష్టర్ స్పీకర్:- మినిస్టర్ గారు స్టేట్‌మెంట్ ఇచ్చారు కదా!

శ్రీ ఎమ్. నరసింహులు:- మీదృష్టికి తెచ్చిన తరువాత, స్టేట్‌మెంట్ ఇచ్చిన రెండు రోజులు తరువాత ఈ వడగళ్ల వర్షం మరల పడింది. మా నియోజకవర్గంలో కొన్ని వేల ఎకరాలలోకొన్ని కోట్ల రూపాయల నష్టం వచ్చింది. నేను గ్రామగ్రామానికి పోయి చూశాను. ఆ పండిన వరి కట్టల దగ్గర కూర్చుని రైతాంగము ఏడుస్తున్నారు. వారి బాధలు చూడలేక మీ దృష్టికి తెస్తున్నాను.

మిష్టర్ స్పీకర్:- ఏ జిల్లాలోనో చెప్పండి.

శ్రీ ఎమ్. నరసింహులు:- మా నియోజకవర్గంలోను - నల్లగొండ జిల్లా సంగతి చెపుతున్నాను. మీరు కూడా రైతు బిడ్డే. కాబట్టి, మీ దృష్టికి తీసుకువస్తే సానుభూతితో న్యాయం జరుగుతుందని చెపుతున్నాను. వరి కట్ట కూడా తెచ్చాను. గింజలు లేవు కేవలం కట్ట మిగిలింది. మీ దగ్గరకు పంపిస్తున్నాను.

(ఇంటరప్షన్స్)

కేవలం హెక్టార్‌కి రూ. 200 అంటే ఎకరానికి 80 రూపాయలు మాత్రమే ప్రకటించారు. కనీసం రూ. 1000 అయినా ఇస్తే వారికి న్యాయం జరుగుతుంది. వారికి పెట్టుబడే కనీసం రూ. 1000 అవుతుంది.

శ్రీ డి.కె. సమరసింహారెడ్డి:- ఈ విషయములో గౌరవసభ్యులు వ్యక్తపరచిన దానితో నేను ఏకీభవిస్తున్నాను. వారి ఆవేదనలో కూడా పాలుపంచుకుంటున్నాను. మొన్ననే జనగామ నుంచి 12 లారీలలో అదే పద్ధతిలో నా దగ్గరకు వచ్చారు. వారందరితో రాత్రి 11 గంటల వరకు గ్రీన్‌లాండ్ లాంజ్‌లో మాట్లాడడం జరిగింది. వారు తెచ్చిన రాళ్లను కూడా చూడడం జరిగింది. తక్షణమే జిల్లా కలెక్టర్‌ను పిలిపించి ఆ ప్రాంతం పర్యటించి డిటెయిల్డ్ రిపోర్టు ఇవ్వమని కోరడం జరిగింది. వారికి సంబంధించిన సహాయ కార్యక్రమాలు చేపట్టే దానికి రిలీఫ్ కమీషనర్, ప్రిన్సిపల్ సెక్రటరీ గారికి తగు విధంగా ఆదేశాలు ఇవ్వడం జరిగింది. సభ్యులు రూ. 200 ప్రకటించారు అన్నారు. అది ఒక పోలనీ still we are thinking over - మాకు సానుభూతి ఉంది. ఏమి చేయాలో, మేము సానుభూతిగా పరిశీలిస్తామని మనవి చేస్తున్నాను.

శ్రీ ఎమ్. నరసింహులు:- అధ్యక్షా....

మిష్టర్ స్పీకర్:- మీరు దయచేసి కూర్చోండి. పాజిటివ్ రెస్పాన్స్ ఇచ్చారు.

శ్రీ ఎమ్. నరసింహులు:- అధ్యక్షా,.....

మిష్టర్ స్పీకర్:- నరసింహులుగారు, మీరు దయచేసి కూర్చోండి. మీరు కొత్త సాంప్రదాయాలు సృష్టించకండి.

శ్రీ ఎమ్. నరసింహులు:- వెయ్యి రూపాయలు పెట్టుబడే అవుతుంది.

మిష్టర్ స్పీకర్:- అరగంటే జీరో అవర్. మినిష్టర్ గారి దృష్టికి తెచ్చారు. He has noted the points. Please don't create new tradition. In Zero Hour, one mention and one reply. You have brought sufficiently to the notice of the Minister.

Mr. Speaker:- Now, Mr. Raghumareddy.....

శ్రీ ఎమ్. నరసింహులు:- .....

శ్రీ ఎమ్. రఘుమారెడ్డి:- అధ్యక్షా, నాగార్జునసాగర్ ఎడమకాలువ క్రింద దాదాపు కొన్ని వేల ఎకరాలలో వేరుసెనగ పంట ఉంది. ఇంకొక పది రోజుల......

శ్రీ ఎమ్. నరసింహులు:- అధ్యక్షా, వెయ్యి రూపాయలు.......

Mr. Speaker:- There is no occasion now. You give a separate notice and I will consider. I am not prepared to accept any new tradition. It will not go on record. You are (Mr.M. Narasimhulu) interrupting the proceedings. You please resume your seat. I am not allowing you. There is no traidition to put supplementary in the Zero Hour. In Zero Hour, one mention and one anser please. It has come.

(Interruptions)

I will not allow. You please resume your seat. It will not go on record. You have already mentioned and the Minister has replied.

(Interruptions)

(శ్రీ ఎమ్. నరసింహులు ఇంకా నిల్చుని మాట్లాడుతూనే ఉన్నారు)

Mr. Speaker:- This is not the way Mr. Narasimhulu. There are Rules. There are Regulations. Accordingly you can bring it to the notice. I will not allow. As far as the convention is concerned......

(శ్రీ ఎమ్. నరసింహులు ఇంకా నిల్చుని మాట్లాడుతూనే ఉన్నారు)

I am trying to bring you into a proper line. It will not go on record.

(శ్రీ ఎమ్. నరసింహులు ఇంకా నిల్చుని మాట్లాడుతూనే ఉన్నారు)

I don't want to create a new convention. Mr. Raghuma Reddy garu.

(శ్రీ ఎమ్. నరసింహులు ఇంకా నిల్చుని మాట్లాడుతూనే ఉన్నారు)

one mention and one answer.

(శ్రీ ఎమ్. నరసింహులు ఇంకా అలాగే నిల్చుని మాట్లాడారు)

I am withdrawing all the mikes. No mike to anybody. Nothing will go on record. You are (Mr. M. Narasimhulu) wasting the time of the Assembly. Don't force me Mr. Narasimhulu to take action on you.

(Interruptions)

(Sri M. Narasimhulu continued speaking in spite of the appeal from the Chair for resuming the seat)

(No mike was given)

You behave properly. Please resume your seat. I ask his Party Leader to convince him to sit down.

(Inspite of that the Hon'ble Member did not resume his seat but went on speaking even without mike)

I ask the P.D.F., Leader to ask him to resume please. Absolutely it is not allowed and I will name you and I am going to take action against you.

(Interruptions)

I am naming you (Mr. Narasimhulu) - you please leave the House.

Mr. Speaker:- Please leave this House.... Please leave the House.

(ఈ సందర్భంలో శ్రీ కె. విద్యాధరరావుగారు మాట్లాడబోయారు)

మిస్టర్ స్పీకర్:- శ్రీ కె. విద్యాధరరావును ఉద్దేశించి : మీరు మధ్యలో ఇంటరప్ట్ కానవసరంలేదు. Nothing can be answered. I have not permitted you. Firstly, you leave the House. I have asked you to leave the House.

(Even at this juncture, Shri M. Narasimhulu went on speaking though mike was not given)

I am expelling you for one week. You have disobeyed me. (the Chair) Please no interpretation. No interruption.

(శ్రీ యం. నరసింహులుగారు మాట్లాడుతూనే వున్నారు)

I am asking you to leave this House. I have already asked you. Kindly leave this House. I am directing you to leave the House unless you regret the way, in which you have behaved. మీరు పశ్చాత్తాపం వ్యక్తపరిస్తే తప్ప ఈ సభ నుంచి పోవలసిందే. మీరు మాట్లాడడం మానుకోవడంలేదు కదా! మీరు ఏ విధంగా ప్రవర్తించారు సభలో? మీ సమస్య తీవ్రతతో నాకు సంబంధంలేదు, ప్రొసీజరుకు సంబంధం. మీరు పశ్చాత్తాపం వెలిబుచ్చితే తప్ప సభలో వుండే వీలులేదు. లేచి పశ్చాత్తాపం చేపితే రికన్సిడర్ చేస్తాను.

శ్రీ కె. విద్యాధరరావు:- తమరు ఆవేశపడితే ..... నా మనవి ఏమంటే.

Mr. Speaker:- Now, I am expelling Mr. M. Narasimhulu for one week not to participate in this House. Mr. K. Vidyadhara Rao, I also take very strong objection for your first sentence. ఇంతేకంటే సహనం, ఓపికా మీలో ఎవరికీ వుంటుంది అనుకోవడంలేదు. ఒక మెంబర్‌ను మాట్లాడడం ఆపండి అని మైక్ కట్ చేసినా అట్లాగే మాట్లాడుతూవుంటే ఈ సభ జరగదు. ముఖ్యమైన డిమాండ్స్ వున్నాయి. నిన్న డిస్కస్ చేయలేదు. ఈ రోజు జరగాలి. చైర్ ఆగమన్నప్పుడు ఆగాలి. జీరో అవర్‌లో సప్లిమెంటరీస్ వేసే సాంప్రదాయాన్ని సృష్టించ దలచుకోలేదు.

(Sri M. Narasimhulu was still on his legs and speaking something without mike)

మనకు జీరో అవర్‌లేదు. కానీ ఒప్పందం ప్రకారం ఒక మెన్షన్, ఒక రిప్లయి అనుకొన్నాం. దానికి భిన్నంగా చైర్‌ను బెదరిస్తూ డిస్‌ఒబే చేస్తే క్రమశిక్షణ చర్య లేకుండా హౌస్‌ను నడపడానికి వీలులేదు. నేను హౌస్ నుంచి వెళ్లిపొమ్మంటే వెళ్లడానికి సిద్ధంగా లేరు. పోనీ పశ్చాత్తాపం వెలిబుచ్చమన్నా అందుకు సిద్ధంగా లేరు. Mr. Narasimhulu you have no right to be present in this House. About him, nothing to mention for which I have already passed orders.

శ్రీ కె. విద్యాధర్‌రావు:- దయచేసి తమ ఆర్డర్‌ను రీకన్సిడర్ చేయమని రిక్వెస్టు చేస్తున్నాను. రైతు పక్షపాతంలో వారు సభలో వెలిబుచ్చారు.

Mr. Speaker:- Under what system? Under what convention and under what Rule? Is there any supplementary allowed in this way? ఊరుకొనేది లేదు – Unless he expresses regrets.

శ్రీ కె. విద్యాధర్‌రావు:- వారు ఆవేశంతో, తొందరపాటుతో రైతుకు జరిగిన అన్యాయాన్ని ప్రభుత్వ దృష్టికి తేవాలని చెప్పారు. తమరు కాస్త శాంతించండి అని విజ్ఞప్తి చేస్తున్నాను. శాంతించి విత్‌డ్రా చేయాలని మనవి.

శ్రీ యం. నరసింహులు:- అధ్యక్షా, తమరు కూడా బాగా తెలిసిన వారు. ఉన్న విషయాన్ని సభాదృష్టికి తేవాలని ఆవేదనతో మాట్లాడుతున్నాను. వేరే కాదు. నేను మీ మనసుకు ఏదైనా బాధ కలిగిస్తూ మాట్లాడితే – ఈ సభలో రైతుకు సంబంధించిన ఇష్యూ.

Mr. Speaker:- I accept only straight apology (Mr. Narasimhulu). The way in which you have behaved, hurt my feelings.

శ్రీ యం. నరసింహులు:- చైర్‌కు ఎగెనెస్ట్‌గా ఎప్పుడూ మాట్లాడే అవకాశం లేదు. ఏదైనా రైతు విషయంలో మాట్లాడితే తప్పు అయితే క్షమించమని కోరుతున్నాను.

Mr. Speaker:- No. I am not accepting his apologies. మీరు సభను పది నిమిషాలపాటు స్థంభింపజేశారు. చైర్ పర్మిషన్ లేకుండా మైక్ డిస్‌కనెక్ట్

చేసినా మాట్లాడారు. నా మనసును నొప్పించే సమస్యకాదు. సభను క్రమశిక్షణలో వుంచాలని చేసేది. మీరు పశ్చాత్తాపం వెలిబుచ్చండి, నేను కన్సిడర్ చేస్తాను.

(ఈ సందర్భంలో శ్రీ యం. రఘుమారెడ్డిగారు లేచినిలబడ్డారు)

Mr. Speaker:- Mr.M. Raghuma Reddy, I am sensible enough. No conditional apology. I will not accept it.

శ్రీ యం. నరసింహులు:- తప్పు అయింది, క్షమించమని కోరుతున్నా అధ్యక్షా.

Mr. Speaker:- Yes - Allright - I withdraw the order. Only one issue Mr. Raghumareddy.

శ్రీ యం. రఘుమారెడ్డి:- అధ్యక్షా, నాగార్జునసాగర్ ఎడమకాలువ క్రింద కొన్ని వేల ఎకరాలలో వేరుశనగ రెండవ పంట ఉంది. ఇప్పుడు హార్వెస్టింగ్ స్టేజ్‌లో ఉంది. ఇప్పుడు కంటిన్యూస్‌గా వారం, పది రోజులపాటు నీరు ఇస్తే ఆ పంటను హార్వెస్ట్ చేయడానికి అవకాశం వుంది, లేకపోతే పంట ఎండిపోయే ప్రమాదం వుంది కాబట్టి నాగార్జునసాగర్ ఎడమకాలువ క్రింద పది రోజులపాటు నీరు అందివ్వాలని మంత్రిగారిని కోరుతున్నాను. ఇక చేవెళ్లలో చెంగారెడ్డిగారు వచ్చినప్పుడు రైతులను చావబాదారని మాకు రిపోర్ట్స్ వచ్చాయి. అక్కడ ఇంద్రారెడ్డిగారిని కూడా పిలువలేదు. అక్కడికి చెంగారెడ్డిగారే వెళ్లారు కాబట్టి వారు సమాధానం చెప్పాలి.

శ్రీ ఆర్. చెంగారెడ్డి:- నీరు వదిలే విషయం పరిశీలన చేయబడుతుంది.

శ్రీ ఎన్.వి. కృష్ణయ్య (సిరిసిల్ల):- అధ్యక్షా, నేను ఏడవతేదీనాడు అంటే శని వారంనాడు చాలా తీవ్రమైన విషయాన్ని ఉన్నత విద్యాశాఖ మంత్రిగారి దృష్టికి తెచ్చాను. 41 బి.ఇడి. కళాశాలల్లో 38 బి.ఇడి. కళాశాలల్లో ఒక రకంగా, శ్రీ వేంకటేశ్వర యూనివర్సిటీలోని 3 బి.ఇడి. కళాశాలల్లో ఒక రకంగా పరీక్షా విధానాన్ని అనుసరిస్తు న్నందున విద్యార్థులకు ఒక ఎకడమిక్ ఇయర్ దెబ్బతింటున్నది. విద్యార్థులు 2వ తేదీనుంచి నిరాహార దీక్ష చేస్తున్నారు. కానీ ఇంతవరకూ ఈ విషయమై ఏ చర్యా తీసుకోలేదు. అందువల్ల అన్ని బి.ఇడి. కళాశాలల్లో మాదిరిగా ఆ బి.ఇడి. కళాశాలల్లో కూడా జూలై మాసం చివరినాటికే పరీక్షలు జరపాలని, డిసెంబరువరకు కోర్సును కొనసాగించకూడదని మనవిచేస్తున్నాను.

మిస్టర్ స్పీకర్:- ఆ మంత్రిగారు ఒక మీటింగ్‌కు పోవలసివుండింది. అందువల్ల వారి శాఖకు సంబంధించిన ప్రశ్నలు మొదటే తీసుకొని వారు వెళ్లడానికి పర్మిషన్ ఇచ్చాను. ఈ విషయం రేపు రెయిజ్ చేయండి, అవకాశం ఇస్తాను.

Smt. Mary Ravindranath:- Sir, some of the employees of Warner Hindustan Ltd., are under hunger strike and this is the 28th day of the hunger strike, on account of retrenchment of some of the employees. I would like to know - if this is brought to the notice of the Minister for Labour and Employment.

కార్మిక, ఉపాధిశాఖా మంత్రి (శ్రీ చిత్తరంజన్‌దాస్):- అధ్యక్షా, ఈ సమస్య గురించి చాలా రోజులుగా చర్చించడం జరిగింది. ఈరోజు కమీషనర్‌గారి దగ్గర మీటింగ్ జరిగింది. మేనేజ్‌మెంట్ అండ్ లేబర్ యూనియన్లవారిని ఇమిడియట్‌గా పిలిచి దీని గురించి మాట్లాడతాను.

శ్రీ బి. వెంకటేశ్వరరావు:- అధ్యక్షా, తమకు నా సబ్మిషన్ ఏమిటంటే మొన్న హౌస్ ఎడ్జర్న్ అయినప్పుడు ఒక రూపంతో ఎడ్జర్న్ అయింది. వారు ఎల్లో జర్నలిజం అని పత్రికలను బెదిరించారని మేము అన్నాము. దానిని మీరు పరిశీలిస్తామన్నారు. నా రిక్వెస్టు ఏమిటంటే తమరే పరిశీలించి రూలింగ్ ఇవ్వాలి. సభ సవ్యంగా నడవాలి.

Mr. Speaker:- I will go through the tape. I have already got the typed matter. If there is any issue, I will consider - Otherwise not. Now let us go to matter under rule 304.

**రూలు-304 క్రింద సభ దృష్టికి తీసుకువచ్చిన విషయము:**

**రంగారెడ్డి జిల్లా ఇబ్రహింపట్నం శాసనసభ్యుడు శ్రీ కె. రాములుపై జరిగిన దాడి గురించి**

మిస్టర్ స్పీకర్:- ఒక సజెషన్ - మినిస్టరుగారు స్టేట్‌మెంటు ఇస్తారు. తరువాత సభ్యులు వివరాలు అడుగుతారు. అది బెటర్ ఏమో .... టైమ్ సేవ్ చేయండి.......... కో-ఆపరేట్ చేయండి......

శ్రీ ఎన్. రాఘవరెడ్డి:- ఒక పద్ధతి పోతుంది. మీరు మార్చినవారు అవుతారు...

మిస్టర్ స్పీకర్:- మీరు ఒప్పుకుంటే అట్లా, ఒప్పుకోకుంటే ఇట్లా? ... ఆల్‌రైట్ - వెంకటేశ్వరరావుగారు మీరు మాట్లాడండి?.....

శ్రీ బి. వెంకటేశ్వరరావు:- అధ్యక్షా, 18వ తేదీన రంగారెడ్డి జిల్లా, మేడెపల్లి గ్రామంలో వ్యక్తిగత కక్షలతో ఒక హత్య జరిగింది. దానిని మా పార్టీ చాలా స్పష్టంగా ఖండించింది. నిందితులపై చర్య తీసుకోవడానికి మీకు అభ్యంతరం లేదు. అక్కడ దీన్ని ఆధారంగా చేసుకుని కాంగ్రెసు ముసుగుతో ఆ ఊరిలో ఉన్నటువంటి వారిని వెళ్లగొట్టి, వారి అంగేలు తగులపెట్టి, చాలా హెరాస్‌మెంటు జరుగుతున్న సందర్భంలో ఆ నియోజక వర్గ సభ్యులైన శ్రీరాములుగారు, ప్రతిపక్షనాయకులు, డెప్యూటీ లీడర్ (తెలుగుదేశం పార్టీ) శ్రీ ఎం. రఘుమారెడ్డిగారు మరియు సి.పి.ఐ. తరఫున శ్రీ కె. నారాయణ రావుగారు యీ శాసనసభలో సభ్యులు, మేము ఆ గ్రామాన్ని విజిట్ చేస్తామని ఎస్.పి.గారికి చెప్పారు. అక్కడ సర్కిల్ ఇన్‌స్పెక్టరుగారికి కూడా చెప్పారు. కానీ, దురదృష్టం ఏమిటంటే - ఏరకమైన చర్య తీసుకోకుండా ఉన్నారు. ఆ గ్రామానికి ముందుగా రాములుగారు వెళితే ఆయనపై అటాక్ చేయడానికి ప్రయత్నం చేశారు. అక్కడ జిల్లాపార్టీ కార్యదర్శి అయిన శ్రీ జంగారెడ్డిగారి గన్‌మన్‌ను కొట్టారు. ప్రభుత్వ డ్రైవరును కొట్టారు. ఇది అంతా జరిగితే మంత్రిగారి సమాధానంలో చూస్తే అక్కడ

ఉన్నటువంటి కాంగ్రెసు నాయకుడు గైడ్‌చేసి వ్రాయించినట్లుగా ఉన్నది. అది ఆన్సర్‌గా లేదని మనవి చేస్తున్నాను. ఈనాటికి ఆ గ్రామంలో హైరాస్‌మెంటు జరుగుతున్నది. అక్కడ ఏదో 50 మంది ఇతరులు వచ్చారని, ఇతర గ్రామాల నుంచి వచ్చారని, అడగడానికి పోయారని, శాసనసభ్యుడు నిరాకరించారని, యీ రకంగా పరిస్థితి విషమిస్తే పోలీసు కాల్పులదాకా పోయిందని మంత్రిగారు ఇచ్చిన సమాధానంలో చెప్పారు. వాస్తవంకాదు. 5, 6 రోజుల ముందుగా చెప్పడం జరిగింది. అక్కడ హైరాస్‌మెంటు ఆపుచేయాలని, ప్రజలను పలుకరించి తెలుసుకోవడానికి పోతున్నామని చెప్పి, ఎస్.పి.గారికి చెప్పినా, తగిన రక్షణ తీసుకోకుండా ఎస్.ఐ.గారిని, పోలీసును పంపించి వారిపై దాడిచేశారు. వారిని, గౌరవంగా ఎం.ఎల్.ఏ.గారికి సమాధానం చెప్పనీయకుండా, తనంతట తాను వెళ్లి పోదలచినట్లు చెప్పినా 50 మంది ఇతర గ్రామాల నుంచి వచ్చారని చెప్పడం వాస్తవం కాదు. దీని మీద స్పష్టంగా చెప్పాలి. లా అండ్ ఆర్డర్‌లేదు అక్కడ. సర్పంచ్ ఊరిలో ఉండగా, సర్పంచ్ అరెస్టు అయి ఉండగా, ఉప సర్పంచ్ లేడని చెప్పి ఒక ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్‌ను ఆధారం చేసుకుని, బెదిరించి వేరే పంచాయతి సభ్యునికి అధికారం అప్పగించే పరిస్థితికి వచ్చింది. అందుకని నేను తమరితో కోరేది ఏమిటంటే – హైరాస్‌మెంటు ఆపు చేయాలి. ముందుగా ఇంటిమేషన్ ఇచ్చినప్పటికీ కూడా సరైన చర్యలు తీసుకోలేనటువంటి ఆఫీసర్‌పై చర్య తీసుకోవాలని తమద్వారా మంత్రిగారిని కోరుతున్నాను.

శ్రీ సిహెచ్. విఠల్‌రెడ్డి:– అధ్యక్షా, హోం మంత్రిగారి స్టేట్‌మెంటులో 2, 3 విషయాలను మభ్యపెట్టడం జరిగింది. వారి స్టేటుమెంటును ఆధారం చేసుకుని, రెండు విషయాలు మీ దృష్టికి తెస్తున్నాను. రంగారెడ్డి అనే సర్పంచ్‌గారి ఇంటికి శాసనసభ్యులు వెళ్లారు. అక్కడ ఉన్నవారు బయట గుంపుగా బయలుదేరి మీరు బయటకు రమ్మని అరవడం, దాడి చేయడానికి పూనుకోవడం ఇది చట్టవ్యతిరేక కార్యక్రమం అయిందా కాదాయని జవాబు చెప్పవలసి ఉంటుంది. కాబట్టి, అసలు ఆయనను, శాసనసభ్యుణ్ణి హత్య చేయడానికి పూనుకున్నారని, లేకుంటే దాడి చేయడానికి పూనుకున్నారని స్పష్టంగా వారి స్టేటుమెంటునుబట్టి తెలుస్తున్నది. ఎంతో ఉద్రేకంతో ఉన్నటువంటి గుంపు అని మీరు అర్థం చేసుకోవలసిన అవసరం ఉన్నది. పోలీసు, ఎస్.ఐ.ని, కానిస్టేబుల్‌ని గాయపరచ డానికి దిగారు. కాబట్టి, శాసనసభ్యునికి రక్షణ ఏమి ఉన్నది? శాసన సభ్యుడు ఏదో విధంగా తప్పించుకుని పారిపోయే పరిస్థితి వచ్చింది. కాబట్టి, అర్థం చేసుకోవలసింది ఏమిటంటే, ఇది ఒకవిధంగా ప్లాను ప్రకారంగా శాసనసభ్యుణ్ణి హత్య చేయాలనే గుంపు బయలుదేరింది. ఆ గుంపు ఎస్.ఐ. మీద హెడ్ కానిస్టేబుల్‌మీద దాడిచేశారు. వారు అనివార్య పరిస్థితులలో గాలిలో కాల్పులు పేల్చవలసి వచ్చింది. ఈ పరిస్థితులను కల్పించడానికి కాంగ్రెసు యొక్క ముసుగుతో చెలామణీ అయినగూండాలు ఈనాడు గ్రామీణ ప్రాంతంలో దాడి చేస్తున్నారు. దీని విషయంలో ఖచ్చితంగా చర్యలు తీసుకొనవలసిన అవసరం ఉన్నది. ఎస్.ఐ., కానిస్టేబుల్‌పైన దాడి చేసిన సెక్షన్స్ పెట్టారు. ప్లాను ప్రకారం హత్యచేసే సెక్షన్స్, ఎం.ఎల్.ఏ.గారిపై దాడిచేసే సెక్షన్స్ ఏమీ పెట్టలేదు. కాబట్టి, పక్షపాతంతో హోం మినిష్టరుగారి స్టేటుమెంటు ఉన్నది. తిరిగి పునరాలోచించి ఖచ్చితమైన చర్యలు తీసుకుని నిందితులను అరెస్టు చేయాలని కోరుతున్నాను.

శ్రీ ఎం రఘుమారెడ్డి:- అధ్యక్షా, ఆ గ్రామానికి, ఆ రోజు అఖిలపక్ష కమిటీ తరఫున నేను, నారాయణరావు, స్థానిక శాసనసభ్యులు, కొంతమంది సి.పి.యం. కార్యకర్తలు వెళ్ళాలనే ఒక నిర్ణయం తీసుకున్న మాటవాస్తవమే. కానీ, మీసాల టిక్కుపతికి 12 గం.ల టైమ్ ఇచ్చి, 4 గంటలకు అక్కడ, యాచారం పోలీసు స్టేషన్‌కు చేరాము. నేను పోలీసు స్టేషన్‌లో డి.ఎస్.పి., సి.ఐ.తో డిస్కషన్ చేశాను; స్థానికంగా ఎస్.ఐ. చెప్పిన మాటలకు విరుద్ధంగా మంత్రిగారి స్టేటుమెంటు ఉంది. ఈ విషయాలు మంత్రిగారు చెప్పిన సమాధానంలో లేదు. మంత్రిగారు కొంచెం నిజాయితీగా, నిజంగా స్టేటుమెంటు ఇస్తే చాలా సంతోషించేవాణ్ణి. జరిగిని విషయం ఏమిటంటే - ఇదివరకు నేను పార్లమెంటు మెంబరుగా ఉన్నప్పుడు యీ గ్రామం నా కాన్‌స్టిట్యూయేన్సీలో ఉన్నది. ఇప్పుడు కాంగ్రెసులో ఉన్నావారు అంతా నాతో తెలుగుదేశంలో ఉన్నవారే. ఆ ఊరిలో రెండు గ్రూపులకు వైషమ్యాలు ఉన్నాయి. 4,5 సంవత్సరాల చరిత్ర చెప్పుతున్నాను. కానీ, అప్పుడు, మేము రెండు గ్రూపులను కలుపుకొని కొట్లాటలు లేకుండా చూడడం జరిగింది. ఆ గ్రామానికి మేము పోయిననాడు కూడా చచ్చిపోయిన దశరథరెడ్డి భార్యా పిల్లలను పరామర్శించడం జరిగింది. తరువాత ఏమి జరిగిందో వాస్తవాలను తెలుసుకోవడానికి ఆ ఉద్దేశ్యంతోటే ఆ రోజు పోవాలని నిర్ణయించడం జరిగింది. ఈ విషయాన్ని ముందు యాచారం గ్రామస్థులైన ముషీరాబాదు శాసనసభ్యులు కూడా చెప్పారు. అక్కడి విషయాలు నాకు సంబంధించినవి, కావున రాములుగారు, మేము వాస్తవాన్ని తెలుసుకోవాలనే ఉద్దేశ్యంతో కొంతమంది కలిసిపోయాము. సర్పంచ్‌గారిని కూడా ఎక్యూజ్డ్ క్రింద అరెస్టు చేశారు. కాబట్టి ఆయన ఇంట్లో కూర్చున్న విషయం వాస్తవం. ఆయనను ఇంట్లోనే కాల్చి చంపాలనే ఉద్దేశ్యంతో మొత్తం ఊరికి ఊరు తాగి, కదిలి, గొడ్డళ్ళతో, మారణాయుధాలతో వచ్చి ఇంటి చుట్టుముట్టారు. పోలీసులు ఏమి చర్య తీసుకోలేదు. కాని, ఒకటి, స్థానిక ఎస్.ఐ. ఉండగా, మంచాల ఎస్.ఐ.ని పంపించారు. సర్కిల్ ఇన్‌స్పెక్టర్‌కు వస్తున్నామని ముందే చెప్పాము. ఎస్.పి. గారికి కూడా చెప్పాము. మేము ఇంతమంది ప్రతిపక్ష నాయకులు పోతున్నాము, పార్టీకి సంబంధించినవారము పోతున్నాము, మిగతా పార్టీవారు కూడా వస్తున్నారు, సరైన రక్షణ కల్పించాలని చెప్పాము. ఒక శాసనసభ్యుడి ఇంటి చుట్టూ గుమిగూడిన జనాన్ని చెదరకొట్టలేదు. పరిస్థితి విషమిస్తే, మంచాల ఎస్.ఐ.గారు రిస్కు తీసుకుని తన మీద గుండ్లు పడ్డా లెక్క చేయలేదు. వారు బయటకు రావడానికి నిరాకరించి తనంతట తాను ఊరు విడిచి పోతున్న సందర్భంలో రోడ్డుపైన వున్న జనం రాళ్ళు రువ్వారు అని చెప్పడం, ఇది చాలా తప్పు. ఇక్కడ వుంటే ప్రాణానికి రక్షణ కల్పించే పరిస్థితిలేదు. మీరు రండి అని పోలీసులు వలయంగా నిలబడి, దెబ్బలు పోలీసులు తిని, పోలీసు జీపులో తీసుకొని వచ్చారు. ఆ జీపు డ్రైవరు కూడా నాకు కలిశారు. ఆ జీపును నానా విధాలుగా ధ్వంసం చేసిన పరిస్థితి ఏర్పడింది. ఊరి జనం రెచ్చిపోయి, గుమికూడి ఎం.ఎల్.ఏ.ను మర్డర్ చేయడానికి వచ్చారు. నేను ఈ స్టేట్‌మెంటుతో ఏకీభవించడం లేదు. వాస్తవంగా జరిగింది ఏమిటో విచారించి కల్‌ప్రిట్స్ మీద యాక్షన్ తీసుకోవలసిందిగా కోరుతున్నాను. ఎం.ఎల్.ఏ. ప్రాణ రక్షణ ఈ విధంగా వుంటే బాగుండదు. పోలీసులు ప్రతిపక్షనాయకులకు రక్షణ

కల్పించలేకపోవడం, ఈ జరిగిన సంఘటన విషయం వారు నా ముందు ఒప్పుకున్నారు. ఎం.ఎల్.ఏ.కు సరిఅయిన రీతిలో రక్షణ యివ్వవలసిందిగా ఈ సందర్భంగా నేను ప్రభుత్వాన్ని కోరుతున్నాను.

శ్రీ కె. రాములు (ఇబ్రహీంపట్నం):– అధ్యక్షా, మార్చి 24వ తారీకునాడు మేడిపల్లి గ్రామంలో జరిగిన దాడిగురించి ప్రభుత్వం తరఫునుంచి ఏదైతే నెగిటివ్ ఆన్సర్ వచ్చిందో, అది చాలా విచారకరమైనదిగా మీ ద్వారా ప్రకటిస్తున్నాను. ఇప్పుడు గౌరవ సభ్యులు రఘుమారెడ్డిగారు చెప్పినట్లుగా మొట్టమొదట ఆ గ్రామ సర్పంచ్‌గారి ఇంట్లో మేము ప్రవేశించడం జరిగింది. ప్రవేశించిన 5 నిముషాలలోనే గుంపు మొత్తం ఆ ఇంటిని చుట్టుముట్టడం జరిగింది. ఇంటిని చుట్టుముట్టి, సారాయి త్రాగి నానా బూతులూ మాట్లాడుకుంటూ గొడవ చేయడం జరిగింది. అధ్యక్షా అక్కడ కాంగ్రెస్ వారి ముసుగు వేసుకున్న కొంతమంది గూండాలు తప్పనిసరిగా అదే రోజున శాసనసభ్యుని హత్య చేయాలనే వార్తను టెలిఫోన్ ద్వారా అందుకోవడం జరిగింది. అది వాస్తవం అవునా, కాదా అని హోం శాఖామంత్రిగారిని మీ ద్వారా అడుగుతున్నాను. ఒక వెయ్యి ప్యాకెట్ల సారాయినే అక్కడ సరఫరా చేయడం జరిగింది. ఇదంతా ఏ మూడు, నాలుగు రోజుల నుండో గూడుపుఠాణీ చేసి నన్ను హత్య చేయడానికి చేసిన ప్లానే అనేది మీ ద్వారా ప్రభుత్వమునకు తెలియ జేస్తున్నాను. అంతే కాకుండా ఆన్సరులో కూడా, ఒకరో యిద్దరో కూర్చొని వ్రాసిన ఆన్సరే తప్ప, హోంశాఖ నిజం నిర్ధారణచేసి, పరిశీలన జరిపి యిచ్చిన ఆన్సర్ కాదు. వాస్తవంగా ఈ యొక్క 307 సెక్షన్ వుద్దేశం ఏమిటి? ఎందుకు పెట్టవలసి వచ్చింది? ప్రభుత్వ జీప్‌ను ధ్వంసం చేసింది వాస్తవం కాదా? ప్రభుత్వ జీపు డ్రైవరును కొట్టింది వాస్తవం కాదా? ఉదాహరణకు అక్కడ పోలీసులు, వారికి చేతకాని పరిస్థితిలో సర్పంచ్ ఇంటి లోపలికి వచ్చిన తరువాత ఇక మిమ్మల్ని రక్షించలేము. పూర్తిగా టెన్షన్ ఏర్పడింది. మీరు ఊరి నుండి బయటకు వెళ్ళిపోవాలని వారు విజ్ఞప్తి చేయడం జరిగింది. అంతకుముందు యస్.ఐ., లోకల్ సి.ఐ.కి రెండుసార్లు ఫోన్ చేసినా జవాబు రాలేదు. దగ్గరలో పోలీసు స్టేషనుకు ఫోను చేసినా సమాధానం రాలేదు. అక్కడ స్థానికంగా ఇన్‌ఛార్జ్‌గావున్న యస్.ఐ. మా దగ్గరకు వచ్చి నాలుగుసార్లు విజ్ఞప్తి చేశారు. 'మీరు ఇక్కడ నుండి వెళ్ళిపోతే తప్ప మీకు రక్షణలేదు. దయచేసి వెళ్ళిపోండి' అని చెప్పిన సందర్భంలో 'పోలీసు వ్యాను ఇంటి ముందుకు వస్తే తప్ప బయటకు వెళ్ళలేము' అని మేము చెప్పాము. ఆ సందర్భంలో పోలీసు వ్యాను తెచ్చారు. ఆ పోలీసు వ్యానును అడ్డగించారు. అడ్డగించిన సందర్భంలో, వారిని దూరంచేసి మమ్మల్ని పోలీసు వ్యానులో ఎక్కించే సందర్భంలో, లాఠీలు, గొడ్డళ్ళు, రాళ్ళతో మా మీద దాడి చేశారు. ఆ సందర్భంలో ఐదుమంది పోలీసువారు గాయపడ్డారు. పోలీసువారు ఊరి బయటకు వెళ్ళే సందర్భంలో యస్.ఐ.గారిని కొంతమంది చుట్టుముట్టి, గొడ్డళ్ళతో చుట్టుముట్టి, ఆయన్ని హత్య చేయడానికి ప్రయత్నం చేశారు. ఆ సందర్భంలో 14 రౌండ్లు కాల్పులు జరిపారు. యస్.ఐ. గారికే అటువంటి దుర్భర పరిస్థితి ఏర్పడిందంటే, గ్రామంలో, కాంగ్రెస్ ముసుగు వేసుకున్న గూండాల అరాచకం ఎటువంటిదో, దాన్ని సమర్థించడానికి

ప్రభుత్వ హోంశాఖ ఎటువంటి ఆన్సర్ యిచ్చిందో గమనించవలసిందిగా కోరుతున్నాను. శాసనసభ్యునిగా వున్న నాకు రక్షణ లేకపోతే, యిక నేను కొనసాగేది ఎట్లా? ఈ విషయం తెలుపవలసిందిగా మీ ద్వారా ప్రభుత్వాన్ని అడుగుతున్నాను. అదే సందర్భంగా సి.పి.ఐ.(యం) కార్యదర్శి అయిన జంగారెడ్డి, రంగారెడ్డి గార్లను హత్య చేయడానికి ఈనాటికే సిద్ధపడుతున్నారు కాంగ్రెస్ ముసుగువేసుకున్న గూండాలు దయచేసి.....

మిస్టర్ స్పీకర్:– మీకు బాధ కలిగింది, వ్యక్తం చేసేందుకు అవకాశం యిచ్చాను. సమయాన్ని ఒకరిని ఒకరు దూషించుకునేందుకు వాడుకుంటే నాకు యిబ్బంది అవుతుంది; హౌస్‌ను కంట్రోల్ చేయడం, దూషణ కాకుండా, వాస్తవాలు చెప్పండి. మీరు మీకు కలిగిన బాధ చెప్పారు. కంప్లీట్ చేయండి. ప్రొవోక్ చేయకండి.

శ్రీ కె. రాములు:– మా కాన్‌స్టిట్యుయెన్సీలో నేను కాంగ్రెస్ వారి ఎడల ఏవిధంగా వుంటానో కొంతమంది కాంగ్రెస్ వారికి తెలుసు. రెచ్చగొట్టాలనేది నా యొక్క ఉద్దేశం కాదు. ఇప్పుడు గౌరవసభ్యుడు రఘుమారెడ్డి చెప్పినట్లుగా కొంతమంది తెలుగుదేశం సభ్యులే ఈనాడు కాంగ్రెస్ ముసుగు వేసుకొని అరాచకాలను సృష్టిస్తున్నారని ప్రభుత్వం వారికి చెబుతున్నాము. అంతే కాకుండా మాచారం మండలంలో తప్పకుండా చర్య తీసుకోవలసిందిగా కోరుతున్నాను.

మిస్టర్ స్పీకర్:– ప్రభుత్వ కేసుతో మీరు తృప్తి పడ్డారా?

శ్రీ కె. రాములు:– ఎంత మందిని అరెస్టు చేశారు? 33 మంది నిందితులలో కేవలం 9 మందిని మాత్రమే అరెస్టు చేశారు. నలుగురికి బెయిలు యిచ్చారు. మిగతా వారిని ఎందుకు అరెస్టు చేయలేదు? కారణం ఏమిటి? అక్కడ లోకల్ పోలీసు స్టేషను ముందే వారు తిరిగినప్పటికీ, వారిని అరెస్టు చేయడం లేదు ఎందుకు వివక్షత, పక్షపాతం చూపిస్తున్నారు? దయచేసి యిప్పటికైనా మాచారం మండలంలో శాంతిభద్రతలను కొనసాగించే ప్రయత్నం చేస్తారా? కాంగ్రెస్ కార్యకర్తల ముసుగు వేసుకున్న వారికే లా అండ్ ఆర్డర్ అప్పగించారు.

శ్రీ డి.కె. సమరసింహారెడ్డి:– అధ్యక్షా, గౌరవసభ్యులు చెప్పిందంతా కూడా జాగ్రత్తగా నేను విన్నాను. ఒక్క విషయం మటుకు గౌరవసభ్యులతో సవినయంగా మనవి చేస్తాను. ఎట్టి పరిస్థితిలోను ఎవరినీ సమర్థించడం గానీ, వెనుకేసుకు రావడం గానీ జరుగదని నేను గౌరవసభ్యులతో మనవి చేస్తున్నాను. ఉన్న వాస్తవాలను వాస్తవాలుగానే మనవి చేస్తాను తప్ప ఎవరినీ యిక్కడ సమర్థించడానికి అవసరం ఏమీ లేదని ఈ సందర్భంగా మనవి చేస్తున్నాను. నేను ఏదయితే వివరణ సభ ముందు వుంచానో దాన్ని కొందరు సభ్యులే చదివి వుండవచ్చు. మిగతా సభ్యులకు వారి కన్వీనియెన్సు కొరకు ఒక్క నిముషం లోపల చదివి వినిపించుతాను. అధ్యక్షా, 24–3–90 తేదీన సుమారు 12 గంటలప్పుడు ఆరుట్ల గ్రామం సర్పంచ్ జంగారెడ్డి, జిల్లా కమిటీ సభ్యుడు రామకృష్ణా రెడ్డి, జాపల్ సర్పంచ్ కె. కోటప్ప, డి.సి.ఎమ్. పి. మధుసూధన్, ఆదయ్య,

సి·పి·ఎమ్· నాయకులు కె·యాదగిరి, పెంటయ్యలతోపాటు శాసనసభ్యులు శ్రీ కె·రాములు మేడ్‌పల్లి గ్రామానికి ఎ·పి·హెచ్·3639 నెంబరుగల ప్రభుత్వజీపులో వచ్చి, ఐ·పి·సి·302, 201 సెక్షను క్రింద నేరం నెంబరు 12/90ల హత్యకేసుల నిందితుడైన కె· రంగారెడ్డి అనే సర్పంచ్ ఇంటిలో మకాంచేశారు· ఈ హత్య కేసులో రాజకీయ వైషమ్యాల కారణంగా మేడ్‌పల్లి గ్రామంలో 18-2-90 తేదీన సి·పి·ఐ·(ఎమ్) వర్కర్లు దశరథరెడ్డి అనే మరుక్కైన కాంగ్రెస్(ఐ) వర్కరును హత్య చేశారు· రాజకీయ వైషమ్యాలు వున్న వివిధ గ్రామాలు అంటే ఆరుట్ల, జాపల్, మొండిగోవ్రల్లి, నానక్‌నగర్, మాచారమ్ మున్నగు గ్రామాల నుండి శాసనసభ్యుడు, సి·పి·ఐ·(ఎమ్) నాయకులు మరో 50 మంది సి·పి·ఐ·(ఎమ్) వర్కర్లు స్కైకిళ్లపై వచ్చి రంగారెడ్డి ఇంటివద్ద చేరారు· మేడ్‌పల్లి గ్రామస్థులు శాసనసభ్యుడు, తదితరులు గుమిగూడడంపట్ల అనుమానంలో రంగారెడ్డి ఇంటివద్ద గుమ్మికూడి శాసనసభ్యుడిని ఇంటి నుండి బయటకు వచ్చి తాము చెప్పే విషయాన్ని వినవలసిందిగా కోరారు· అయితే, శాసనసభ్యుడు అందుకు తిరస్కరించారు· చివరికి తనంతట తానుగా ఆయన మేడ్‌పల్లి గ్రామాన్ని విడిచి వెళ్ళబోతుండగా రెచ్చిపోయిన గుంపు, రాళ్ళు విసరటం ప్రారంభించారు· అయితే శాసనసభ్యుడు సురక్షితంగా వుండి, గాయాలు ఏవి లేకుండా మేడ్‌పల్లి గ్రామాన్ని విడిచివెళ్లారు· పోలీసులు కూడ గాలిలోకి కాల్పులు జరిపి అదుపు తప్పిన గుంపును చెదరగొట్టారు· ఒకర్ని ఒకరు తోచుకోవడంలోను, విపరీతమైన గందరగోళంలోను సి·పి·ఐ·(ఎమ్) వర్కర్లయిన ఎం· జంగయ్య, ఎ·యాదయ్యలు స్వల్పంగా గాయపడ్డారు· రాళ్ళు విసిరిన కారణంగా శాంతి భద్రతలను కాపాడటానికి విధినిర్వహణలో వున్న సబ్‌ఇన్‌స్పెక్టరు, పోలీసు కానిస్టేబిలు స్వల్పంగా గాయపడ్డారు· తగిలిన గాయాలు స్వల్పమైనవి అయినందున గాయపడిన వ్యక్తులకు బయటి రోగులుగా చికిత్స చేయడమైంది·

అయినప్పటికీ, ఈ సంఘటన విషయంలో న్యాయం చేకూర్చి, శాంతిభద్రతలను కట్టుదిట్టంగా కాపాడటానికై ఐ·పి·సి· 149తోపాటు 307, 147, 148, 324, 427 సెక్షన్ల క్రింద నేరం నెంబరు 23/90లోను, ఐ·పి·సి· 149తోపాటు 147, 148, 307, 324, 332, 427 సెక్షన్ల క్రింద కేసులను రిజిస్టరు చేయడమైంది· కె· ముత్యం రెడ్డి, మరో ఎనిమిది మంది నిందితులను 25-3-90 తేదీన అరెస్టుచేసి జుడిషియల్ కస్టడీకి పంపడమైంది· ఎట్టి అవాంఛనీయ సంఘటన జరగకుండా నివారించడానికై పోలీసు సబ్ ఇన్‌స్పెక్టరు ఛార్జి క్రింద సివిలు పోలీసులతోపాటు ఎ·పి·ఎస్·పి·కి చెందిన రెండు సెక్షన్లు మేడిపల్లి గ్రామంలో 24 గంటలూ గస్తీ తిరుగుతున్నారు· పరిస్థితి ఇప్పుడు అదుపులోవుంది· అధ్యక్షా, నేను గౌరవసభ్యులకు మనవి చేసేదేమంటే – I thought they would give a pat to the Police people because the Police have done a wonderful job while in protecting the Hon'ble Member and facilitating the Hon'ble Member to leave the village safely. Sir, I was expecting that they would definitely say a word of praise about the Police for the commendable job they have done in that village. ఏ పార్టీవారు,

ఎక్కడివారు, ఎవరు అనేది నిమిత్తం లేదు. లా అండ్ ఆర్డర్ విషయంలో ఖచ్చితంగా ఎట్లా వ్యవహరించాలో అట్లాగే వ్యవహరించడం జరిగింది. 14 రౌండ్సు గాలిలో కాల్పులు జరిపారన్నారు. నిజమే. ఖచ్చితంగా కాల్పవలసి వచ్చింది. కాల్చారు. We definitely appreciate what has been done by the Police in that village. It was done only in the best interest of the situation prevailing there. To maintain law and order and to see that the Hon'ble Member and others - though they belong to other parties - allowed to go from the village in a safe manner.... జరిగిన విషయాలు చెప్పాలంటే - It is only an appeal from my side to the Hon'ble Members. You agree that there was a murder in that village. Tempers were running high in the village. మర్డర్ జరిగింది. ఆ సందర్భంగా దశరథరెడ్డిని హత్య చేశారు. Factional tempers were running high in that village. ఆ సమయంలో, ఆ పరిస్థితులలో సంయమనం పాటించినా బాగుండేది. సరే, వెళ్ళారు. ఇటువంటి సమయంలో వెళ్ళినప్పుడు ఇటువంటి పరిస్థితులే వస్తాయి. Wisdom is better part of the valour. Probably, in his wisdom he thought that...

(Interruptions)

My interest is only maintenance of law and order. Come what may. టెంపర్స్ తగ్గాలని చూస్తాము. బహుశా వారు వెళ్ళడంవల్ల మంచిది కావచ్చని వెళ్ళి ఉండవచ్చును. అందరూ కలసి వెడదామని వెళ్ళి ఉండవచ్చును. రఘుమారెడ్డి గారికి అక్కడ భూమి, తోట ఉంది. ఆస్థి ఉంది. వారికిగల ఇంటెరెస్ట్ నాకు తెలుసు.

(ఇంటరప్షన్స్)

ఎవరి ఇంటెరెస్టుతోనూ నాకు సంబంధం లేదు. నా ఇంటెరెస్ట్ కేవలం లా అండ్ ఆర్డర్ మెయిన్‌టెయిన్ చేయడమే.

శ్రీ ఎం. రఘుమారెడ్డి:- అది నా పాత నియోజకవర్గము. అక్కడ నాకు భూమి, తోట లేదు. వేరే ఇంటెరెస్ట్ లేదు. ఆ ఊరిలో నాకేం లేదు.

శ్రీ డి.కె. సమరసింహారెడ్డి:- దేరీజ్ నథింగ్ రాంగ్. వారికుంటే నేను భాగం అడిగానా? My interest is only one thing and that is maintenance of law and order.

(ఇంటరప్షన్స్)

ఎవరికి ఏమి ఇంటెరెస్టు ఉందో, ఎవరికేం ఆస్తులున్నాయో అనేదాంతో నాకు నిమిత్తం లేదు. నా ఇంటెరెస్ట్ లా అండ్ ఆర్డర్ మెయిన్‌టెన్ చేయడం. అది మెయిన్‌టెన్ చేయడం

జరిగింది. నలుగురిని అరెస్టు చేశారన్నారు. మిగతా వారిని ఎందుకు చెయ్యలేదన్నారు. అది సత్యదూరం. 9 మందిని అరెస్టు చేశాము. 9 మందిని రిమాండులో పెట్టాము. 5 గురు జైలులో ఉన్నారు. I again say that my interest is onlymaintenance of law and order and that has been maintained there. They have not been let off on bail. ఎంత తీవ్రంగా ఏమేమి చర్యలు తీసుకోవాలో ఆ చర్యలు తీసుకుంటున్నాము. శాసనసభ్యులు వెడుతుంటే రక్షణ ఇవ్వలేదన్నారు. అది వాస్తవం కాదు. ఎ.పి.ఎస్.పి. 2 సెక్షన్స్‌ను 20 మంది కానిస్టేబుల్స్‌తో వ్యాన్ అక్కడ పెట్టి రక్షణ ఇచ్చాము. ఇంకా ఏమయినా చెబితే........ I do not want still to provoke. What all must be done has been done. With regard to maintenance of law and order we are firm in it. We will maintain. Come what may. We are going to stick by the word what we say.

శ్రీ ఎన్. రాఘవరెడ్డి:- మంత్రిగారు చాలా చాకచక్యంగా చెప్పారు. కేసులు రెండు రిజిస్టర్ చేశారు; శాసన సభ్యుడు సురక్షితంగా ఉన్నారు. ఒక్కదెబ్బ తగలేదు. గాయాలు లేకుండా మేడిపల్లి గ్రామాన్ని విడచి వెళ్లారు" అని అన్నారు. పోలీసులు గాలిలోకి కాల్పులు జరిపారన్నారు. ఇంత సురక్షితంగా ఉంటే పోలీసులకు ఏం పట్టిందని కాల్పులు జరిపారు. ఎంత జాగ్రత్తగా సమాధానం చెప్పారో చూడండి. ఇది ఎట్లా ఉంది. వీరట నిందితుడయిన రంగారెడ్డి ఇంట్లో కూర్చున్నందుకు ఊరిలో వారికి కోపం వచ్చిందట. దశరథరెడ్డి అనే కాంగ్రెస్ కార్యకర్తను చంపడం నిజమే. దానిపై సి.పి.ఎం. పార్టీ ప్రకటన ఇచ్చి, అరెస్టు చేయండి, మాకు సంబంధం లేదు అని చెప్పిన మాట నిజం. ఈ రంగారెడ్డి ఆ ఊరి సర్పంచ్. ఆయనకు సంబంధం లేకపోయినా, ఏదో పేరుపెట్టి, ఆయనను అరెస్టు చేయించారు. అంతటితో ఊరుకోలేదు. ఆ చుట్టుప్రక్కలగల గ్రామాలలో సి.పి.యం. కార్యకర్తల ఆస్తులన్నీ నాశనం చేశారు. పైర్లు నాశనం చేశారు. మోటార్లు నాశనం చేశారు. ఇవన్నీ చేస్తుంటే, ఇంత బీభత్సం సృష్టిస్తుంటే, ఏం జరిగిందో తెలుసుకోడానికి "శాసనసభ్యులు కూడా రండి, ఇట్లా ఉంది మా స్థితి" అంటూ చెబితే వెడదామనుకోవడం జరిగింది. వీరూ వస్తున్నారు వెనుక అని స్థానిక శాసనసభ్యుడు ముందు వెళ్లారు. దానికి మంత్రిగారు చెప్పిన ప్రకటన చూడండి ఎట్లా ఉందో. ఈయన 50 మందిని వెంట పెట్టుకుని వెళ్లినట్లు మొదట చెప్పారు.

మిస్టర్ స్పీకర్:- సంబంధిత సభ్యునికి అవకాశం ఇచ్చాను. వారు చెప్పారు....

శ్రీ ఎన్. రాఘవరెడ్డి:- నిజమే. అయితే మంత్రిగారు చెప్పింది చూడండి. అరుట్ల గ్రామ సర్పంచ్ జంగారెడ్డి, జిల్లా కమిటీ సభ్యుడు రామకృష్ణారెడ్డి, జాపల్ సర్పంచ్ కోటప్ప, డి.సి.ఎం. సభ్యుడు మధుసూధన్, అద్వయ్య, సి.పి.యం. నాయకులు యాదగిరి, పెంటయ్యలతోపాటు శాసనసభ్యులు రాములు మేడిపల్లి గ్రామానికి వెళ్లి నిందితుడు రంగారెడ్డి ఇంట్లో కూర్చున్నాడు అని చెబుతున్నారు. ఈ విషయం ముందు వ్రాసి, తరువాత 50 మంది వర్కర్లతో, స్కూటర్లపై వచ్చి, రంగారెడ్డి ఇంటివద్ద చేరారు అని వ్రాస్తే........

మిష్టర్ స్పీకర్:- కేసులను రిజిస్టర్ చేశారు కదా? ఏం కావాలి ఇంకా?

శ్రీ ఎన్. రాఘవరెడ్డి:- కేసుల రిజిస్టర్ కాదు. ప్రభుత్వమే ఒక విధంగా పాక్షికంగా చూస్తుంటే ఎట్లా?

శ్రీ డి.కె. సమరసింహారెడ్డి:- అధ్యక్షా, మధ్యలో అడ్డు తగిలినందుకు క్షమించండి. నేను పర్పస్‌ఫుల్‌గానే అవాయిడ్ చేశాను. He has driven me to say it. చెప్పవలసివచ్చింది కనుక చెబుతున్నాను. శాసనసభ్యుడు, మరొక 50 మంది వర్కర్లు స్కైకిళ్లపై వచ్చారు అంటే వారికి అనుమానం వచ్చినట్లుంది. నేను పర్పస్‌ఫుల్‌గా అవాయిడ్ చేశాను. In the best interests of the peace in this House I have said it, Sir. If, I am to go on record I can even say that the official jeep was misused for mobilisation of all the Party workers there. This is the report I have. That is an unfortunate situation which I did not want to reveal. But, I have been driven to the point of revealing it. I am sorry to say it. You have made me to say it. I did not want to say it.

శ్రీ ఎన్. రాఘవరెడ్డి:- మంత్రిగారు చెప్పింది వాస్తవం కాదు.

మిష్టర్ స్పీకర్:- చాలా సీరియస్ విషయమే, కాదనను.

శ్రీ ఎన్. రాఘవరెడ్డి:- నన్ను క్లారిఫికేషన్ అడగనివ్వండి.

మిష్టర్ స్పీకర్:- నిజమే. కానీ మొత్తం విషయం చూస్తే, అంతకు ముందు మర్డర్ జరిగింది. ఫాక్షన్స్ ఉన్నాయి. పోలీసు వారు మాత్రం శాసనసభ్యుడిని ఎటువంటి ప్రమాదం జరగకుండా బయటకు రప్పించారు అని అన్నారు. ఇంకా ఇప్పుడు ఏం సజెస్టు చేస్తారు?

శ్రీ ఎన్. రాఘవరెడ్డి:- ఇప్పటికి మూడుసార్లు ఆ శాసనసభ్యుని మీద హత్య ప్రయత్నం చేసారు. ఇది మూడవసారి. ఇప్పటికే ఆయనకు ప్రాణాపాయం ఉంది. ఆ శాసన సభ్యుని ఇక్కడే మలక్‌పేట దగ్గర నల్గొండ చౌరస్తా దగ్గర చంపడానికి ప్రయత్నం చేసారు. సమరసింహారెడ్డిగారిని తమరి ద్వారా కోరేది ఏమంటే.. ఆ శాసన సభ్యునికి...

శ్రీ డి.కె. సమరసింహారెడ్డి:- వారికి ఏమి రక్షణ కావాలంటే ఆ రక్షణ ఇవ్వడానికి ప్రభుత్వం సిద్ధంగా ఉంది. ఇఫ్ హి వాంట్స్ ఎనీ సెక్యూరిటీ గన్‌మ్యాన్ కావాలంటే ఇవ్వమంటే ఇవ్వడానికి సిద్ధంగా ఉన్నాము.

Mr. Speaker:- Please leave it there. Please protect him. Please provide him with a Gunman.

Sri D.K. Samarasimha Reddy:- Sir, it is our bounden duty to protect the legislator and we will do it.

శ్రీ బి. వెంకటేశ్వరరావు:- మంత్రిగారు చెప్పారు కాదా. నేను అడుగుతున్నానండి. తమరు ఆ జిల్లా కాంగ్రెసు సభ్యులతోకాక వేరే కాంగ్రెసు సభ్యులతో, తతిమ్మా ప్రతిపక్ష సభ్యులతో ఒక కమిటీ వేయండి. ఆ ఊరిలో లా అండ్ ఆర్డర్ లేదు. న్యాయంగా అక్కడ మంచాల ఎస్.ఐ. లేకపోతే సి.ఐ. ఉండవలసిన బాధ్యత లేకుండా ఎవాయిడ్ చేసారు. జనం పోతుంటే భయపడ్డాడు. చివరి నిముషంలో ఎస్.ఐ. ధైర్యంచేసి కాల్పులు జరిపాడు. ఏదో చేసారు. దానిని కాదనడం లేదు. ఆ ఊళ్లో లా అండ్ ఆర్డర్ లేదు. జనాన్ని అందరినీ వెళ్లకొట్టారు. అక్కడ దాదాపు కరెంటు మోటార్సు అన్నీ పగులగొట్టారు. పొలాలను ఎండ బెట్టారు. ఆ ఊరిలో రక్షణ ఇస్తున్నారా? అందుకు బాధ్యులయిన వారిని ఆ దుండగులను అరెస్టు చేస్తారా? జీప్ మిస్ యూజ్ చేసారని అన్నారు. ఆ ఎం.ఎల్.ఏ. ముందే దరఖాస్తు పెట్టుకొన్నారు. నియోజకవర్గ పర్యటనకు పోతున్నాను, గవర్నమెంటు జీపు ఇవ్వాలని ముందే దరఖాస్తు పెట్టుకొన్నారు. పోలీసులను ఇవ్వాలని అడిగారు. ఆ రకంగా గవర్నమెంటు జీప్ ఇచ్చింది. మంత్రిగారు పోతుంటే మంత్రిగారితోపాటు అనుచరులు ఎక్కితే ఎందుకు ఎక్కావు అంటారా? అది మిస్ యూజ్ చేసినట్లా? అది తప్పుగా భావిస్తున్నారా? అక్కడ లా అండ్ ఆర్డర్ లేదు. అక్కడ విచారించండి. మీరు కాంగ్రెసు సభ్యులను పంపించి విచారించండి. ఆ జిల్లా వారిని కాకుండా ఇతర కాంగ్రెసు సభ్యులను పంపండి. మోటార్లు పగుల గొట్టారు. పొలాలు ధ్వంసం చేసారు. ఇప్పటికి కూడా జరుగుతోంది. వారందరిపైన ఏమి చర్య తీసుకొంటారు? ప్రతిదీ కూడా రిపోర్టు ఇవ్వడం జరిగింది. ఏమి చర్యలు తీసుకొన్నారు.

(అంతరాయం)

Mr. Speaker:- Impossible. It will not go on record. I am sorry. You would have given notice.

శ్రీ డి.కె. సమరసింహారెడ్డి:- అధ్యక్షా, గౌరవ సభ్యులు అక్కడ చుట్టుప్రక్కల ప్రాపర్టీ డ్యామేజ్ అయిందని అన్నారు. ఆ విషయంలో కంప్లెయింట్స్ ఇచ్చి ఉంటే ఖచ్చితంగా పోలీసు అధికారులు చర్య తీసుకోవడానికీ, కేసు రిజిష్టరు చేయమనీ, కంప్లెయింట్స్‌కు సంబంధించి వాళ్లను అరెస్టు చేయమని చెబుతాను. ఏమేమీ చర్యలు తీసుకోవాలో Law will take its own course. It will be done. అని గౌరవసభ్యులతో మనవి చేస్తున్నాను. జీపు విషయంలో కూడా వారు అన్నారు.

మిష్టర్ స్పీకర్:- అంతటితో వదిలేయండి. ఎప్పటికీ ముగించకపోతే ఎలా? వారికి ప్రొటెక్షన్ ఇస్తున్నారా? కంప్లెయింట్స్ ఇస్తే వారి మీద కేసులు పెడతారా? ఇప్పటికే చాలా టైం అయింది. దయచేసి కూర్చోండి. ప్లీజ్ కో-ఆపరేట్ విత్ మీ. 11 గంటలకు అయి పోవలసినది.

(Interruptions)

Please co-operate. Time is running like anything. I am adjourning the House for Tea. The remaining matter under 304 is postponed. The matter under Rule 74 is postponed. Now, come to the business.

శ్రీ డి.కె. సమరసింహారెడ్డి:- డిమాండ్స్ మూవ్ చేయవలసి ఉంది.

మిష్టర్ స్పీకర్:- ఎవరు మూవ్ చేస్తారండి?

Sri D.K. Samarasimha Reddy:- Sir, already moved Demands are there. Demand on Education has already been moved. Other Demands will be moved by Sri J.C. Diwakara Reddy.

శ్రీ డి. చినమల్లయ్య:- అధ్యక్షా 304 లు 74 లు ఉన్నాయి.

(అంతరాయం)

Mr. Speaker:- Do not interrupt.

మిష్టర్ స్పీకర్:- 11 గంటల తరువాత నడిపే దానికి నాకు అవకాశం లేదు. అరగంట ఎలా చేసాను. మీకు ఆ భావన ఉంటే మీరు అట్లా అల్లరి చేయవద్దు. టైం అడ్జస్టవు తుంది. ఒక శాసనసభ్యుని గురించి అడిగితే 1/2 గంట టైం ఇచ్చారు.

(Interruptions)

I am sorry. I am not going to tolerate such threats. Already adjourment is announced.

శ్రీ పి. నాగేశ్వరరావు:- సర్ 304 లు అవీ ఏమయ్యాయి?

మిష్టర్ స్పీకర్:- రెండుసార్లు అనౌన్సు చేసాను. అటెన్షన్‌లో ఉంటే బాగుంటుంది. ఉద్రేకానికి ఎందుకు రావాలి?

శ్రీ పి. నాగేశ్వరరావు:- సారీ. వినలేదు. అటువారూ, ఇటు వీరూ ఏదో మాట్లాడు తుంటే వినపడలేదు.

1990-91 సంవత్సరానికి బడ్జెటు గ్రాంట్లకొరకు అభ్యర్థన

(1) అభ్యర్థన నెం. XXXIII - మత్స్య పరిశ్రమ.
(2) అభ్యర్థన నెం. XXXV - సహకారం.
(3) అభ్యర్థన నెం. XXXI - వ్యవసాయం.
(4) అభ్యర్థన నెం. XXXIV - అడవులు.
(5) అభ్యర్థన నెం. XLVIII - పౌరసరఫరాల పరిపాలన.
(6) అభ్యర్థన నెం. XXXII - పశుసంవర్ధక మరియు పాడిపరిశ్రమల అభివృద్ధి.

(1) Sri J.C. Diwakara Reddy:- (on behalf of Sri M. Channa Reddy):- Sir, I beg to move:

"That the Government be granted a sum not exceeding Rs. 11,89,02,000 under Demand No. XXXIII Fisheries."

(2) Sri J.C. Diwakara Reddy:- Sir, I beg to move:

"That the Government be granted a sum not exceeding Rs. 55,86,57,000 under Demand No. XXXV - Co-operation."

(3) Sri N. Janardhan Reddy:- Sir, I beg to move:

"That the Government be granted a sum not exceeding Rs.111,26,69,000 under Demand No. XXXI - Agriculture."

4. "That the Government be granted a sum not exceeding Rs.59,15,28,000 under Demand No. XXXIV - Forests."

(5) Sri Mudragada Padmanabham:- Sir, I beg to move:
"That the Government be granted a sum not exceeding Rs.347,22,88,000 under Demand No. XLVIII - Civil Supplies Administration."

(6) Sri S. Venkata Reddy:- Sir, I beg to move:

"That the Government be granted a sum not exceeding Rs.48,12,57,000 under Demand No. XXXII - Animal Husbandry and Dairay Development.

Mr. Speaker:- Motions moved. Now cut motions may be moved.

**DEMAND NO. XXXI - AGRICULTURE Rs. 111,26,69,000.**

Sri P. Nageswara Rao:- Sir, I beg to move:

To reduce the allotment of Rs.111,26,69,000/- for Agriculture by Rs. 100/-.

రైతులు పండించే, వాణిజ్య, వ్యాపారపంటలకు గిట్టుబాటు ధరలను నిలుపుటలో ప్రభుత్వ వైఫల్యానికి నిరసనగా.

To reduce the allotment of Rs.111,26,69,000/- for Agriculture by Rs. 100/-.

పెంచిన నీటి తీరువాను రద్దుచేయనందుకు నిరసనగా.

Sri B. Venkateswara Rao:- Sir, I beg to move:

To reduce the allotment of Rs.111,26,69,000/- for Agriculture by Rs. 1/-.

ఖమ్మం జిల్లాలో 1989-90 జూలై, ఆగష్టు నెలలలో వచ్చిన వర్షాలకు యునేరు, వైరా, కట్టలేరులు వగైరాలు పొంగి రైతుల పొలాలు ఇసుకమేటలు వేయటం, కొట్టుకు పోవటం జరిగింది. ఇలాంటి వాటికి ప్రభుత్వం ప్రకటించిన ఎకరాకు ఒక్కింటికి వెయ్యి రూపాయల సహాయము మరియు పంటలు దెబ్బతిన్న రైతులకు ఎరువుల విత్తనాల సహాయము మధిర మండలంలోని సిరిపురం మరియు జాముడి గ్రామాలతోపాటు ఇంకా కొన్ని గ్రామాలలో ఈనాటికి రైతులకు సహాయం అందనందుకు నిరసనగా.

Sri Ch. Vidyasagar Rao:- Sir, I beg to move:

To reduce the allotment of Rs.111,26,69,000/- for Agriculture by Rs. 1/-.

To discuss about allotment of insufficient funds towards Agriculture and Animal Husbandry in Warangal District.

To reduce the allotment of Rs.111,26,69,000/- for Agriculture by Rs. 100/-.

To discuss the Policy of the Govt. to ensure reasonable sale price to mirchie Producers in the State.

To reduce the allotment of Rs.111,26,69,000/- for Agriculture by Rs. 100/-.

To discuss the Policy of the Govt. in arresting illegal Jaggery markets in Tadepalligudem, Yerravaram and Vadavalli and thus evading Sales Tax, market cess and income tax worth Rs. 25 crores this year.

To reduce the allotment of Rs.111,26,69,000/- for Agriculture by Rs. 100/-.

To discuss the Policy of the Government in providing job opportunities to B.Tech. students of A.P. Agricultural University.

To reduce the allotment of Rs.111,26,69,000/- for Agriculture by Rs. 1/-.

To discuss the need to open a marketyard at Alampur and providing drinking water supply thereat.

Sri R. Ravindranath Reddy:- Sir, I beg to move:

To reduce the allotment of Rs.111,26,69,000/- for Agriculture by Rs. 1/-.

To discuss about need to pruchase all Tobacco brought to Alampur market by the Vazir Sultan Tobacco Company Ltd., without limiting to be mit holders only.

Sri K. Bojji:- Sir, I beg to move:

To reduce the allotment of Rs.111,26,69,000/- for Agriculture by Rs. 100/-.

ఖమ్మం జిల్లా, వెల్‌పురం మండలం, జీడిగుప్ప గ్రామంలో నాన్ ట్రైబల్ భూములు జాత్వ అయిన భూములను గిరిజనులు సాగుచేయుచున్నారు. సర్వేచేసి పట్టాలివ్వనందుకు నిరసనగా.

**DEMAND NO. XXXII - ANIMAL HUSBANDRY AND DAIRY DEVELOPMENT Rs. 48,12,57,000.**

Sri D. China Mallaiah:- Sir, I beg to move:

To reduce the allotment of Rs. 48,12,57,000/- for Animal Husbandry and Dairy Development by Rs. 100/-.

1. బస్వాపురం, 2. రామవరం, 3. రేకొండ, 4. నవాబుపేట గ్రామాలలో వెటర్నరీ సబ్‌సెంటర్స్ నెలకొల్పలేనందుకు మరియు బొమ్మనపల్లిలో ఆర్.యల్.యు. సబ్ సెంటర్‌ను అప్‌గ్రేడ్ చేయలేనందుకు నిరసనగా.

Sri D. Raja Gopal:- Sir, I beg to move:

To reduce the allotment of Rs. 48,12,57,000/- for Animal Husbandry and Dairy Development by Rs. 20/-.

పశ్చిమ గోదావరి జిల్లా, పోడూరు మండలం, జున్నూరు గ్రామంలో పశువుల ఆసుపత్రి కొన్ని సంవత్సరాలక్రితం స్థాపించబడినది. కాని యింతవరకు పశువుల డాక్టరును వేసియుండలేదు. పశువుల డాక్టరులేనందున చుట్టుప్రక్కల గ్రామాల, జున్నూరు గ్రామం పశువులు రోగములు వచ్చి సరియైన వైద్యము చేయించుటకు డాక్టరు లేనందున పశువులు చనిపోవుచున్నది. ఈ గ్రామములో పశువుల డాక్టరును వెంటనే వేయాలని అనేక పర్యాయములు ప్రభుత్వ దృష్టికి తెచ్చినప్పటికి పశువుల డాక్టరును వేయనందుకు నిరసనగా.

## DEMAND NO. XXXIII - FISHERIES Rs. 11,89,02,000.

Sri D. China Malliah:- Sir, I beg to move:

To reduce the allotment of Rs.11,89,02,000/- for Fisheries by Rs. 1000/-.

మత్స్య కార్మికులకు కుంటలు చెరువులు చేపలు పట్టుకునే నిమిత్తం సొసైటీలకే యివ్వాలని 497 జి.ఓ.ను పూర్తిగా రద్దుచేయాలని సొసైటీలకు యివ్వలేనందుకు పై జి.ఓ.ను రద్దు చేయలేనందుకు నిరసనగా.

## DEMAND NO. XXXIV - FORESTS Rs. 59,15,28,000.

Sri B. Venkateswara Rao:- Sir, I beg to move:

To reduce the allotment of Rs. 59,15,28,000/- for Forests by Rs. 1/-.

ఖమ్మం జిల్లా ఎర్రుపాలెం మండలం నర్సింహాపురం గ్రామంలో చెట్టుపట్టాలు ఇస్తామని చెట్లు పెంచేందుకు స్థానికులకు అవకాశం కల్పించారు. స్థానికుడు కష్టపడి చెట్లు పెంచాడు. సదరు చెట్లు కటింగు స్థాయికి పెరిగినయి, ఎన్నిసార్లు అభ్యర్థించినా ఫారెస్టు డిపార్టుమెంటువారు కష్టపడి చెట్లు పెంచిన పేదలకు పట్టాలు ఇవ్వనందుకు నిరసనగా.

Sri Ch. Vidyasagar Rao:- Sir, I beg to move:

To reduce the allotment of Rs. 59,15,28,000/- for Forests by Rs. 1/-. Rs. 1/-.

To discuss about the illegal occupation of 150 acres of Reserve Forest area by the local M.L.A. in Edara in Nuzvid constituency and raising Mango gardens.

Sri R. Ravindranath Reddy:- Sir, I beg to move:

To reduce the allotment of Rs. 59,15,28,000/- for Forests by Rs. 1/-.

To discuss about regularisation of the services of Technical Maistries working in Timber Depots as per proceedings of the Chief Conservator of Forests Rc.No. 54565/86/85, dated 2-5-1989.

To reduce the allotment of Rs. 59,15,28,000/- for Forests by Rs. 1/-.

To discuss the non-payment of compensation towards 1419 acres 8 guntas of land taken-over by the Forest Department in 1950 in Survey Nos. 809/1 and 858/1, in Metpally hamlet of Vanaparthy, Mahabubnagar District.

Sri D. China Mallaiah:- Sir, I beg to move:

To reduce the allotment of Rs. 59,15,28,000/- for Forests by Rs. 100/-.

ఫారెస్టులను కాపాడలేనందుకు నిరసనగా.

**DEMAND NO. XXXV COOPERATION - Rs. 55,86,57,000.**

Sri D. Chinamallaiah:- Sir, I beg to move:

To reduce the allotment of Rs. 55,86,57,000/- for Co-operation by Rs. 100/-.

బొమ్మనపల్లి సింగల్ విండోకు గోదాం మరియు కార్యాలయం నిర్మాణం మంజూరి యివ్వనందుకు నిరసనగా.

**DEMAND NO. XLVIII - CIVIL SUPPLIES ADMINISTRATION Rs. 347,22,88,000.**

Sri P. Nageswara Rao:- Sir, I beg to move:

To reduce the allotment of Rs. 347,22,88,000/- for Civil Supplies Administration by Rs. 100/-.

రాష్ట్రవ్యాప్తంగా వున్న బోగస్ రేషన్‌కార్డులను ఏరివేసి, అవసరమైన వారందరికి రేషను కార్డులను అందించుటలో విఫలమైనందులకు.

Sri Ch. Vidyasagar Rao:- Sir, I beg to move:

To reduce the allotment of Rs. 347,22,88,000/- for Civil Supplies Administration by Rs. 100/-.

To discuss the Policy of the Present congress Govt. when they were out of power believed that the Central Govt. was bearing the subsidy on supply of rice at two rupees a Kilo and now pleads for Central Govt. generous grants.

To reduce the allotment of Rs. 347,22,88,000/- for Civil Supplies Administration by Rs. 100/-.

To discuss the policy of the Government in removing all Fair Price shop dealers, appointed by the previous Government.

To reduce the allotment of Rs. 347,22,88,000/- for Civil Supplies Administration by Rs. 100/-.

To discuss the Policy of the Government in allowing free trade in essential commodities like rice, wheat, pulses and edible oils removing restriction on Inter-district and Inter-State movements.

Sri R. Ravindranath Reddy:- Sir, I beg to move:

To reduce the allotment of Rs. 347,22,88,000/- for Civil Supplies Administration by Rs. 1/-.

To discuss the number and particulars of Petrol Bunks caught by the Civil Supplies Department on the night of 19-3-90 with petrol stocks with their records showing 'Nil' balance.

Sri C. Vittal Reddy:- Sir, I beg to move:

To reduce the allotment of Rs. 347,22,88,000/- for Civil Supplies Administration by Rs. 100/-.

రాష్ట్రంలో గ్రామీణ ప్రాంతములలో అర్హులకు సక్రమంగా బియ్యం సరఫరా చేయుటములో విఫలమైనందుకు నిరసనగా.

To reduce the allotment of Rs. 347,22,88,000/- for Civil Supplies Administration by Rs. 100/-.

రాష్ట్రంలో ఫేర్‌ప్రైస్ షాప్‌లలో జరిగే అవినీతి దుర్వినియోగము, బ్లాక్‌మార్కెట్ అరికట్టుటములో సంపూర్ణంగా విఫలమైనందుకు నిరసనగా.

To reduce the allotment of Rs. 347,22,88,000/- for Civil Supplies Administration by Rs. 100/-.

మెదక్ జిల్లాలోకార్డ్స్ వెరిఫికేషన్ తర్వాత 60 వేల గ్రీన్ కార్డులు ఇవ్వనందున జిల్లా కలెక్టర్ సిఫార్సు చేసినప్పటికిని ఇంతవరకు విడుదల చేయనందుకు నిరసనగా.

Mr. Speaker:- Cut-Motion are moved:
The House is adjourned for Fifteen Minites for Tea-break.

(The House then adjourned at 11-27 A.M.)

సభ తిరిగి ఉదయం 11.47 గంటలకు సమావేశమైనది

(ఉపసభాపతి అధ్యక్ష స్థానములో వున్నారు)

Mr. Deputy Speaker:- Now, the Minister for Panchayati Raj will make a statement.

## పంచాయతీరాజ్ శాఖా మంత్రి ప్రకటన

## మండల ప్రజాపరిషత్ అధ్యక్షులు, జిల్లా ప్రజాపరిషత్ అధ్యక్షులు ప్రభుత్వ ఉత్తర్వులు అమలుచేయుట గురించి

శ్రీ అర్. వెంగారెడ్డి:- అధ్యక్షా, స్టేటుమెంటు చేసే ముందు దీనికి వెనుక వున్న విషయము చెప్పడం మంచిది అనుకుంటున్నాను. ఈ కాంగ్రెస్ పార్టీ, గౌరవనీయ ముఖ్య మంత్రి డాక్టరు చెన్నారెడ్డిగారు అధికారములోకి వచ్చిన తరువాత కొంత మంది ప్రతిపక్ష నాయకులు కానివ్వండి, జిల్లా ప్రజాపరిషత్తు అధ్యక్షులు కానివ్వండి, మండల ప్రజా పరిషత్తు అధ్యక్షులు కానివ్వండి...

శ్రీ ఎన్. రాఘవరెడ్డి:- అధ్యక్షా, స్పీకరుగారు పదిసార్లు రూలింగు యిచ్చి వున్నారు తెలుగులో వుండాలి స్టేటుమెంట్లు అని. పొద్దంతా మీరు ఆర్డర్సు యిస్తారు.

ఉగాది నుండి తెలుగు అంటారు ప్రతి సంవత్సరము. తెల్లవారి నుండి యింగ్లీషు ప్రవేశ పెడుతారు, యిది ఎక్కడి సాంప్రదాయం? అది ఆంధ్ర దేశమా, ఆంగ్ల దేశమా.

శ్రీ ఆర్. చెంగారెడ్డి:- అందుకే మీకు అర్థం కావాలిన....

శ్రీ ఎన్. రాఘవరెడ్డి:- మాకు అర్థం అయ్యే ప్రశ్నకాదు. ఇది ఆంధ్ర దేశమా ఆంగ్ల దేశమా? ఏ రాష్ట్రము అయినా పోయి చూడండి. ఆ రాష్ట్రములో శాసనసభలో ఏ భాష వుందో దయచేసి చూచి రండి. ఏమి జబ్బు యిది?

శ్రీ ఆర్. చెంగారెడ్డి:- మళ్లీ పెట్టేప్పుడు పెడుతాము... టైము లేకనే.....

శ్రీ కె. బాపిరాజు (కైకలూరు):- రెండు బాషలు ఉండనీయండి.

శ్రీ ఎన్. రాఘవరెడ్డి:- అధ్యక్షా,....

మిష్టర్ డిప్యూటీ స్పీకర్:- ప్రస్తుతం తెలుగులోలేదు, యిక మీదట అలా చేస్తా మన్నారుగదా....

శ్రీ ఆర్. చెంగారెడ్డి:- తెలుగులో లేదని నేనే చెప్పాను. ఇంగ్లీషులో పెట్టడం జరిగింది.

శ్రీ కె. బాపిరాజు:- ఇంగ్లీషులో పెట్టాలి, తెలుగులో పెట్టాలని అన్నాను.

శ్రీ ఎన్. రాఘవరెడ్డి:- ఇంగ్లీషులో వుండడానికి మాకు అభ్యంతరం కాదు. కానీ తెలుగులో వుండాలి, యిది ఆంధ్రరాష్ట్రము.

శ్రీ ఆర్. చెంగారెడ్డి:- మీ సలహా పాటిస్తాము రాఘవరెడ్డి గారు.

Mr. Deputy Speaker:- Government agreed with you. Hereafter, they will follow.

శ్రీ ఆర్. చెంగారెడ్డి:- వీలైనంతవరకు మీ సలహా పాటించడానికి యీ ప్రభుత్వము సిద్ధముగా వుంది. నేను యింతకుముందు చెప్పాను. జిల్లా ప్రజాపరిషత్తు అధ్యక్షులు, మండల ప్రజాపరిషత్తు అధ్యక్షులు - వారి అధికారాలన్నింటిని కూడ యీ ప్రభుత్వం కాలరాచింది, హరించింది అని చెప్పి పత్రికలలో రావడం మీరు చూచి వుంటారు, అందరికి తెలిసిన విషయము. కాని యిక్కడ ఒక విషయము గుర్తుకు తెస్తున్నాను. మోడ్ ఆఫ్ కరస్పాండెన్స్ అండ్ ఇంప్లిమెంటేషన్ ఆఫ్ గవర్నమెంటు ఆర్డర్సు, అనే దానిలో యింతకు ముందు - గత ప్రభుత్వం అంటే వారికి కోపం వస్తుందేమో - ఇంతకు ముందున్న ప్రభుత్వము వారే, యీ డైరక్షను, ఆర్డరు యివ్వడము జరిగింది. అందుకే యీ స్టేటుమెంటు యివ్వవలసిన అవసరము వచ్చింది. జిల్లా ప్రజాపరిషత్తు అధ్యక్షులందరు కూడా 29-3-90 తేదీనాడు గౌరవనీయ ముఖ్యమంత్రి డాక్టర్ చెన్నారెడ్డి గారిని కలిసి నప్పుడు - వారందరు కూడా - ఆందోళన వ్యక్తం చేయడం, యీ విధంగా మా

అధికారాలన్ని హరించి వేశారు, దానిమీద మీరు నిర్ణయం తీసుకోవాలని కోరడం జరిగింది. అందుమీదట వారు సహృదయముతో మళ్ళీ దానికి అమెండుమెంటు తీసుకువచ్చిన విషయము యీ స్టేట్‌మెంట్ ద్వారా యీ సభకు తెలియజేస్తున్నాను.

Sri R. Chenga Reddy:- 1. After the Andhra Pradesh Mandal Praja Parishads, Zilla Praja Parishads and Zilla Pranalika and Abhivrudhi Sameeksha Mandals Act, 1986 came into force on 15-1-1987, the then Minister for Panchayati Raj and Chief Minister passed orders regarding issuing of instructions on the 'Mode of correspondence and implementation of Government Orders' both by the Mandala Praja Parishads and Zilla Praja Parishads. Apart from the other, the following are the instructions on 'Implementation of Government Orders'.

MANDALA PRAJA PARISHADS:- "Notwithstanding any thing stated above all the orders of Government in the matter of appointment and transfer of employees viz., teachers, ministerial and other executive staff shall be implemented by the Mandal Praja Parishad. As the Chief Executive Officer of Mandal Praja Parishad, it will be the personal responsibility of the Mandal Development Officer to implement the orders of Government without delay.

The Government shall, however, allow 15 days time to the President, Mandala Praja Parishad to represent to the Government if there are any special difficulties in implementation of the Government Order. In cases where the representation is made within 15 days, and Government after consideration of the representation passes an order it shall be forthwith implemented by the Mandal Development Officer of Mandala Praja Parishad concerned".

ZILLA PRAJA PARISHADS:- "Notwithstanding anything stated above, all the orders of Government in the matter of appointment and transfer of employees viz., teachers, ministerial and other executive staff shall be implemented by the Zilla Praja Parishad. As the Chief Executive Officer of Zilla Praja Parishad, it will be the personal responsibility of the District Development Officer to implement the orders of Government without delay.

The Government shall, however, allow 15 days time to the Chairman, Zilla Praja Parishad to represent to the Government if there are any special difficulties in implementation of the Government Order. In cases where the representation is made within 15 days, and Government after consideration of the representation passes an order, it shall be forthwith implemented by the District Development Officer of Zilla Praja Parishad concerned".

2. In pursuance of the above orders of the then Chief Minister, the Government have issued G.O.Ms.Nos. 43 and 44,

Panchayati Raj and Rural Development Department, dated 23-1-1990, regulating the procedure for implementation of Government Orders and mode of correspondence in Mandal Praja Parishads and Zilla Praja Parishads.

3. After the orders were issued as mentioned above, Chairmen, Zilla Praja Parishads represented to the Chief Minister against instructions in the said orders regarding 'Implementation of Government Orders' stating that due importance is not being given to them as people's representatives.

4. The Hon'ble Chief Minister after considering the representations of the Chairmen, Zilla Praja Parishads, gracefully conceded their request to make the Presidents and Chairmen alone responsible for all matters including the implementation of Government Orders and ordered for duly amending the orders issued in G.O.Ms.Nos. 43 and 44, Panchayati Raj and Rural Development (Mandals.II) Department, dated 23-1-1990. Copies of the revised orders are enclosed.

**Suggested amendment to paras 10 and 11 of item IV of G.O.Ms.No. 43, PR & RD (Mandals-II) Department dated 23-1-1990.**

IV. IMPLEMENTATION OF GOVERNMENT ORDERS :

10. Notwithstanding anything stated above, it shall be the primary responsibility of the President, Mandala Praja Parishad, to implement all the orders of the Government promptly, in the matter of appointment and transfers of employees viz. teachers, ministerial and other executive staff, without delay. The President may, however, represent to the Government within fifteen days from the date of the order, in case of any special difficulties in implementing the same. In cases where the representation is made within fifteen days by the President and the Government after due consideration, pass an order, it shall be forthwith implemented by the President. As Chief Executive Officer of the Mandala Praja Parishad, it shall be the personal responsibility of the Mandal Development Officer, to advise the President suitably in this regard and resport to the Government promptly in case of non-implementation of the Government orders.

**Suggested amendment to paras 13 and 14 of item IV of G.O.Ms.No. 44, PR & RD (Mandals-II) Department, dated 23-1-1990.**

IV. IMPLEMENTATION OF GOVERNMENT ORDERS :

13. Notwithstanding anything stated above, it shall be the primary responsibility of the Chairman, Zilla Praja Parishad to implement promptly, the orders of the Government in the matter of appointment and transfers of employees viz. teachers, ministerial and other executive staff without delay. The Chairman may, however, represent to the Government within fifteen days from the date of order, in case of special difficulties, in implementing the same. In cases where the representation is made within fifteen days and the Government, after consideration pass an order it shall be

forthwith implemented by the Chairman. As the Chief Executive Officer of the Zilla Praja Parishad, it shall be the personal responsibility of the District Development Officer, to advise the Chairman suitably in this regard and report to the Government promptly in case of non-implementation of the Governments orders.

## 1990-91 సంవత్సరానికి బడ్జెటు గ్రాంట్లకొరకు అభ్యర్థన

(1) అభ్యర్థన నెం. XIX — సాంకేతిక విద్య

(2) అభ్యర్థన నెం. XVIII — సాధారణ విద్య, క్రీడలు, కళ మరియు సంస్కృతిపై చర్చ

10 డాక్టరు ఎస్. వేణుగోపాచారి (నిర్మల్):- అధ్యక్షా, ఈ బడ్జెటు పుస్తకాల్లలో చిన్నపాటి స్పీచెస్‌గా ఒక్కొక్క అంశం గురించి బ్రహ్మాండంగా చెప్పి, ఒక్కొక్క అంశం యొక్క ఉద్దేశాలు, లక్ష్యాలు చెప్పి తీరా కేటాయింపుల విషయానికి వచ్చేప్పటికి చాలా వెనుకబడి పోయిందని మీ ద్వారా ప్రభుత్వానికి మనవి చేస్తున్నాను. ఈ ప్రభుత్వానికి విద్యా రంగంపైన ఎంత ఆసక్తి ఉందనే విషయం ఈ పుస్తకాలు బైట పెడతాయని మనవి చేస్తున్నాను. అనేక సంవత్సరాలుగా మన దేశంలో సాగుతున్న విద్యావిధానం చూస్తే అది మన దేశ అవసరాలకు కాని దేశంలో ఉన్న సమస్యల పరిష్కారానికి కాని దోహదపడని విద్య అని చెప్పకతప్పదు. అదేవిధంగా పాఠశాలలలో, కళాశాలలలో, విశ్వవిద్యాలయ స్థాయిలలో విద్యావిధానం దేశంపట్ల, దేశ సమగ్రతపట్ల, జాతీయ సమైక్యత పట్ల, జాతీయ సమగ్రత పట్ల అటువంటి అవగాహన పెంపొందించేదిగా లేదని చెప్పకతప్పదు. ముఖ్యంగా సంఘీ భావం, సమానత్వం, సౌభ్రాతృత్వం మొదలైన అంశాలపట్ల దృఢమైన విశ్వాసం కల్పించ లేనిది ఈ విద్యా విధానం అని చెప్పకతప్పదు. అందుకు నేడు దేశంలో అసమానతలు, నిరుద్యోగ సమస్య, అశాంతి, బాధ్యతారహితం ఈ సమాజాన్ని ఆవరించి ఉన్నాయని నేను ఈ సందర్భంగా మనవిచేస్తున్నాను. గతంలో తెలుగుదేశంపార్టీ అధికారంలోకి వచ్చిన తరువాత అంతకుముందు అధికారంలో ఉన్న కాంగ్రెస్ ప్రభుత్వం ఎంతైతే ప్రణాళికలలో కేటాయించిందో దానికన్నా రెట్టింపు కేటాయించింది. ఉదాహరణకు అప్పుడు ప్రణాళికా, ప్రణాళికేతర పద్దుల క్రింద విద్యాశాఖకు 248 కోట్లు ఉండగా 1989-90 నాటికి పాఠశాల విద్యకు 600 కోట్లు వరకు పెంచడం జరిగింది. అదేవిధంగా 100 కోట్లు ఉన్నత విద్యకు ఉండగా దానిని 240 వరకు పెంచడం జరిగింది. ఈ రకంగా విద్యాశాఖకు ఉన్న ప్రాముఖ్యతను దృష్టిలో ఉంచుకొని మొత్తం ఉన్నత విద్యకు, సెకండరీ స్కూలు విద్యకు - అన్నీ కలిపి దాదాపు 1000 కోట్లు కేటాయింపులుచేసి ఈ రాష్ట్రంలో అక్షరాస్యతను పెంచుటకు ప్రయత్నం చేసింది. అదేవిధంగా సాంకేతిక విద్యను అందరికీ అందించడానికి, బానిస విద్యావిధానం అంతం చేయడానికి తెలుగుదేశం ప్రభుత్వం కృషిచేసిన విషయం సభ దృష్టికి తీసుకొని వస్తున్నాను. మన రాష్ట్రంలో 6 కోట్ల మంది ప్రజలు ఉంటే తెలుగు దేశం ప్రభుత్వం వెయ్యి కోట్లకు పైగా ప్రణాళికా ఖర్చుచేస్తే దేశంలో 70 కోట్ల మందికి పైగా ప్రజలుంటే కేంద్రప్రభుత్వం మొత్తం అన్ని రాష్ట్రాలలో కలిపి ఖర్చు చేసింది కేవలం 2827 కోట్లు మాత్రమేనని మనవిచేస్తున్నాను. గత కేంద్రప్రభుత్వం 6 శాతం ప్రణాళికా పెట్టుబడులు పెడతామని చెప్పి కేవలం 1.80 శాతం మాత్రమే ఎలొకేట్ చేసింది. ఇప్పుడు

ఈ పుస్తకాలలో ఇచ్చిన పద్ధతి చూస్తే జనరల్ ఎడ్యుకేషనుకు 100.682 కోట్లు మాత్రమే
కేటాయించారు. గత సంవత్సరంతో పోల్చితే 33.57 కోట్లు కోత పెట్టిన విషయాన్ని ఈ
సందర్భంగా నేను మంత్రిగారి దృష్టికి తీసుకొని వస్తున్నాను. అదే విధంగా హయ్యర్ 12
ఎడ్యుకేషన్‌కు 1989–90లో రూ. 220 కోట్లు ఉంటే ఈ బడ్జెటులో రూ. 180 కోట్లకు వ
తగ్గించారు. ఈ విధమైన తగ్గింపులతో అక్షరాస్యత ఎలా సాధిస్తారు? అయితే ఈ బడ్జెటు
పుస్తకాలను ఒకవిధంగా అభినందించవచ్చు – కలర్స్ కలర్స్‌తో అచ్చు వేసినందుకు.
మూడవ తరగతి నుంచి సిలబస్ మార్చారు. పైలట్ స్కీము క్రింద దృశ్య, శ్రవణ విధానాన్ని
పది వేల స్కూల్సులో పెట్టి డ్రాప్ అవుట్స్ తగ్గించారు. మీరు ఈ దృశ్య శ్రవణ విధానాన్ని
ఉంచుతారా తీసివేస్తున్నారా తెలుపమని అడుగుతున్నాను. ఆరు, ఏడు, ఎనిమిది తరగతుల
పిల్లలకు మానసిక ఉల్లాసం, శారీరక ఆరోగ్యం కొరకు యోగ విద్య ప్రవేశపెట్టారు. ఆ
విషయం కూడా బడ్జెటులో ఏమీ లేదు. ఆపరేషన్ బ్లాక్‌బోర్డు పథకం క్రింద స్కూలు
భవనాలు నిర్మించాలని గత ప్రభుత్వం అనుకోవడం జరిగింది. కొన్ని భవనాలు నిర్మాణం
అవుతున్నాయి కూడా – వాటిని పూర్తి చేస్తారా అని అడుగుతున్నాను. జెహ్వార్ రోజ్‌గార్
యోజన ప్రవేశపెట్టిన తరువాత ఎన్.ఆర్.ఇ.పి., ఆర్.ఎల్.ఇ.జి.పి. క్రింద తీసుకున్నవి
అన్నీ రోజ్‌గార్ యోజన క్రింద తీసుకోవడంతో బ్రేక్ వచ్చింది. పూర్తి కాకుండా ఉన్న ఆ
భవనాల గురించి కూడా కేటాయింపులు ఈ బడ్జెటులోలేవు – అవి ఏ విధంగా పూర్తి
చేస్తారనీ అడుగుతున్నాను. అప్పటి ప్రభుత్వం, ఇంద్రారెడ్డిగారు మంత్రిగా ఉన్నప్పుడు
యు.కె. సహాయం క్రింద నాలుగువేల పాఠశాల భవనాలు నిర్మించడానికి, ఒక లక్షా
పన్నెండువేల మందికి బోధనా పద్ధతుల్లో శిక్షణ ఇవ్వడానికి ఎగ్రిమెంటు పూర్తిచేశారు –
వాటిలో ఎన్ని ఈ ప్రభుత్వం పూర్తి చేస్తుంది, ఎందరికి బోధనా పద్ధతుల్లో శిక్షణ
ఇస్తారు చెప్పాలి. ఎలిమెంటరీ విద్యలో గణనీయంగా మార్పు తీసుకురావడానికి కోటి
రూపాయల వ్యయంతో భవనాల నిర్మాణం మొదలు పెట్టారు. కేవలం డయిట్ గురించి
చెప్పారు గానీ, ఎన్ని భవనాలు పూర్తయ్యాయి చెప్పలేదు. ద్రౌపతి విద్యావిధానం – అంటే
పాఠశాలలు అనేక సంస్థల క్రింద – పంచాయతీరాజ్, మున్సిపాలిటీ, ప్రభుత్వం క్రింద
ఉండడంవల్ల వాటిని ఒకే సంస్థక్రిందకి తీసుకురావలసిన అవసరం ఉంది. ఆ విషయంలో,
అప్పటి ప్రభుత్వం చిత్రానాయక్‌గారిని వేయడం, ఢిల్లీలో కూడా ఒక కమిటీ వేయడం
జరిగింది – ఈ విషయం పరిశీలించడానికి. డి.ఒ.ఓ.ల క్రింద, ఎమ్.ఇ.ఓ.ల క్రింద,
జిల్లా పరిషత్తు క్రింద, ఇలా వివిధ యాజమాన్యాల క్రింద ఉన్న పాఠశాలలను ఒకే
యాజమాన్యం క్రిందకు తీసుకురావడానికి ఈ ప్రభుత్వం ఏమి చర్య తీసుకుంటుంది? ఉపాధి
కల్పన మెరుగుపర్చడానికి పారిశ్రామిక, వృత్తి విద్యా కోర్సులు ప్రవేశపెట్టారు. గత
ప్రభుత్వం వృత్తి విద్యా కోర్సులను 340 పాఠశాలల్లో, జూనియర్ కాలేజీలల్లో – జాబ్
ఓరియంటెడ్ కోర్సులను ప్రవేపెట్టినా విద్యార్థులను అంతగా ఆకర్షించలేదు. పాఠశాలల్లోని
ఈ జాబ్ ఓరియంటెడ్ కోర్సెస్‌కు, కళాశాలల్లోని కోర్సెస్‌కు సారూప్యత లేకపోవడం వల్ల
ఈ వృత్తి విద్యావిధానం ఫెయిల్ అయిందని అంటున్నారు. ఈ వృత్తి విద్యావిధానాన్ని
ప్రభుత్వం ప్రకటించింది – గత ప్రభుత్వం రెండు కోట్ల రూపాయలు దీనికి కేటాయిస్తే ఈ
ప్రభుత్వం ఒక కోటి రూపాయలు మాత్రమే కేటాయించింది. వృత్తి విద్యలో అనేక ట్రేడ్స్ –
ప్రింటింగ్, ఎయిర్ కండిషనింగ్, బైండింగ్ లాంటివి ఉంటాయి – వారు తమ కాళ్లమీద
తాము నిలబడడానికి దీనికి కేటాయింపులు పెంచాలి. గత ప్రభుత్వం అన్ని మండల

కేంద్రాలలో వృత్తి విద్యా కేంద్రాలను కేటాయించింది - ఈ ప్రభుత్వం కేటాయింపులు ఎక్కువచేసి అన్ని మండలాలలో ఈ వృత్తి విద్యా కేంద్రాలు పెంపుచేయాలని కోరుతున్నాను. పన్నెండు వేల టీచర్ పోస్టులు వేకెంట్‌గా ఉన్నాయి. కాంగ్రెసుపార్టీ తమ ఎన్నికల మానిఫెస్టోలో తాము అధికారంలోకి వస్తే ఈ నియామకాలపైన ఉన్న బ్యాన్‌ను తొలగిస్తామని చెప్పాము - నాలుగు నెలలు అయింది. ఇంతవరకు బ్యాన్ లిఫ్ట్ చేయకపోవడంవల్ల ఖాళీలు అలాగే ఉన్నాయి - ఎప్పుడు లిఫ్ట్ చేస్తారు? కేవలం జిల్లా పరిషత్తు ఛైర్మన్లు తెలుగుదేశం వారు ఉన్నారనే, క్రెడిట్ వారికి వస్తుందని ఈ బ్యాన్ ఉంచుతున్నారా? రాజకీయ లబ్ధికొరకు చూడకుండా ఈ ఖాళీలను వెంటనే భర్తీ చేయాలని కోరుతున్నాను. ఆదిలాబాదు జిల్లాలో శిక్షణ పొందిన ఉపాధ్యాయులు లేకపోవడంవల్ల ఓరల్‌గా చెప్పారు ఇంటర్‌మీడియెట్‌ను మినిమమ్ క్వాలిఫికేషన్‌గా తీసుకుని వారికి కూడా ఇస్తామని. ట్రైనింగ్ అయినవారు తక్కువ ఉన్నారు కనుక డి.ఎస్.సి.లో ఇంటర్ మీడియట్‌ను మినిమమ్ క్వాలిఫికేషన్‌గా పెట్టాలని కోరుతున్నాను. గ్రాంట్ ఇన్ ఎయిడ్ విషయంలో ఎన్నో అవకతవకలు ప్రభుత్వ దృష్టికి వచ్చాయి. ప్రయివేటు సంస్థలు అయిదు సంవత్సరాలు పూర్తి చేస్తే గ్రాంటు అందరికీ ఇవ్వాలి.

గత ప్రభుత్వం రూ. 22 కోట్ల నుంచి 30 కోట్ల వరకు యీ గ్రాంట్ యిన్ ఎయిడ్ క్రింద యీ పద్దు పెంచడం జరిగింది. దాదాపు రూ. 60 కోట్ల వరకు ప్రయివేటు యిన్‌స్టిట్యూషన్స్‌కు గ్రాంట్ యిన్ ఎయిడ్ యిచ్చినారు. ఎందుచేతనంటే కొన్ని సంస్థలలో సంబంధిత అధికారులను, టీచర్లను హెరాస్ చేయడం ప్రభుత్వ దృష్టికి తీసుకుని వస్తున్నాను. మొత్తం గ్రాంట్‌తో కొన్ని పాఠశాలలు నడుపుతున్నారు. టీచర్లు లేరు. బిల్డింగ్స్‌లేవు. అయినా మనము గ్రాంట్ యిచ్చినప్పుడు ముఖ్యంగా ఎలిమెంటరీ పాఠశాలలు యెక్కడ ఉన్నా మెషినరీ ద్వారా కొన్ని స్కూల్స్ నడుపుతున్నారు. చింతపల్లి నియోజిక వర్గంలోని ప్రజలనుంచి అక్కడ స్కూల్స్ ప్రభుత్వం నుంచి నడపబడాలని డిమాండు ఉన్నప్పటికి గత ప్రభుత్వం జి.ఓ. పాస్ చేసినప్పటికీ మరల గ్రాంట్ యిన్ ఎయిడ్‌తో మొత్తం స్కూల్స్‌ను మరల మెషినరీస్‌కు అప్పగిస్తున్నారు. అక్కడ క్లియర్‌కట్‌గా ఎం.ఇ.ఓ. రికమెండు చేసినారు. చింతపల్లి నియోజకవర్గంలో కొన్ని స్కూల్స్‌లో యేవైతే దుర్వినియోగం జరిగిందో అక్కడ డి.ఇ.ఓ. కానీ సంబంధిత మండల ఎడ్యుకేషన్ అధికారి సిఫార్స్ చేసినప్పటికీ యీనాడు ప్రభుత్వ సంస్థలే నడపాలని కోరినప్పటికీ ప్రభుత్వం యిచ్చిన జి.ఓ.ను రద్దుచేసి మరల వాటిని మెషినరీకి యిచ్చినారు. మీకు అసలు చిత్తశుద్ధి ఉందా? అని అడుగుతున్నాను. గత ప్రభుత్వం యేవైతే మంచిని ప్రవేశపెట్టిందో దానిని రద్దుచేయడమే వారి ఉద్దేశ్యమా? కాకపోతే గత ప్రభుత్వం యిచ్చిన జి.ఓ. ప్రకారం ఆ స్కూల్స్ ప్రభుత్వపరంగా టేకప్ చేయాలని కోరుతున్నాను. గ్రాంట్ యిన్ ఎయిడ్‌తో నడపబడుతున్న ప్రయివేటు కళాశాలలు చాలా ఉన్నాయి. వాటిని యెందుకు టేకోవర్ చేయరు? బ్యాంకులు జాతీయం చేసినామని చెప్పుకుంటున్న మీ కాంగ్రెసు పార్టీ అధికారంలోకి వచ్చింది. కనుక గ్రాంటు యిన్ ఎయిడ్‌తో నడపబడేటటువంటి ప్రయివేటు కళాశాలలు టేకోవర్ చేయాలి. గ్రాంట్ యిన్ ఎయిడ్ క్రింద యేవైతే నడపబడుతున్నాయో అక్కడ ఫ్రాడ్ జరుగుచున్నచోట వాటిని ఆర్.ఆర్. యాక్టు క్రింద రికవరీ చేయాలి. అట్లాగే కాల్వ సూర్య నారాయణగుప్త భాగ్యనగర్ జూనియర్ కళాశాల ఉంది. అది మహిళా కళాశాల. అది గ్రాంట్ యిన్ ఎయిడ్‌తో నడుస్తున్నది. అక్కడ కరస్పాండెంట్ దాదాపు 5 సంవత్సరముల నుంచి లేకపోవడం, అక్కడ టీచర్లకు జీతాలు సక్రమంగా యివ్వకపోవడం, అక్కడ

మహిళా టీచర్స్‌కు ఉద్యోగ భద్రత విషయంలో అనుమానం రావడంమూలంగా అక్కడ పిల్లల సంఖ్య కూడా తగ్గిపోతున్నది. గతంలో వారు హయ్యరు ఎడ్యుకేషన్ మినిష్టరుగారిని కలవాలని ప్రయత్నించినప్పటికీ వారికి సమయం కుదరక యింటర్వ్యూ యివ్వలేదు. వారి రిప్రజంటేషను తమ ద్వారా మినిష్టరుగారికి పంపిస్తున్నాను.

(రిప్రజంటేషను సమర్పించడం జరిగింది)

ఇటువంటి యినిస్టిట్యూషన్స్ యేవైతే ఉన్నాయో వాటన్నిటిని టేకోవర్ చేయాలని మంత్రిగారిని కోరుతున్నాను. అంతేకాకుండా అనకాపల్లి ఆదినారాయణ మహిళా కళాశాలలో కూడా అక్కడ గ్రాంట్స్ మిస్ అని విజిలెన్స్ డైరెక్టరు, డైరెక్టరు హయ్యర్ ఎడ్యుకేషను ఎంక్వయిరీచేసి స్పెషల్ ఆఫీసరును పోస్టింగ్ చేయాలని సిఫార్స్ చేసినారు. సిఫార్స్ చేసినప్పటికీ యింతవరకు స్పెషల్ ఆఫీసరును పోస్టింగు చేయలేదు. వెంటనే వారిని పోస్టింగ్ చేయాలి. ఎందుచేతనంటే అక్కడ స్కాలర్‌షిప్స్ సంబంధిత అధికారి వెరిఫై చేయడానికి అక్కడకు వెడితే అక్కడ లక్షల కొలది రూపాయలు స్కాలర్‌షిప్స్ దుర్వినియోగం చేయాలని అక్కడ మేనేజ్‌మెంటుకు దురుద్దేశ్యం ఉండి అక్కడ వెరిఫికేషన్‌కు ఆ మేనేజ్‌మెంటు అంగీకరించలేదు. కనుక అక్కడ స్పెషల్ ఆఫీసరును వెంటనే పోస్టింగు చేయాలి. గ్రాంట్ యిన్ ఎయిడ్ క్రింద నడపబడుతున్న పాఠశాలలు, కళాశాలల్లో దుర్వినియోగం జరగకుండా తగినచర్యలు తీసుకోవాలి. ఏ విధంగా అయితే లెక్చరర్స్ పెన్షన్ త్రూ బ్యాంక్ యిస్తున్నామో అదే విధంగా యీ పద్ధతి యీ వ్యవస్థకు పెట్టాలి. అంతేకాకుండా యేవైతే ప్రయివేటు యిన్‌స్టిట్యూషన్స్ విమెన్స్ కాలేజీలు 3 సంవత్సరములు, బాలుర కాలేజీలు 5 సంవత్సరములు పైన పూర్తి చేసినవి ఉన్నాయో వాటికి గ్రాంట్ యిన్ ఎయిడ్ యివ్వటం లేదు. వీరికి గ్రాంట్ యిన్ ఎయిడ్ యివ్వాలి. దీనిని గురించి వారు సచివాలయం ముందు సత్యాగ్రహం చేస్తున్నారు. ఈ విధంగా గ్రాంట్ యిన్ ఎయిడ్ కోసం ఎదురు చూస్తున్నవి యెన్ని ఉన్నాయో మంత్రిగారు చెప్పాలి. అధ్యాపకులు దాదాపు కె.జి. నుండి పి.జి. వరకు 3 లక్షల మంది వీరి సంక్షేమం కొరకు జీతాలు, హెచ్.ఆర్.ఏ. విషయంలో శ్రద్ధ తీసుకోవాలి. వారు అసంతృప్తి చెందితే విద్యా ప్రమాణం దెబ్బతినే పరిస్థితి ఉంది. డి.ఇ.ఓ. ఆఫీసులో యెన్నో జిల్లాల్లో ముఖ్యంగా హైదరాబాదు డి.ఇ.ఓ. ఆఫీసులో చాలా అవినీతి పెరిగింది. పత్రికలలో కూడా వచ్చింది. గతంలో 5 సార్లు ఐదుగురిని సస్పెండు చేయడం జరిగింది. అయినప్పటికీ ఆ పైరవీలలో యింకా అవినీతి పెరిగి హైదరాబాదు డి.ఇ.ఓ. ఆఫీసులో యీ డెన్ ఫర్ కరప్షన్ ఫర్ పైరవీస్ అని చెప్పక తప్పదు. ఇటువంటి విషయాలలో మంత్రిగారు వారి దృష్టిని కేంద్రీకరించి అవినీతి జరగకుండా చూడాలి. అంతే కాకుండా యింటర్మీడియేట్ విద్యా విధానానికి వస్తే 3 లక్షల మంది విద్యార్థులు 400 కళాశాలల్లో చదువుతున్న విషయం మీకు తెలుసు. ఇంటర్మీడియేట్ స్థాయిలో ఒకేషనల్ కోర్సుకు గత ప్రభుత్వం 522 సెక్షన్స్ ప్రవేశపెట్టింది. 400 జూనియర్ కళాశాలల్లో 200 ప్రభుత్వానికి చెందినవి, 100 గ్రాంట్ యిన్ ఎయిడ్, 100 ప్రయివేటువి ఉన్నాయి. అక్కడ భవనాల శాంక్షన్ గురించి ప్రభుత్వం రీజినల్ లెవెల్‌లో రీజినల్ ఇంటర్మీడియేట్ ఆఫీసర్స్‌ను నియమించింది. అవి యే దశలో ఉన్నాయి మంత్రిగారు వివరించలేదు. ముఖ్యంగా జూనియర్ కళాశాలలు విషయానికి వస్తే తెలంగాణాలో, రాయలసీమలో చాలా తక్కువ ఉన్నాయి. తెలంగాణా జిల్లాలో వెనుకబడిన మహబూబ్‌నగర్, ఆదిలాబాద్, మెదక్ జిల్లాల్లో

కళాశాలలు విరివిగా స్థాపించాలని కోరుతున్నాను. అన్ని ప్రదేశాలలో ప్రభుత్వ కళాశాలలు స్థాపిస్తే ఆర్థికంగా అమలులో యిబ్బంది అని ఉద్దేశ్యంతో అప్పుడు దాదాపు 131 జూనియర్ కోఆపరేటివ్ కళాశాలలకు గత ప్రభుత్వం అనుమతి యివ్వడం జరిగింది. ఇప్పటి బడ్జెటులో యీ కోఆపరేటివ్ జూనియర్ కళాశాలలు యెన్ని ప్రవేశపెడతారు? దీనిలో చదువుతున్న ఎస్.సి., ఎస్.టి. అభ్యర్థులకు యిప్పటివరకు స్కాలర్‌షిప్స్ యివ్వడంలేదు. ఏ విధంగా ప్రభుత్వ సంస్థలలో చదువుతున్న విద్యార్థులకు స్కాలర్‌షిప్స్ యిస్తున్నామో అదేవిధంగా యీ కోఆపరేటివ్ రంగంలో చదువుతున్న విద్యార్థులకు స్కాలర్‌షిప్స్ ఎక్స్‌టెండ్‌చేసి యిందులోని 14,000 మందికి యీ ప్రోత్సాహకం కలుగజేయాలని కోరుతున్నాను. డిగ్రీ కళాశాలల విషయానికి వస్తే అక్కడ విద్యార్థుల సంఖ్య పెరుగుతోంది. అడ్మిషన్ సమస్య కూడా వస్తున్న విషయం మనకు తెలుసు. ముఖ్యంగా తెలంగాణా, రాయలసీమలో డిగ్రీ కళాశాలలు యెక్కువ ప్రవేశపెట్టాలి. అదీకాకుండా వృత్తి విద్యా కోర్సులు యెక్కువగా యేర్పాటు చేయాలి. ముఖ్యంగా మహిళలకు కళాశాలలు తెలంగాణాలో చాలా తక్కువగా ఉన్నాయి. ఆదిలాబాదు జిల్లాలో నిర్మల్‌లో 600 మంది మహిళలు చదువుతూ ఉంటే అక్కడ డిగ్రీ కళాశాలలు లేకపోవడంవల్ల వారు అక్కడ నుంచి హైదరాబాదుకు, నిజామాబాద్‌కుపోయి చదవవలసి వస్తున్నది. ఈ విధంగా యీ అసౌకర్యంకు గురి అవుతున్నారు. అందువల్ల ఆదిలాబాద్ జిల్లాలో కాని తెలంగాణాలో కానీ ముఖ్యంగా వెనుకబడిన జిల్లాల్లో మహిళలకు డిగ్రీ కళాశాలలు విరివిగా స్థాపించాలి. యు.జి.సి. స్కేల్స్ మొట్టమొదటిసారి గత ప్రభుత్వం సిఫార్స్ చేసిన విషయం మనకు తెలుసు. యు.జి.సి. స్కేల్స్ డైరెక్ట్‌గా కాలేజీకే రావడంవల్ల ఇక్కడున్న డి.హెచ్.ఇ.కి సంబంధం లేకపోవడంవల్ల యిబ్బంది అవుతున్నది. అదే విధంగా ఫెలోషిప్ అవార్డ్స్ కొరకు లెక్చరర్స్ నేరుగా యు.జి.సి. గ్రాంట్ కమీషన్‌కు అభ్యర్థన పెడితే అక్కడ నుంచి నేరుగా లెక్చరర్స్‌కు సెలక్షన్ రావడం జరిగింది. దీనిని గురించి ప్రభుత్వం చర్యలు తీసుకోవాలి. యు.జి.సి. ఎరియర్స్ పేమెంటు విషయంలో చాలా జాప్యం జరుగుతున్నది. గత ప్రభుత్వంలో యు.జి.సి. ఎరియర్స్ మొత్తం యిచ్చివేస్తే యీ ప్రభుత్వంలో ఆ ఎరియర్స్ పేమెంటు జరగడంలేదు. ఈ జాప్యం నివారించి వారికి అది త్వరగా యిప్పించాలి. డిగ్రీ కళాశాలల్లో యెక్కడయితే 6 సెక్షన్స్ ఉంటాయో అక్కడ సైన్స్ కోర్సులు ప్రవేశపెట్టాలి. డిగ్రీ కోర్సులో ఒన్ డిగ్రీ ఒన్ స్కిల్ అని ఆ పద్ధతి యింతకు ముందు ప్రభుత్వం ఆలోచన. దీనిని యెంతవరకు అమలు చేస్తారు? కళాశాల విద్యకు ప్లాన్‌లో 1989–90లో రూ.405.53 లక్షలు ఎలాట్ చేస్తే 1990–91లో రూ. 166.80 లక్షలు ఎలాట్ చేస్తినారు. ఈ విధంగా తగ్గించిన బడ్జెటుతో మీరు యే విధంగా యీ విద్యను యింప్రూవ్ [illegible] అడుగుతున్నాను. డిగ్రీ కళాశాలల్లో పి.జి. కోర్సును ప్రవేశపెట్టాలి. యూనివర్సిటీ విషయానికి వస్తే యూనివర్శిటీల స్వయం ప్రతిపత్తిని కాపాడుతామని మీరు అధికారంలోకి రాగానే పదేపదే ఉపన్యాసాలు యివ్వడం జరిగింది. గత టి.డి.పి. హయాంలో సార్వత్రిక విశ్వవిద్యాలయం, తెలుగు విశ్వవిద్యాలయం, పద్మావతి విమెన్ విశ్వ విద్యాలయము, మెడికల్ యూనివర్శిటీ మున్నగునవి స్థాపించిన ఘనత గత ప్రభుత్వానికే దక్కింది. తెలుగు యూనివర్శిటీ ఛాన్సలర్ నియామకానికి, గ్రాంట్స్ రిలీజ్‌కు సంబంధం ఉందా అని అడుగుతున్నాను. తెలుగు యూనివర్శిటీకి గ్రాంట్స్ రిలీజ్ గురించి మీ నాయకులే గొడవ చేసినారు. యు.జి.సి. ఫార్మాలిటీస్ పూర్తి చేయాలని చెప్పింది. ఆ ఫార్మాలిటీస్ అన్నీ పూర్తి చేసిన తరువాత యు.జి.సి. యీ యూనివర్శిటీని రికగ్నైజ్ చేసింది.

కాని ఎన్.టి.ఆర్.గారు ఛాన్సలర్‌గా ఉన్నారనే కారణంచేత నిధులు స్థంభించిన మాట వాస్తవంకాదు. కండిషన్స్ ఫుల్‌ఫిల్ చేసిన తర్వాతనే యు.జి.సి. రికగ్నైజ్ చేసినారు. అనవసరంగా మీరు రాద్ధాంతం చేసినారు. ఎన్.టి.ఆర్.గారు యెక్కడయితే ఛాన్సలర్‌గా ఉన్నారో దానిని తొలగించాలనే ఉద్దేశ్యంతో దీనికి తగిన ఆర్డినెన్స్‌లు అసెంబ్లీ సమావేశాలు జరిగే ముందు యెందుకు తీసుకుని రావలసి వచ్చింది? ఎందుచేతనంటే అసెంబ్లీ సమావేశాల విషయం ప్రకటించిన తర్వాత కూడా యీ ఆర్డినెన్స్‌లు అసెంబ్లీ సమావేశాలు ముందు దీనికి ఆర్డినెన్స్ యెందుకు తేవలసి వచ్చిందని అడుగుతున్నాను. అటానమస్ కాపాడుతామని చెప్పినవి చాలా నిదర్శనాలు ఉన్నాయి. ఈ విధంగా రాజకీయంగా జోక్యం చేసుకుని వాటి ప్రతిపత్తిని ఎట్లా కాపాడతారని అడుగుతున్నాను. వరంగల్లు, కాకతీయ యూనివర్శిటీలో 7వ ప్రణాళికలో ప్రొఫెసర్, లెక్చరర్స్ పోస్టులు రిక్రూట్‌మెంటు మార్చి 31 నాటికి పూర్తి కాకపోతే అవి మునిగిపోతాయని వారికి యింటర్‌వ్యూస్ కండక్టు చేయడం జరిగింది. ప్రభుత్వం అనుకున్న అభ్యర్థులు రాకపోవడంవల్ల ప్రభుత్వం అక్కడ వత్తిడి తెచ్చి అక్కడ అవి ఎస్.సి., ఎస్.టి.లకు కేటాయించిన పోస్టులు కాబట్టి వాటికి యెవరినీ రానివ్వవద్దు అని చెప్పడంవల్ల వైస్ ఛాన్సలర్ దొరైస్వామిగారు రాజీనామా చేసినారని వరంగల్లులో అనుకుంటున్నారు. దానిని గురించి వివరణ కావాలి. వారు రాజీనామాచేసిన కొన్ని గంటలలోనే యిన్‌చార్జి వైస్ ఛాన్సలర్‌గా నారాయణరెడ్డిగారిని నియామకం అసాధారణం కాదా అని అడుగుతున్నాను. ఎస్.వి. యూనివర్శిటీలో మంత్రులకు సన్మానాలు జరిగినాయి. అట్లాగే ఉస్మానియా యూనివర్శిటీలో సన్మానాలు జరిగినాయి. యివన్నీ అటానమస్ ప్రతిపత్తి కాపాడడానికా అని అడుగుతున్నాను. సెనేట్, సిండికేట్‌లకు యిన్‌డైరెక్టు ఎలక్షన్ ఉంటే మంచిదని భావిస్తున్నాను. అట్లాగే ఆంధ్రా యూనివర్శిటీలో పోస్టింగ్స్ విషయంలో కొంతమందికి పోస్టింగ్స్ యిచ్చినారు. కొంతమందికి పోస్టింగ్స్ యివ్వలేదు. పోస్టింగ్స్ యివ్వని వారికి యెప్పటిలోగా యిస్తారో చెప్పాలి. పోస్టు గ్రాడ్యుయేట్ సెంటరు రంగారెడ్డి జిల్లా వికారాబాదులో గత ప్లాను బడ్జెట్‌లో కేటాయించడం జరిగింది. దానిని ఇమిడియేట్‌గా ప్రారంభించాలని కోరుతున్నాను. అదిలాబాదు జిల్లా నిర్మల్‌లో గత ప్రభుత్వం ఇంగ్లీషు పోస్టు గ్రాడ్యుయేట్ సెంటరు ప్రవేశపెట్టారు. అప్పుడు లెక్చరర్లు లేటుగా రావడంవలన స్టూడెంట్స్ చాలామంది రాకుండా పోయారు. ప్రొఫెసరు ఎపాయంట్‌మెంట్ లేట్‌గా జరగడంవలన వచ్చే స్టూడెంట్స్ రాకుండా పోయారు. గత ప్రభుత్వము సోషియాలజీ, పబ్లిక్ ఎడ్మినిస్ట్రేషను, పొలిటికల్ సైన్సు పోస్టు గ్రాడ్యుయేట్ కోర్సులకు అనుమతి యివ్వడం జరిగింది. తరువాత ఉస్మానియా యూనివర్సిటీ నుంచి కాకతీయ యూనివర్సిటీకి మార్చడం వలన పేచీలు ఏర్పడినవి. ఈ కోర్సులలో ఎకడమిక్ ఇయరు పాడైపోకుండా లెక్చరర్లను వెంటనే నియమించి స్టూడెంట్స్ ఎక్కడకు పోకుండా ఆయా కోర్సులు వెంటనే ప్రారంభించవలసిందిగా కోరుతున్నాను. రాష్ట్రములో కేంద్రీ విద్యా విధానమునుసరించి 1986 సంవత్సరములో జాతీయ విద్యా కేంద్రము ఆధారంగా రాష్ట్ర ఉన్నత విద్యాపరిషత్తు స్థాపించబడింది. యిందులో సిబ్బంది నియామకము, వీరికి ఖర్చులు ఎక్కడ నుంచి యివ్వాలో చూపించ కుండా వారికి బోనస్ చూపించకుండా ఈ ఉన్నత విద్యాపరిషత్తుకు ఎటువంటి కేటాయింపులు చూపించలేదు. ప్రయివేటు కళాశాలలకు, ఎయిడెడ్ కళాశాలలకు ఈ పరిషత్తే వనరులు, నిధులు సమకూర్చే అధికారం ఉంది. కాబట్టి దీనికి ఇమిడియేట్ ఆ అధికారం కల్పించాలని

మంత్రిగారిని డిమాండు చేస్తున్నాను. పాఠ్యపుస్తకాల ముద్రణ విషయంలో 1989-90 సంవత్సరములో ప్రణాళిక క్రింద 14.67 లక్షల రూపాయలు కేటాయించితే 1990-91 సంవత్సరానికి ఏమీ కేటాయించకపోవడం అనేది చాలా శోచనీయమైన విషయమని తెలియ చేస్తున్నాను. తెలుగు, ఉర్దూ పాఠ్యగ్రంథాలు ముద్రించడం కాకుండా ఒకటవ తరగతి నుంచి 10వ తరగతివరకు గల పాఠ్యపుస్తకాలు ఈ ముద్రణాలయాల ద్వారా ముద్రించి కార్మికులకు పని కల్పించాలని వారికి భద్రత కల్పించాలని కోరుతున్నాను. అభ్యుదయ పాఠశాలల విషయంలో - రెసిడెన్షియల్ స్కూల్సు రిజల్ట్సు బాగానే ఉన్నాయని మీరు పత్రికలలో ప్రకటనలు యిస్తున్నారు. యిటు అభ్యుదయ పాఠశాలల విషయం ఎందుకు అవసరం వచ్చింది? గురుకులాలను సెంట్రలైజ్ చేసి, స్ట్రీమ్‌లైన్‌చేసి భవనాలు లేనిచోట భవనాలు కట్టించి - తెలంగాణా జిల్లాలో నిర్మల్, బెల్లంపల్లిలలో స్వంత భవనాలు గురించి ఇమిడియేట్‌గా డబ్బులు కేటాయించాలని కోరుతున్నాను. అనియత విద్య గురించి కేంద్ర ప్రభుత్వము 766-23 లక్షలు కేటాయించితే రాష్ట్ర ప్రభుత్వము 580 లక్షలు కేటా యించడం చాలా శోచనీయం. అనియత విద్యాకేంద్రాలు 28,700 సెంటర్సు ఉన్నాయి. యివి సక్రమంగా నడిపించాలని అందుకు నిధులు కేటాయించాలని కోరుతున్నాను. విజ్ఞాన శాస్త్రము గురించి కేంద్ర ప్రభుత్వము 4,52,44,330 రూపాయలు కేటాయించితే రాష్ట్ర ప్రభుత్వము 24,355 రూపాయలు మాచింగ్ గ్రాంటుగా యివ్వడం అనేది చాలా శోచనీయమైన విషయమని చాలా సిగ్గుచేటు అని మనవి చేస్తున్నాను. తెలంగాణా జిల్లాలో విజ్ఞాన శాస్త్రానికి సంబంధించి వృత్తిపరమైన విద్యను పునరుద్ధరించాలని కోరుతున్నాను. పర్యావరణ విద్య గురించి తీసుకుంటే 1989-90 సంవత్సరానికి 22 కోట్ల 50 లక్షల రూపాయలు కేటాయించితే 1990-91 సంవత్సరానికి 5.5 లక్షల రూపాయలు కేటా యించడం దురదృష్టకరం. దీనికి ఎలోకేషను ఎక్కువ చేయాలని కోరుతున్నాను. వయోజన విద్య గురించి చూసినట్లయితే గత ప్రభుత్వము 13,750 సెంటర్సు 15 నుంచి 30 సంవత్సరాల వారికి విద్య గరిపే నిమిత్తం ప్రోత్సహించాలని అనాడు 20 పాయింట్సు ప్రయారిటీ మీద ప్రవేశపెడితే వీరి గురించి ఎడిషనల్‌గా మీరు ఏదైనా మెన్షన్ చేశారా? చదువుకోని 15 నుంచి 30 సంవత్సరాల వయస్సుగల నిరక్షరాస్యులు ఎవరు ఉన్నారో వారి గురించి మీరు ఏమి చేశారో వారి మీద మీకు ప్రేమ ఎంతవరకు ఉందో గుర్తు చేసుకోవాలి. స్వచ్ఛంద సేవా సంస్థలు గురించి సక్రమమైన ఆడిట్ నిర్వహించడం లేదని మనవి చేస్తున్నాను. వయోజన విద్య గురించి డబ్బులు మంజూరు చేస్తున్నారు. వాటికి సక్రమమైన ఆడిట్ నిర్వహించాలని మనవి చేస్తున్నాను. 56 టోటల్ గిరిజన ప్రయారిటీస్‌లో, 26 టి.డి. ప్రయారిటీస్ ప్రవేశపెట్టడం జరిగింది. ఎడిషనల్‌గా ప్రయారిటీ ఏమీ యివ్వలేదు. ఉర్దూ భాషా ఆందోళన విషయంలో - ఉర్దూ బచావో - ఉర్దూ సేవ్ - అంటూ ఎన్నో ఉపన్యాసాలు యిచ్చి మీ పార్టీ అధికారములోనికి రాగానే ఉర్దూ భాష గురించి గానీ, ఉర్దూ పోస్టులు గురించిగానీ, మీరు ఏమీ ఎలోకేషను చేయకపోవడం అనేది ఉర్దూ భాషపట్ల మీకు ఎంత ప్రేమ ఉన్నదో యిది ఒక నిదర్శనమని మనవి చేస్తున్నాను. ఉర్దూ టీచర్సు పోస్టులు 2000 దాకా ఫిలప్ చేయాలి. ఆ పోస్టులు వెంటనే ఫిలప్ చేయాలి. టి.డి.ఎ. విషయంలో యాజమానులు జోలికి పోకుండా నేరుగా ఫీజులు చెల్లించిన వారికి పరీక్షలు నిర్వహించాలి. 35 మందికి కూడా పరీక్షలు నిర్వహించలేని ప్రభుత్వము ఒక ప్రభుత్వమా అని అడుగుతున్నాను. బి.ఇడి. కళాశాలలు ప్రతి జిల్లాకు పెట్టాలి. జీరో అవర్‌లో బి.ఇడి. ఎగ్జామినేషన్సు పెట్టాలని నర్సయ్యగారు కోరారు. అన్ని జిల్లాలలో

బి.ఇడి ఎగ్జామినేషన్సు కండక్టు చేయాలి. నెల్లూరు జిల్లాలో బి.ఇడి ఎగ్జామినేషన్సు నిర్వహించాలని అక్కడ 450 మంది స్టూడెంట్స్ నిరహారదీక్ష చేస్తున్నారని, వారికి విద్యా సంవత్సరం పాడవకుండా వారికి పరీక్షలు నిర్వహించాలని కోరుతున్నాను. రవీంద్ర భారతి వ్యవహారాలలో కొత్త ప్రభుత్వం వచ్చిన తరువాత అక్కడ విధానాలు మార్చివేశారు. దాని కార్యదర్శి 20-12-1989వ తేదీన నివేదిక సమర్పించడం జరిగింది. రవీంద్రభారతి విషయంలో కొత్త ప్రభుత్వం వచ్చిన తరువాత లేని నిర్ణయాలు తీసుకోవడం, లేని సాంప్రదాయాలు నెలకొల్పడం జరిగింది. ప్రభుత్వం తరఫున ఒత్తిడులు రావడంతో అదివరకు ఫిక్స్ చేసినటువంటి డేట్స్ మార్చడం జరుగుతున్నది. యస్.ఐ.సి.ఎ.; యూత్ కాంగ్రెసు పార్టీ నిర్వహించిన విషయాన్ని సభ దృష్టికి తీసుకుని వస్తున్నాను. 3-12-89వ తేదీన, 10-12-89వ తేదీన వందలకొలది కాంగ్రెసు జండాలు నేషనల్ ఫ్లాగ్ ఎగరవలసిన స్థంభానికి ఎగరవేశారు. యిది ధర్మమా అని అడుగుతున్నాను. ప్రభుత్వ పలుకుబడితో అయిన వారికి ఎక్కువ పారితోషికాలు, కాని వారికి తక్కువ పారితోషికాలు యివ్వడం జరిగింది. కనుక అన్ని విషయాలలో - మీరు వృత్తిపరమైన విద్యలు, ఆడియో, వీడియో విద్య గురించి బడ్జెట్‌లో ఏమీ కేటాయింపులు చూపించకుండా స్వస్తి చెప్పారు. పేద విద్యార్థులకు ఉచితంగా యిచ్చే పాఠ్యపుస్తకాలు, దుస్తులు యివ్వడం రద్దుచేసినట్లు భావిస్తున్నాను. మీరు కుదించినటువంటి బడ్జెట్‌తో అక్షరాస్యతను ఎంతవరకు సాధిస్తారు. యిదివరకు ప్రభుత్వము విద్యగురించి 1000 కోట్ల రూపాయలు కేటాయించితే యీ ప్రభుత్వము కోత విధించింది. విద్యా విధానంపట్ల మీకు చిత్తశుద్ధి లేదని, మీరు పెట్టినటువంటి బడ్జెట్‌ను వ్యతిరేకిస్తూ, నాకు యీ అవకాశం యిచ్చినందులకు ధన్యవాదాలు అర్పిస్తున్నాను.

శ్రీ కె. రామచంద్రరావు (కొల్హాపూర్):- అధ్యక్షా, విద్యాశాఖపై ప్రవేశపెట్టిన డిమాండ్సు గురించి కొన్ని సూచనలు చేయదలచుకున్నాను. యిక్కడ తక్కువ అక్కడ ఎక్కువ అనే వివాదములోనికి పోకుండా విద్యావిధానంలో ఉన్నటువంటి లోపాలు, తీసుకుని రావలసినటువంటి మార్పులు గురించి మీతో మనవిచేస్తాను. బడ్జెట్‌లో Are there Priorities or not, that we will have to see ఆ లెక్కన చూస్తే సంక్రమించిన ఆర్థిక దుర్వవస్థవలన ప్రవేశపెట్టినటువంటి బడ్జెట్ డిమాండు ఉత్కృష్టమైనదని, ఉదాత్తమైనదని మనవి చేస్తున్నాను. విద్యావిధానం ఎక్కడకు తీసుకుని పోతున్నది? భావి తరాల వారిని ఏ మూలకు తోసుకుని పోతున్నదనే విషయాన్ని ఆలోచించాలని, ఆ అవసరం ఉందని మనవి చేస్తున్నాను. విద్యావిధానం పుణ్యమా అని విద్యాలయాల నుంచి వచ్చిన వారికి ఉద్యోగాలు దొరకక, నిరుద్యోగులై వారు బ్రతుకు గడపడానికి మార్గము లేక బజారులోపడి తిరుగుతూ ఉంటే - వారు క్రిమినల్స్, స్మగ్లర్స్, బ్లాక్‌మార్కెటీర్సు వైపు ఆకర్షించబడి సమాజంలో అన్ని విధాలా తప్పుడు విధానాల ద్వారా తమ జీవితాలను గడుపుకుంటున్న విషయం తమరికి తెలియని విషయం కాదు. వారు చదువుకుంటూ, ముందున్న అంధకారబంధురాన్ని ఊహించుకొని అట్లాగే వారు తీవ్రవాదంవైపు - ఎక్కడకో వెళ్ళిపోతున్నారు. కొల్హాపూరులో కోయిల గానాలు వినిపిస్తున్నాయి, ఆదిలాబాదు జిల్లాలో పులులు గాండ్రింపులు వినిపిస్తున్నాయి - యివన్నీ విద్యావిధానంలో లోపమువల్ల కాదా అని తమ ద్వారా ప్రభుత్వానికి విన్నవించుకుంటున్నాను. ఈ విషయంలో మనం సుదీర్ఘమైన ఆలోచన చేయకపోతే, ఈ పరిస్థితులలో మనం యీ విద్యావిధానంలో సమూలమైన మార్పు

తీసుకురాకపోతే, ఒక మౌలికమైన మార్పులు తీసుకువచ్చే అభిప్రాయం లేకపోతే యీ దేశాన్ని మనం ఏ వైపు తీసుకుపోతున్నాము? ఈ విద్యావిధానం మన లక్ష్యాలను సాధించ డానికి, మన బాగుకొరకు, ప్రగతి కొరకు పాటుపడుతున్నదా? ఈ సమాజ కళ్యాణంకొరకు పాటుపడుతున్నామా అని మీ ద్వారా ప్రభుత్వాన్ని ప్రశ్నిస్తున్నాను. ఇంతకు ముందు యీ డిమాండును ఇనిషియేట్ చేసినటువంటి మిత్రులు శ్రీ వేణుగోపాలాచారిగారు ఎన్నెన్నో అవకతవకల గురించి మాట్లాడారు. నేను వాటిజోలికి పోను. విమర్శలకు ప్రతివిమర్శలకు తావులేదు. రిక్రూటుమెంటులు బాన్ చేశారని, లిఫ్టు చేయలేదని వారు అన్నారు. అది వారికి తెలియదుకాబోలు, అది లిఫ్టు చేశారని మీద్వారా మనవి చేస్తున్నాను. ఏది ఏమయినా, యీ విద్యావిధానంలో ఏ రకమైన మార్పులు తీసుకురావాలనే విషయంపై ఎన్నో కమీషన్స్ వచ్చాయి. కొఠారి కమీషన్స్ సర్వేపల్లి రాధాకృష్ణన్ స్టడీ సర్కిల్స్‌వారి ఎన్నో రిపోర్టులు వచ్చాయి. ఆ నివేదికల మూలంగా మనం కొత్త మార్పులు చూస్తున్నామా? కనీసం విద్యార్థులలో ఏదైనా వికాసం చూస్తున్నామా అనేది ఆలోచించవలసిన తరుణం ఇది. విద్యార్థులలో కూడా ఏమీ మార్పురాలేదు. ఈనాడు చిన్న పిల్లలను చూడండి – 4, 5 సంవత్సరాల పిల్లలను చూస్తుంటే హృదయ విదారకంగా ఉంటుంది. వారు వీపులపై బరువు తీసుకునిపోతుంటే ఆ సందర్భంలో పిల్లల యొక్క బాధలు మీకు తెలియనివి ఏమీ కావు. పత్రికలలో వచ్చేటటువంటి కార్టూన్లు ఏ రకంగా ఉన్నాయో మీకు తెలుసు. గాడిదమోత, హమాలీల మోత అని రకరకాల మోతలు అని కార్టూన్లు వేసి అవహేళన చూస్తున్నటువంటి ఉదంతాలు మీకు తెలియనివి కావు. అందుకే విద్యామంత్రిణిగారిని అడుగుతున్నాను. ఈ బరువులు తగ్గించే మార్గం ఏమైనా ఉందా? అంతేకాకుండా, కరిక్యులం విషయానికి వస్తే వలస విధానంలో ఏదో లార్డు మెకాలే ఆనాడు నిర్వచించిన వలస విధానాలను ఇప్పటికీ రూపొందించుకుంటున్నాం. ఆ పాఠ్యంశాలు ప్రతి సంవత్సరం మారుతూ ఉన్నాయి. సంవత్సరానికి ఒకసారి టెక్స్టు బుక్స్ వస్తున్నాయి. బడులు తెరిచిన తరువాత రెండు, మూడు మాసాలకు టెక్స్టు బుక్స్ అందిస్తే సిలబస్ పూర్తికాకుండా, అధ్యాపకులు పూర్తి చేయలేక, అర్థం చేసుకోలేక, అవగాహన చేసుకోలేక విద్యార్థులు ఆ పాఠ్యాంశాలను నేర్చుకునేటటువంటి స్థితిలో లేక పరీక్షలలో మాస్ కాపీలు కొట్టడం, తప్పుడు విధానాలకు గురి అవుతున్నారనే విషయాన్ని మనవి చేస్తున్నాను. ఒక సంవత్సరంకాక, మూడు సంవత్సరాలకు ఒకసారి కనీసం యీ పాఠ్యాంశాలను ఉండే విధంగా సిలబస్‌ను రూపొందిస్తే బాగుంటుంది ఏమో ఆలోచించవలసిందిగా విద్యామంత్రిని కోరుతున్నాను. ఈ అడ్‌హాకిజమ్ అనేది ఎస్‌స్పెషల్లీ ఇన్‌దిస్ ఏరియా యీజ్ వేరిమచ్ డిప్లొరబుల్ మిష్టర్ స్పీకర్ సార్. దీని గురించి బాగా దీర్ఘంగా ఆలోచించవలసిందిగా ప్రార్థిస్తున్నాను. విద్యార్థులు బస్సులో స్కూలుకు పోయేటప్పుడు ఆ పిల్లలు సంచులు వీపుపైన వేసుకుని, బజారులో ఉరుకుతూ, రద్దీగాఉన్న బస్సులో కడ్డీలు పట్టుకుని వెడుతుంటే బ్రేక్ వేసినప్పుడు కిందపడి ఏక్సిడెంట్లు కాకుండా కొన్ని సందర్భాలలో చనిపోయిన ఉదాంతాలు ఉన్నాయి. అందుకొరకు వారికి ప్రత్యేకమైన రవాణా సౌకర్యం కల్పించేటటువంటి ఆలోచన యీ ప్రభుత్వం చేస్తున్నదా? ఏది ఏమైనా యీ విధానం ఇంతవరకు పిల్లవానికి విద్యాలయాల నుంచి బయటికి వచ్చిన తరువాత వారి బ్రతుకుతెరువుకుగాని, పొట్ట నింపుకొనుటకుకాని, కాపురానికిగాని ఎంతవరకు తోడ్పడుతుందని ఆలోచించినప్పుడు ఇది అంతా – ప్రపంచం అంతా శూన్యంగా కనిపిస్తుందని మీద్వారా ప్రభుత్వానికి మనవి చేస్తున్నాను. స్కిల్డు

ఎడ్యుకేషన్‌ను ప్రవేశపెట్టామంటున్నారు. ఐ.టి.ఐ.లు తెరిచామంటున్నారు. ఒకేషనల్ స్కూల్సు కాలేజెస్ తెరిచామంటున్నారు. అవన్నీ తెరిచారు బాగానేఉన్నది. వాటిని సాగ నీయండి. స్కిల్డు ఎడ్యుకేషన్ ఒక 6 మాసాలతో, 12 మాసాలతో పిల్లవాడు ప్రవీణుడు అవుతారా? కెన్ హి టికం ఎ స్పెషలైజ్డ్? కనుక, ఒక మిడిల్ స్కూలులో వానికి ఆసక్తి ఉన్న వృత్తిపై మనం చేర్పించి ఆ స్కిల్డుపై అతనికి అపేక్షకలిగే విధంగా ఆ స్కిల్డులో ప్రవేశపెట్టితే బాగుంటుంది. మిడిల్ స్కూలులో ప్రవేశపెడితే ఒక 4 సంవత్సరాల తరువాత అతను బయటపడితే, సెల్ఫ్ ఎంప్లాయిమెంటుతో తన జీవితాన్ని తాను గడపడానికి అవకాశం ఉంటుంది. యీ రకమైన ఆలోచన చేయకపోతే మనం ముందుకు చాలా ప్రమాదంలో పడిపోతాము అని ప్రభుత్వం అర్థం చేసుకోవలసిందిగా మనవిచేస్తున్నాను. క్వాలిటీ ఆఫ్ ఎడ్యుకేషన్ – ఎక్కడ ఉన్నది క్వాలిటీ ఆఫ్ ఎడ్యుకేషన్? ఒకసారి మనం పల్లెపల్లెలో, గ్రామీణ ప్రాంతంలో ఉన్న బడుగువర్గాల పిల్లలు పైకి రావాలనే ఉద్దేశ్యంతో యీ సమాజంలో నిమ్నతను తొలగించి, సమసమాజాన్ని తీసుకురావాలనే సంకల్పంతో ఆనాడు మనం సబ్సిడైజ్డ్ ఎడ్యుకేషన్ ఇవ్వడానికి ప్రభుత్వం ఉద్దేశించింది. సబ్సిడైజ్డ్ మీల్స్ ఇస్తున్నాము. క్లాత్స్, పుస్తకాలు కూడా ఇస్తున్నాము. ఇది ఎంతవరకు బాగు చేస్తున్నాము? ఎంతవరకు వారిని నిర్మాణంవైపు తీసుకుపోతున్నామని ఆలోచన చేయవలసి ఉంటుంది. హాస్టల్స్ చూడండి – హాస్టల్స్ హెవ్ టికం డెన్స్ ఆఫ్ క్రిమినల్స్ అక్కడ మనం పోతే, ఆ హాస్టల్స్ నిర్వహణలో ఉన్న లోపాలను చూస్తుంటే చాలా అసహ్యంగా, లోపభూయిష్టంగా ఉన్నాయి. వీటిని సరిదిద్దకపోతే విద్యార్థులు మన చేతికి రారని మనవి చేస్తున్నాను. అంతేకాక, ఈ హాస్టల్స్‌ను, వార్డెన్ పర్యవేక్షణలో పెట్టకుండా, సోషల్‌వెల్ఫేర్ పరిధిలో పెట్టకుండా హెడ్‌మాస్టరు నిర్వహిస్తే అప్పుడు ఒక క్రమశిక్షణ, సక్రమంగా చదువుకోవడానికి అన్ని విషయాలు సక్రమంగా కల్పించడానికి ఒక అజమాయిషీ సరిగా ఉంటుంది. ఈ విషయంలో ఆలోచించవలసిందిగా ప్రభుత్వాన్ని కోరుతున్నాను. వాటి నిర్వహణా లోపాలను తొలగించడానికి చాలా తొందరగా సంస్కరణలను తీసుకువచ్చి చేయకపోతే యీ హాస్టల్స్‌లోఉన్న విద్యార్థులు మన చేతికిరారు. ప్రొఫెషనల్ కాలేజెస్, మెడికల్ కాలెజెస్‌లో విక్టిమైజేషన్ చూస్తున్నాము. మెడికల్ కాలేజెస్‌లో ప్రొఫెసర్స్ ప్రాక్టికల్స్‌లో 50 పర్సెంటు మార్కులు ఇచ్చి, పాసు చేసుకుంటూ, బ్రిల్లియంట్ స్టూడెంట్సును ఫెయిల్ చేస్తున్న విధానం మీకు కూడా తెలుసు. యీ రకమైన ఉదంతాలు మెడికల్‌కాలేజీలలో జరుగుతున్నాయి. దీనిపై ఏదైనా ఆంక్షలు విధించి, ఆ ప్రొఫెసర్స్‌కు ఆ పవర్ ఇవ్వకుండా ఏదైనా మార్గం చూసి, విక్టిమైజేషన్ కాకుండా చూడవలసిందిగా మీతో మనవిచేస్తున్నాను. జూనియర్ కాలేజీలు తెరిచామంటున్నారు. వాటిల్లో లెక్చరర్స్ ఎక్కడున్నారు? ఉదాహరణకు కొల్హాపూర్‌లో జూనియర్ కాలేజీ ఒకటి ఉంది. చాలా సీనియారిటీ కలిగిన జూనియర్ కాలేజీ. అక్కడ ఎన్నో పోస్టులు వెకెంటు ఉన్నాయి. ఎంతోకాలంనుంచి, ఎన్నోసార్లు ఎన్నో నివేదికలు ఇచ్చినా యీ ప్రభుత్వానికి కన్ను కుట్టి నట్లుగా కూడా లేదు. ఇంగ్లీషు టీచర్స్, మాథమాటిక్స్ లెక్చరర్స్, తెలుగు లెక్చరర్స్ లేరు. మనం పిల్లవాణ్ణి ఉత్తీర్ణుడు కావాలని అంటున్నాము. ఈ రకమైన పరిస్థితుల్లో క్వాలిటీని ఎట్లా పెంచుతామూ? విద్యార్థులలో వికాసాన్ని తీసుకురాగలుగుతామా? దయచేసి జూనియర్ కాలేజీల్లో వెకెన్సీస్‌ను త్వరగా ఫిలప్ చేయాలని ప్రభుత్వాన్ని కోరుతున్నాను. అంతేకాకుండా, ఏదైనా బ్యాకువార్డు ఏరియాస్‌లో జూనియర్ కాలేజీగాని, డిగ్రీకాలేజీగాని ఓపెన్ చేయాలన్నప్పుడు కార్పస్‌ఫండు అడుగుతున్నారు. మా దగ్గర చాలా దారుణమైన

పరిస్థితుల్లో ఉన్నది. బ్యాకువార్డు ప్రాంతాలలో కూడా కార్పస్‌ఫండు లేకుండా మీరు ఒక డిగ్రీ కాలేజీని ఏర్పాటు చేయకపోతే ఆర్థికంగా వెనుకబడిన ప్రాంతంలో డిగ్రీ కాలేజీ ఎప్పుడు అవకాశం కలుగుతుందని అడుగుతున్నాను. రూరల్ ఎడ్యుకేషన్‌కు అర్బన్ ఎడ్యుకేషన్‌కు మధ్య ఉన్న గ్యాప్‌ను మీరు ఏరకంగా ఫిలప్‌చేస్తారు? ఎప్పుడు అయినా ఆలోచించారా? ఆలోచించిన పాపానపోయారా? రూరల్ ఎడ్యుకేషన్ పొందిన పిల్లవాడు, అర్బన్ ఎడ్యుకేషన్ పొందిన పిల్లవాడితో కంపీట్ కాగలుగుతున్నాడా? ఈనాడు ఐ.పి.ఎస్., ఐ.ఎ.ఎస్., ఆఫీసర్స్‌గా అర్బన్ ఎడ్యుకేషన్‌పొందినవాడే అవుతున్నాడు. రూరల్ ఎడ్యుకేషన్ పొందినవాడు అవుతున్నాడా అని మనవి చేస్తున్నాను. అందుకొరకు ఈ గాప్‌ని ఫిలప్ చేసే మేరకు ఆలోచించాలి. టీచర్ల పరిస్థితిని మెరుగుపరిచే విధానాన్ని చేపట్టాలి. టీచర్స్‌ని బాండెడ్ లేబరుగా ఏర్పాటు చేయడం బాగాలేదు. గత ప్రభుత్వం అట్లా టీచర్స్‌ని వేసింది. ఇప్పుడు ఈ ప్రభుత్వము దానిని తీసివేసినందుకు అభినందిస్తున్నాను. ఇక స్టూడెంటు టీచరు రేషియో, 50 స్టూడెంట్సుకి ఒక టీచరు అన్నారు. ఇప్పుడు 150 మంది 200 మంది ఉన్నారు ఒక టీచరుకి. అది ఎట్లా ఉంటుందో మీరే తెలుసుకోవాలి. కాబట్టి టీచరు ప్యూపిల్ రేషియో సరిచేసి టీచరు పోస్టులను పెంచి సరయిన విద్యావకాశాలు కల్పించాలని కోరుతున్నాను. ఇక కంటిజెన్సీ సంగతి. టీచర్ల జీతాలు పెరుగుతూ ఉన్నాయి, గ్రేడులు పెరుగుతూ ఉన్నాయి. కంటిన్‌జెన్సీ మాత్రము పెరగలేదు. 6 పర్సంటు మాత్రమే స్వీపర్లు ఉన్నారు. ఆరు నెలల నుంచి వారికి జీతాలు లేవు. ఈ కంటిన్‌జెన్సీ ఫండు లేకపోవడంవల్ల చాక్‌పీస్ కూడ కొనుక్కునే పరిస్థితి లేదు. రిజిష్టర్లు కూడా లేవు. ఈ ఇబ్బందిని తీర్చడానికి తగిన చర్యలు తీసుకోవలసిందిగా కోరుతూ నాకు ఈ అవకాశము ఇచ్చినందుకు ధన్యవాదాలు చెబుతూ శెలవు తీసుకుంటున్నాను.

శ్రీ మహమ్మద్ రజబ్ అలి (సుజాతనగర్):– అధ్యక్షా, విద్యాశాఖ డిమాండు మన రాష్ట్రంలో ఉన్నటువంటి జనాభాకి అనుగుణ్యంగా కేటాయింపులు జరగలేదు అనేటటువంటి అభిప్రాయంతో కొన్ని విషయాలు మీ ద్వారా ప్రభుత్వ దృష్టికి తీసుకురావడానికి ప్రయత్నం చేస్తున్నాను. దేశానికి స్వాతంత్ర్యం వచ్చి చాలా రోజులు అయినప్పటికి అనేక విద్యా విధానాలలో మార్పులు వచ్చినప్పటికి మన రాష్ట్రంలో నిరక్షరాస్యత తగ్గుదల కాకపోయినా నానాటికి పెరుగుతోంది అనే సత్యాన్ని మనందరము గుర్తించాము. సరే ఒకరి కంటే ఒకరు పెద్దపెద్ద ఎన్నికల వాగ్దానాలు చేసినప్పటికి తీరా అధికారంలోనికి వచ్చిన తరువాత ఈ విషయంలో చాల చిన్న చూపు చూస్తున్నారు అనేది అందరికి తెలుసు. భారతదేశంలో నూతన విధానం ద్వారా వచ్చినటువంటి మార్పులు యొక్క ప్రభావం ఆంధ్రదేశంలో కనబడడంలేదు. ఇక్కడ ఉన్నటువంటి జనాభా ప్రాతిపదికపైన ఈ విద్యకు కావలసిన న్యాయం చేకూరడంలేదు. న్యాయం చేకూర్చడంలో ప్రభుత్వం విఫలం చెందుతూ ఉంది. అది వారు ఇచ్చిన బడ్జెట్ వివరణ నోటులో చూస్తేనే అర్థము అవుతుంది. తాము అన్నటువంటి మాటలన్ని ప్రభుత్వము చేయలేనందువల్లనే ఈ డిమాండుపైన మేము కొన్ని నిర్దుష్టమైన కట్‌మోషన్సు కూడ పెట్టినాము. ఎందుకంటే న్యాయం జరగలేదు. ప్రభుత్వం ఎన్‌లైటెన్ కావాలి. ఆంధ్రదేశంలో విద్యా పెరుగుదల కావాలి అనే ఆశతో ఇచ్చాము కట్‌మోషన్సు. దీనికి ప్రధానమైన సాధ్యశ్యాలు ఏమిటంటే చదువుకున్న వారందరికి ఉపాధికల్పన చేయలేని దుస్థితి ఉంది. నిరుద్యోగులైనటువంటి అనేకమంది ప్రజానీకం నైరాశ్యముతో ఇతరదేశాలకుపోతే కొంతమంది మనదేశంలో ఆత్మహత్యలకు పాల్పడుతున్నారు. దేశంలోఉన్న అనేకమంది

ప్రజానీకానికి ఉపాధి చూపలేకపోయినా కనీసం దేశంలో వారికి ఉన్న విద్యతో ఉన్న ఉపాధితో చదువుచెబుతున్న టీచర్లకు కూడ సరి అయిన ఆదరణ కూడ మన ప్రభుత్వం చూపలేక పోతున్నది అనే విషయం నేను తమద్వారా ప్రభుత్వానికి మనవి చేస్తున్నాను. కొంచెం బాధపడినాకూడ అది అనవలసిన అవసరం ఉంది. మనం వారి ఎడల ఆదరణ ఏ విధంగా చూపుతున్నాము దానిని పటిష్టం చేయడానికి మన ఆలోచన ఎట్లా ఉంది అంటే ప్రాథమిక విద్యయెడల మనం చూపుతున్న మాటలు చాల పెద్దవి, గావుకేకలు కాని ఆచరణలో అవి అమలుకావడంలేదు. మన జనాభాని చూసినప్పుడు బాలురు, బాలికలు ఉన్న దామాషాలో ఉపాధ్యాయులు లేరు అన్న విషయం తాము ఇచ్చిన గణాంక లెక్కలలోనే ఉంది. అది సరిపోదు. మరి ఎప్పుడు దానిని పెంచుతారు, పెంచి వారికి విద్యాబుద్ధులు గరుపుతారు? విద్యకు ఇవ్వవలసిన ప్రాముఖ్యత ఇచ్చి చెప్పిన మాటలను అమలుచేయడానికి చిత్తశుద్ధి లేకపోతే ఎట్లా? అది ఆచరణలేదు అనే దానికి తార్కాణం. మన రాష్ట్రంలో ఇప్పటికి 25 వేల మంది ఉపాధ్యాములను ఖర్చే చేయకుండా అడ్డుపెట్టి ఉన్నారు. ఇక్కడ 50 మంది నుంచి వందమంది వరకు పిల్లలు ఉన్నారు, స్కూలు కూడ కట్టుకున్నాము స్వయంగా అందులో పంతులని వేయండి అని ఆర్తనాదం చేస్తున్నారు. విద్యపైన ఆర్తనాదం వస్తోంది. తిండి కోసం గూడుకోసం గుడ్డకోసం అనే ప్రభుత్వం పిల్లలకు కనీసం చదువుకు ఏర్పాటు చేయండి అని తలిదండ్రులు ఆర్తనాదం చేస్తున్నారు. ఆచరణ లోపిస్తున్నది. మీకు మెజారిటీ ఉంది మీరు చేసుకుంటారు, ఆమోదించుకుంటారు. కాని భావితరాల పిల్లలను మనంపాడు చేసిన వారము అవుతాము. కాబట్టి టీచర్సుని ఖర్చే చేయవలసిన అవసరం ఎంతైనా ఉంది. అధ్యక్షా, మండలానికి ఒక జూనియర్ కాలేజి ఇస్తామని అన్నారు. కాని లెక్కలు చూస్తేనే తెలుస్తూ ఉంది. ఇప్పుడు మన రాష్ట్రంలో చాలమంది హరిజనులు, గిరిజనులు ఉన్నారు. ఏజన్సీ ప్రాంతానికి అయినా మండలానికి ఒక జూనియర్ కాలేజీని మనంపెట్టే స్థితి ఉంటే చెప్పండి. దీనిని చెప్పలేకపోతే మేము ఒక జడపదార్థానికి చెప్పినట్లు ఉంటుంది కాని మరొకటి కాదు. అందరికి చేయలేకపోయినా కనీసం గిరిజన ప్రాంతానికి మీ ఖర్చుతో జూనియర్ కళాశాలను ఏర్పాటు చేయండి. ఆ స్పెషల్ టీచర్సు విషయం అడవికి వెన్నెల కాచినట్లు ఉంది. ఈ ఉపాధ్యాయులు వ్యవసాయదారులు సంపాదించుకునే రోజు కూలీకి సరిపడినంతకూడా సంపాదించుకోలేకపోతున్నారు. ఒక ఉపాధ్యాయుడు చదువుకొని అర్హతకలిగి టీచర్‌గా పనిచేస్తున్నప్పుడు వారి పదవులను రెగ్యులరైజ్ చేయవలసి ఉంటుంది. అట్లాగే వారికి పే ఫిక్సేషన్‌చేసి వారి జీతభత్యాలు యివ్వకపోతే వారు ఎండిపోతారు. వాడి పోతారు. అటువంటివారు పిల్లలకు ఏమి చదువులు చెప్పగలుగుతారు? కాబట్టి మంత్రిగారు యీ ఉపాధ్యాయుల సర్వీసెస్ రెగ్యులరైజేషన్ విషయంలో స్పష్టంగా ఆన్సర్ చేయాలి. మా ఆమోదాలు పొందాలి. మా అందరి సలహా వారు పొందాలి. వారిని సానుభూతితో చూసి వారి జీతభత్యాలు వారికందేట్లు చూడాలి. ఇప్పుడు మీ పార్టీ కాస్త ఉన్నత స్థితిలో ఉండి పరిపాలించిన పార్టీ. ఈ పార్ట్‌టైమ్ లెక్చరర్స్ విషయంలో జిల్లాలలో కాలేజీలలో చాలా కొరత ఉంది. దీనిమీద ప్రభుత్వ దృష్టికి చాలా పర్యాయాలు తీసుకురావడం జరిగింది. ఆ పార్ట్‌టైమ్ పోస్టులను ఖర్చే చేయడానికి ఏమి చర్యలు తీసుకుంటున్నారనేది మంత్రిగారు చెప్పాలి. కాలేజీలలోని పిల్లలు చదువులు చెప్పేవారు లేక అంధకార బంధురంలో ఉన్నారు. అటువంటి పరిస్థితులలో వారి బాధలను తీర్చకుండా యీ ఎడ్యుకేషన్ డిమాండును పాస్ చేసుకోవడం భావ్యంగా ఉందా? ఇప్పుడు యీ విధంగా యీ

టీచర్సుకు గాని మనలను ఎన్నుకున్న ప్రజలు యిబ్బందులు తీర్చకుండా ఓవర్‌టేక్‌చేసి మనం డిమాండులు పాస్ చేసుకోవచ్చును· కానీ మనలను అయిదు ఏళ్లపాటు యిక్కడ అసెంబ్లీలో ఉండడానికి ప్రజలు ఎన్నుకున్నారు· మరల అయిదు సంవత్సరాల తరువాత వారిదగ్గరకు పోయినప్పుడు మనం చేసిన పనులు వారు కౌంట్ చేస్తారు· ఆ ఆయుధం వారికి ఉంది· మనందరిని బొడ్డుకోసి బట్టలు విప్పి నిలబెడతారు· అందుకనే యీ పార్టుటైము లెక్చరర్స్ పోస్టులు వెంటనే భర్తీ చేయాలి· ఆ విధంగా కాలేజీలలో యీ లెక్చరర్స్ కొరతలేకుండా చేయాలి· ఇక రాష్ట్రంలో చదువుకునేవారి సంఖ్యతో పోలిస్తే ఉద్యోగముల సంఖ్య సరిపోవడంలేదు· అందువల్ల నిరుద్యోగముతో విద్యావంతులు బాధ పడుతున్నారు· ఈ నిరుద్యోగ సమస్య పెరిగిపోతున్నది· దానికొరకు యీ నిరుద్యోగులకు జీవనోపాధి కల్పించడానికిగాను యీ ప్రభుత్వం ఉత్పత్తి సాధనాలు పెంచుతూ వృత్తి విద్యా విధానాన్ని కాలేజీలలో, పాఠశాలలో ఏర్పాటుచేయాలి· అందువల్ల వారు ఉద్యోగములలో చేరి దేశానికి యీ సమాజానికి ఉపయోగపడతారు· వారు పనిచేయడానికి వీలు అవుతుంది· ఈ విద్యావిధానంలో నూతన విధానం లేక మనం ఏ డైరెక్షన్‌లో ప్రయాణం చేస్తున్నామనేది తెలియడంలేదు· ఇప్పుడు మంత్రిగారు ఏదో సమర్థించుకోవడానికి యిక్కడ పథకాలు ఏవో చెప్పడం కాదు· ఆచరణలో వాటిని చేపట్టే విధానం చేపడితే బాగుంటుంది· మంచిపనులు చేసినప్పుడు యీ డిమాండులను మేము వ్యతిరేకించము· మేము సమర్థించడానికి సిద్ధంగా ఉన్నాము· ముందుగా యీ ప్రభుత్వం యీ కొరతలను తీర్చమని కోరుతున్నాను· ఇప్పుడు యీ డిమాండులు మా ముందు పెడుతూ ఏవో కొన్ని పథకాలు ఆచరణలో అమలుకానివి పెట్టి వాటితోనే సంతృప్తి చెందమంటున్నాను· ఎవరో వీటిని సమర్థించడంకాదు· ఈ ఎడ్యుకేషన్ డిమాండ్సును ఎడ్యుకేటెడ్ పీపుల్ సమర్థించారా? లేదు కాబట్టి యీ ఎడ్యు కేషన్ అభివృద్ధి విషయంలో సక్రమంగా కేటాయింపులు పెంచాలని కోరుతున్నాను· అన్నింటికి ఖజానాలో డబ్బులు లేవంటూ ఎప్పుడూ శ్వేత పత్రమును ఎత్తుకొని పనులు జరపడంలేదు· కానీ మీరు నూతన విధానం తీసుకొని యీ బడ్జెటులోనును ఏ విధంగా భర్తీ చేస్తారు? ఖజానా ఖాళీగా ఉన్న ఫైనాన్స్ ఏ విధంగా పూడ్చుతారు అనేది ఆలోచించాలి· ఈ గడ్డు పరిస్థితిని ఎదుర్కోవడానికి యీ ప్రభుత్వం గట్టి ప్రయత్నం చేయాలి· మీరు నూతన శక్తిని తెచ్చుకొని పనిచేయాలి· మీరు యీ రాష్ట్రమును యిదివరకు 42 సంవత్సరాల నుంచి ఏకఛత్రాధిపత్యంగా పరిపాలన చేసినవారే· కానీ ఏదో కొద్దికాలంపాటు రాష్ట్రంలో మీరు ప్రభుత్వంలో లేకుండా గాప్ ఏర్పడింది· మీరు మరల ప్రభుత్వంలో ఉండి యీ చదువుకున్నవారి నోటిలో మట్టికొట్టకుండా పథకాలు వేయాలి· ఈ ఉద్యోగుల జీతభత్యాలు పెంచుతూ ఖాళీలు ఉన్నవి పూర్తిచేసి అర్హతగలవారికి రెగ్యులర్ ఉద్యోగాలు యివ్వాలి· అందుకు యీ ప్రభుత్వం వెనుకాడకూడదు·

శ్రీ కె· రోశయ్య:– ఇప్పుడు మేము వచ్చి 5 నెలలు కాలేదు· మమ్మలను రజబలీగారు శాపనార్థాలు పెడుతున్నారు· 5 ఏళ్ళు అయిన తరువాత ఏమైనా అంటే బాగుంటుంది·

శ్రీ వి· నాగేశ్వరరావు:– ఇంకా అయిదు సంవత్సరాలు కూడా రోశయ్యగారు ఉంటారని అనుకుంటున్నారా?

శ్రీ కె· రోశయ్య:– మేము నిస్సందేహంగా 5 సంవత్సరాలకాలం ప్రభుత్వం నడిపిస్తామని చెబుతున్నాను·

శ్రీ మహమ్మద్ రజబ అలి:- మీరు యీ ప్రభుత్వమును కొనసాగించాలనే మా కోరిక. కానీ యీ డిమాండులు ప్రభుత్వంవారు యీ సభకు సమర్పించినవి ఆదర్శప్రాయంగా లేవు. అందువల్ల యీ డిమాండులలో మౌలికమైన మార్పులు రావాలి. తరువాత మన నాయకులు ఎన్నికలలో చెప్పేమాటలు, ఆచరణలో చేసే పనులు వేరుగా ఉంటున్నాయి. ఎందు కంటే ఉర్దూ ఎకాడమీ మాట అంటున్నారు. దాని మాటలు నేను యీ అసెంబ్లీలో చాలా కాలంగా సభ్యుడిగా ఉంటూ వింటూనే ఉన్నాను. నేను ఉర్దూ భాషకు సంబంధించినవాడినైనా తెలుగులోనే మాట్లాడుతున్నాను. ఇక్కడ ప్రవేశపెట్టిన డిమాండ్లు 5 దఫాలు యీ శాసన సభకు ఎన్నికయి చూస్తూనే ఉన్నాను. హైదరాబాదులో 33 శాతం పాప్యులేషన్ ఉర్దూ భాషను మాట్లాడేవారిని దృష్టిలో పెట్టుకొని నేను చెబుతున్నాను. భాషాభివృద్ధికి, విద్యాభి వృద్ధికి స్వేచ్ఛ అనేది ఉండాలి. ఈ విషయం యితర దేశాలలోని విద్యావ్యాప్తిని గురించి పరిశీలించినప్పుడు మనకు అర్థం అవుతుంది. కాని యీ ప్రభుత్వవిధానం ఎట్లాగు ఉందంటే యీ ఉపాధ్యాయులను పండబెట్టే విధంగా కేటాయింపులు చేస్తున్నారు. వారి నాలుకలు ఎండిపోతున్నాయి. దేశ భాషలలో తెలుగుకు మంచి ప్రాముఖ్యత ఉన్నా దానిని బోధించే ఉపాధ్యాయులు ఎండిపోతున్నారు. ఉపాధ్యాయుల మేలుకొరకు మీరు వాగ్దానాలు చేసినా దానికొరకు సరైన బడ్జెటు కేటాయింపులు చేయడంలేదు. మీరు అన్న మాటలు నిలబెట్టుకోవడంలేదు. ఎన్నో నాన్ అఫీషియల్ రిజల్యూషన్స్ యీ అసెంబ్లీలో యీ విద్యా వ్యాప్తికొరకు ప్రవేశపెట్టాము. నా పేరుతో కూడా ఎన్నో ఉన్నాయి. మీరు యీ విద్యా విధానంలోని ప్రాముఖ్యత చూడకుండా ఉపాధ్యాయుల విషయంలో వాయిదాలు వేస్తున్నారు. మీరు ఇప్పుడు అయినా గుర్రక్క తిప్పుకొని పథకాలు సరిచేసుకుంటారా అంటే ఎక్కడవేసిన గొంగళి అక్కడే ఉన్నట్లు పనులు చేస్తున్నారు. ఈ మైనారిటీ వర్గాలు అభివృద్ధికి కృషి చేయాలని కోరుతున్నాను. ఈ మైనారిటీస్‌కు యిచ్చే డబ్బు కేటాయింపులు పెంచుకోవలసిన అవసరం ఉంది. మీరు కొన్ని పద్దులకు కేటాయింపులు చేసినా ఆ డబ్బును జిల్లాలలో ఖర్చు పెట్టడం జరగడంలేదు. ఖమ్మం జిల్లాలో పరిస్థితి చూస్తే నేను యీ విషయంలో ప్రభుత్వంతో కరెస్పాండెన్సు చేసాను. ఉపాధ్యాయుల పోస్టులను భర్తీ చేయడంలో ఉర్దూ పోస్టులను భర్తీ చేయడం విషయంలో డబ్బులేదనే సాకుతో సున్నా చుట్టడం జరిగింది.

మిస్టర్ డిప్యూటీ స్పీకర్:- ఇప్పుడు చౌహాన్‌గారు మాట్లాడవలసి ఉంది కాబట్టి వారికి కూడా కొన్ని పాయింట్లు చెప్పడానికి అవకాశం యిస్తూ మీరు ప్రసంగాన్ని పూర్తి చేయాలని కోరుతున్నాను.

శ్రీ మహమ్మద్ రజబ్ అలి:- మనరాష్ట్రం యొక్క ఆర్థిక పరిస్థితులు మీరు ఎన్ని కల్లబొల్లిమాటలు చెప్పినా దానికి అనుగుణ్యంగా, ప్రజానీకానికి అనుగుణ్యంగా మన పిల్లలను మనం విద్యావంతులను చేయడానికి ఏమాత్రం ఈ డిమాండ్ తోడ్పడడం లేదనే విషయాన్ని నేను మనవి చేస్తూ శెలవు తీసుకుంటున్నాను.

శ్రీ పి.వి. రంగారావు:- అధ్యక్షా, దాదాపు రెండు దశాబ్దాలుగా అంతర్లీనంగా చోటుచేసుకున్న ఆందోళన, ఆలోచనలు, ఆవేదనలు ముఖ్యంగా విద్యారంగముపై ఈ రోజు మీతో పంచుకొనే అవకాశం మీరు కలిగించినందుకు మీకు కృతజ్ఞతా అభినందనాలు. "Education is the dynamic side of philosophy. It is the

active aspect of philosophical belief, the practical means of realising the ideals of life." (James S. Ross - "On Educational Theory") తమసోమా జ్యోతిర్గమయ - అజ్ఞానం అనే అంధకారంలోంచి జ్ఞానమనే కాంతి పుంజములోకి నడిపించమని విద్య పరమావధి. తైత్తిరీయ ఉపనిషత్తులు విద్యయొక్క చరమ లక్ష్యాలు, అంతిమ ఆదర్శాలు ఈ విధంగా చెపుతాయి. సత్యం వధ, ధర్మం చర స్వాధ్యాయాన ప్రమదహ, ఆచార్య ప్రియం, ధనమామృతహ, ప్రజాతంతుమా సత్యాన్న ప్రమదతవ్యం, ధర్మాన్న ప్రమదతవ్యం, కుశలాన్న ప్రమదతవ్యం భూత్సవన ప్రమదతవ్యం, స్వాధ్యాయ ప్రవచనాభ్యం ప్రమదతవ్యం... సత్యం వచింపుము, ధర్మం ఆచరించుము, గురువులకు హితమొనర్పుము ధనము ఆర్జించుము. సత్యాన్ని కర్తవ్య లక్ష్యశుద్ధితో ఆచరణ చేయుము అని విద్యయొక్క లక్షణాలు, ఆశయాలు, లక్ష్యాలు ఈ తైత్తిరీయ ఉపనిషత్తులో కల్పించబడ్డాయి. మనిషి సంపూర్ణ వికాసానికి, సంతోషప్రదమైన మానవ జీవితానికి విద్య బోధకారిగా, హితకారిగా, ఉపయోగకారిగా, స్నేహితుడిగా ఉపయోగపడాలి. ఇది విద్య యొక్క అంతిమ లక్ష్యం. సుఖశాంతులతో వర్ధిల్లడానికి ఉపయోగపడే విద్య అవసరం. 1835లో లార్డ్ మెకాలే మనకు ఇచ్చిన ఆంగ్లేయ విద్యావిధానాన్ని మనం కొనసాగిస్తూ, స్వాతంత్ర్యం వచ్చిన తరువాత కొన్ని మార్పులు కాలానుగుణ్యంగా కొన్ని చేర్పులు మనము ఏర్పాటు చేసుకొన్నాము. మన రాజ్యాంగములో 45, 46, 41 పరిచ్ఛేదములలో విద్యకు అత్యున్నత స్థాయిలో రాజ్యాంగ రక్షణను కల్పించి ఈ దేశములో ఉన్న ప్రతి పౌరుడికి - ఉద్భవించిన ప్రతి పౌరుడికి, శిశోదయం నుంచి దశోదయం వరకు నిర్బంధ ప్రాథమిక విద్య ఇచ్చే లక్ష్యాన్ని మనము రాజ్యాంగములో చేర్చుకున్నాము. అయితే, శిశువు జననం నుండి తనను తాను తెలుసుకొని, తల్లి మాటలు నేర్చుకొని, తండ్రి చేతలుచూసి అనుకరించి సమాజములోఉన్న పరిస్థితులను అర్థం చేసుకొని ఒక భాషను - తల్లి భాషను ముందు నేర్చుకొని ప్రపంచములో అడుగిడతాడు. అయితే తన కాళ్ళమీద తాను నిలబడడానికి, డబ్బు సంపాదించడం ఒక్క దానికే విద్య కాకుండా తన తోటివారికి సహకారిగా ఉండి విద్యను అభ్యసించి తనకు తానుగా మాత్రమే కాకుండా తన రాష్ట్రానికి తన దేశానికి విశ్వజనీనతకు కూడా అప్పుడప్పుడు సహాయపడే ప్రయత్నం చేస్తాడు వసుధైక కుటుంబముగా - నేను ఉపోద్ఘాతం బంగాళాఖాతములా చెప్పదలచుకోలేదు. అయినా కొంత కనీస ఉపోద్ఘాతం లేకుండా ఈ చర్చను పూర్తిగా నిర్వహించడం కష్టం అనే ఉద్దేశముతో ఈ చిన్న నాలుగైదు వాక్యాలు చెప్పాను.

ఈరోజు మంత్రివర్యులు ప్రవేశపెట్టిన దానిలో దాదాపు వెయ్యి కోట్లకు మించిన బడ్జెటు విద్యాశాఖకు కేటాయింపబడింది. ఇందులో భాషాపరంగా గానీ, రాష్ట్రపరంగా గానీ, సామాజికపరంగా గానీ ఆందోళనకు గురి అవడానికి సమాజం సమాయత్తం అవుతున్న తరుణంలో విద్యయొక్క లక్షణాలను, లక్ష్యాలను కొంత పునశ్చరణ చేసుకొని వాటికి తగిన విధంగా మార్పు చేసుకోవలసిన అవసరం ఉందని నేను భావిస్తున్నాను. ముఖ్యంగా, మన రాష్ట్రములో అక్షరాస్యుల, నిరక్షరాస్యుల సంఖ్యను చాలా చక్కగా వారు ప్రవేశపెట్టడం జరిగింది. కానీ దానిలో ప్రాథమిక విద్యలో 72.93 లక్షల మంది ఈ రోజు ప్రాథమిక విద్యను అభ్యసిస్తున్నారు. వారికి ప్రాథమిక విద్య - విద్యార్థి దశ అతి ప్రాముఖ్యమైనది. ఆ ప్రాముఖ్యతను అర్థం చేసుకొని అనియత విద్యకు 6 సంవత్సరాల నుంచి 10 సంవత్సరాల వరకు, ఒకవేళ మధ్యలో విద్యార్థులు ఇంకో కార్యక్రమాలకు వెళ్ళిపోయినా మళ్ళీ

వారిని విద్యా స్రవంతిలోకి మార్చుకొనే అవకాశం కోసం ఈ అనియత విద్య పెట్టడం జరిగింది· ఇప్పుడే మా మిత్రులు ఒకరు ఒకటవ తరగతి పుస్తకం నాకు ఇవ్వడం జరిగింది· అందులో మాజీ ముఖ్యమంత్రిగారు "మీ వయస్సుకు తగిన విధంగా చదువు అవసరమని తాయిలములా ఈ వాచకం రుచిపడితే పై తరగతులలో ఈ రుచే అభిరుచి కావాలని, ఇదే నా కానుక" అని ఆయన అభినందనలతో ఉంది· అందులో అరవ పేజీలో వారాల గురించి ఇచ్చారు· దాని ఫోటో కాపీలు మీదగ్గర పంపిస్తున్నాను· ఆదివారంనాడు అరటి మొలచింది, సోమవారంనాడు సుడివేసి పెరిగింది, మంగళవారంనాడు మారాకు తొడిగింది, బుధ వారంనాడు పొట్టి గెలవేసింది, గురువారంనాడు గుబురులో దాగింది, శుక్రవారం చెకా చెకా గెలవేసి – శనివారం మరిచిపోయారు· అందరికి పంచినాము అరటి అత్తములు అబ్బాయి, అమ్మాయి అరటిపండ్లవిగో· అత్తములు అంటే ఏమిటో బహుశా వారికే అర్థం కావాలి· ఆరవపేజీలో ఏడు రోజులు ఉండవలసిన మొదటి తరగతి క్లాస్ పుస్తకములో ఆదివారం నుంచి శుక్రవారంవరకే ఉంది· శనివారం మరి శనిగ్రహం దగ్గరకు వెళ్లి పోయిందో ఏమో తెలియదు· ఈ కాపీ మీ దగ్గరకు పంపిస్తున్నాను·

(ఉపసభాపతికి అందజేశారు)

మొదటి వాచకంలోనే ఇన్ని తప్పులుంటే పరిస్థితి ఏమిటి? మాధ్యమిక స్థాయిలోగాని, ఉన్నత పాఠశాల స్థాయిలోగానీ, కళాశాల స్థాయిలోగానీ, విశ్వవిద్యాలయాల స్థాయిలోగానీ మనిషి సమగ్ర జీవితానికి ఉపయోగపడేవిధంగా విద్యాబోధన వుండాలి· కళాశాలలు-ఉద్యోగులను ప్రొడ్యూస్‌చేసే ఫ్యాక్టరీలుగా మారకుండా, గుమాస్తాలను మాత్రమే ఈ సమాజంలోకి తెచ్చే కర్మాగారాలుగా మారకుండా అంతిమ లక్ష్యాలను దృష్టిలో పెట్టుకొని, సమగ్ర జీవితాలని ఉపయోగపడే విధంగా విద్యావిధానాన్ని తీర్చిదిద్దవలసిన అవసరం ఉంది· ఎందుకంటే చదువుకొన్న ప్రతివాడూ ఉద్యోగాన్ని మాత్రమే ఆశిస్తే ఈ సమాజంలో అశాంతి తప్ప శాంతికి అవకాశంలేదు· కనుక చదువు అన్నది ఒక లక్ష్యంగా మాత్రమే కాకుండా ఆదర్శంగా కూడా ఉంటే సమాజం సమగ్రంగా అభివృద్ధి చెందే అవకాశం వుంటుంది· అంతేతప్ప వారానికి ఒక కళాశాల, రోజుకో కళాశాల, గంటకో కళాశాల ప్రారంభిస్తే ప్రయోజనంలేదు· కళాశాలలు ప్రారంభిస్తే రాష్ట్రంలోని అన్ని ప్రాంతాలలో ప్రారంభిస్తే బాగుంటుంది· కాని గత ఏడు సంవత్సరాలలో చూస్తే రాయలసీమలో ఎన్ని కళాశాలలు ప్రారంభించబడ్డాయి, ఆంధ్ర ప్రాంతంలో ఎన్ని కళాశాలలు ప్రారంభించబడ్డాయి, తెలంగాణా ప్రాంతంలో ఎన్ని కళాశాలలు ప్రారంభించబడ్డాయి అనేది ఒక్కసారి చూస్తే కళాశాలల ప్రారంభం విషయంలో తెలంగాణాకు మాత్రం న్యాయం జరిగిందని అనిపించడంలేదు· నిజామాబాదులో ఇప్పటివరకు ప్రభుత్వపరంగా ఒక్క కళాశాల కూడా ప్రారంభింపబడలేదంటే అతిశయోక్తికాదు· నా నియోజకవర్గమైన హనుమకొండలో కూడా గత ఏడు సంవత్సరాలుగా ఒక్క కళాశాల కూడా ప్రారంభింపబడలేదు· అంటే మనం విద్య విషయంలో ఎంత పక్షపాత వైఖరిని అనుసరిస్తున్నామో ఆలోచించండి· ప్రజల ముందుకు వెడితే ఇది గౌరవప్రదంగా వుండదని నేను భావిస్తున్నాను· ఇక విశ్వవిద్యాలయాల విషయానికి వస్తే అర్ధరాత్రి ఆలోచన వస్తే ఉదయం లేవగానే ఒక విశ్వవిద్యాలయాన్ని ప్రారంభిస్తే అది ప్రారంభించిన వారికి బాగానే వుంటుంది కానీ అందుకు విశ్వ విద్యాలయ గ్రాంట్స్ కమిషన్ నిబంధనలు ఒప్పుకోవు· యూనివర్సిటీ గ్రాంట్స్ కమీషన్‌యొక్క నిబంధనలు చూడండి· పేజీ 929 లో 12-ఎ లో

ఏమి పేర్కొన్నారో చూడండి. Prohibition regarding giving any grant to Universities not declared by the Commission అని అన్నారు. ఒకవేళ యూనివర్సిటీ గ్రాంట్స్ కమీషన్ గుర్తింపులేకపోతే దానినుంచి ఏవిధమైన గ్రాంట్స్ రావు. అదేవిధంగా - for the purpose of giving recognition, unless the commission has after satisfying itself as to such matters they may be prescribed, declared of such University to be left deserving without grant. For the prupose of ascertaining the financial needs of the University or its standards of teaching, examination and research, the commission may after consulting the University, may even with-hold the recognition. కనుక సమాజంయొక్క అవసరాలను గుర్తించకుండా, యు.జి.సి. పర్మిషన్ లేకుండా విశ్వ విద్యాలయాల ప్రారంభం గురించి హఠాత్తుగా అర్థరాత్రి ఆలోచనవస్తే సూర్యోదయానికల్లా ఒక విశ్వవిద్యాలయం ప్రారంభించడం, ఏ విధంగా ప్రతి రోజూ సూర్యోదయమవుతుందో అదేవిధంగా ప్రతిరోజూ ఒక విశ్వవిద్యాలయం ఉద్భవించడం సమాజానికి అంత గౌరవప్రదం కాదు. అలాంటి అర్థరాత్రి పూట ఉద్భవించిన విశ్వవిద్యాలయాలవల్ల - The right of confering and granting of degrees shall be exercised only by a University established of incorporated by order of the Central Act or Provincial Act... వాళ్ల ఇష్టంవచ్చినట్లు విశ్వవిద్యాలయాలు ప్రారంభిస్తే వాళ్ళు ఇచ్చిన డిగ్రీలను గుర్తించడానికి కూడా యూనివర్సిటీ గ్రాంట్స్ కమీషన్ నిరాకరించే అవకాశం ఉంది. ఈ వేళ ఒక పేపర్లో చూశాను - 'ఉసూరుమంటున్న చిరంజీవి సుఖీభవ' అని పేపర్లో వచ్చింది. 43,962 పాఠశాలలలో 1 నుంచి 5వ తరగతివరకు చదువుతున్న విద్యార్థులు 60 లక్షల మంది ఉన్నారు. వారికి ఒక ఆరోగ్యకేంద్రం ప్రారంభం చేయాలని గత ప్రభుత్వం అనుకొన్నది. విద్యార్థులకు ఉచిత దంత పరీక్ష, ఉచిత నేత్ర పరీక్ష, తదితర పరీక్షలు అక్కడవున్న పి.హెచ్.సి. డాక్టరే నిర్వహించి, వారికి మందులు కూడా అక్కడే ఏర్పాటుచేయాలని, ప్రతి శిశువుకు సంబంధించి ఒక రికార్డు కూడా పెట్టాలని ప్రయత్నం చేయడం జరిగింది. దీనికోసం 1985వ సంవత్సరంలో 3 కోట్ల రూపాయలు ఇవ్వడం జరిగింది. చిరంజీవి సుఖీభవ పథకంపై బడ్జెట్‌లో ఏమాత్రం దృష్టిని ఆకర్షించలేదు. మూడు సంవత్సరాలపాటు ఈ పథకం అమలు జరిపాక ప్రభుత్వం దృష్టి మరొక పథకంవైపు వెళ్లింది. పిల్లలకు ఏమాత్రం రక్షణ లేకుండా ఈ పథకం కొనసాగుతున్నది. దీనికి ఏమైనా ప్రత్యామ్నాయం ఏర్పాటుచేయడానికి గౌరవ మంత్రివర్యులు ఆలోచించాలని కోరుతున్నాను.

ఇకపోతే సాంస్కృతిక శాఖగురించి, కళలగురించి ఐదు నిమిషాలు చెప్పదలచుకొన్నాను. రామారావుగారు మా మాజీ స్నేహితులు. వారిని మాజీ స్నేహితులు అని ఎందుకు అంటున్నాను అంటే చిన్నప్పుడు వారి సినిమాలు చూసి వారిని సినిమా హీరోగా అభిమానించేవాడిని.

డాక్టర్ ఎస్. వేణుగోపాలాచారి:- స్నేహితులలో మాజీలు ఉండరు.

శ్రీ పి·వి· రంగారావు:– స్నేహితులలో మాజీలు వుంటారు, పార్టీలలో కూడా ఉంటారు· వారు కళా రంగానికి సంబంధించినవారు· కాబట్టి వారు అధికారంలోకి వచ్చిన తరువాత కళలకు చాలా ఔన్నత్యం వస్తుందని ఆశించిన వాళ్లలో నేనూ ఒకణ్ణి· కాని కళాకారుడు ముఖ్యమంత్రి అయిన తరువాత బహుశా కళలకు ఒక శనిగ్రహం పట్టినట్లు తయారైంది· మా ఊరిలో అంజనేయుడి వేషం వేసే కళాకారుడు ఉండేవాడు· 60 సంవత్సరాల క్రితం, మా తండ్రిగారికి 6, 7 సంవత్సరాల వయస్సువున్నప్పుడు ఆ కళాకారుడి వేషం చూసి ఆయన లంకా దహనంచేయడం చూసి ప్రభావితుడై మా నాయనగారు కూడా ఆయనలా పంచెకట్టుకొని ఒక గడ్డివామును తగలబెట్టడం జరిగింది· అలాంటి కళాకారుడికి కాంగ్రెస్ ప్రభుత్వం వున్నప్పుడు ముఖ్యమంత్రిగా వున్న అంజయ్యగారికి చెప్పి కళాకారుల పెన్షన్ ఇప్పించడం జరిగింది· కాని తెలుగుదేశం ప్రభుత్వం వచ్చాక ఆ కళాకారుడికి వృద్ధాప్యపెన్షన్ రాక ఆయన కదలలేని దయనీయ స్థితిలో మా ఊరిలో చనిపోవడం జరిగింది· శవదహనం చేయడానికి కూడా డబ్బులు లేకపోతే, ఆ శవం అట్లాగే మూడు రోజులపాటు వుంటే దానికి చీమలుపట్టడం జరిగింది· అలాంటి దయనీయ స్థితిలో ఒక కళాకారుడు మరణించడం జరిగింది, అంటే కళాకారుడిగా జీవితాన్ని ప్రారంభించి కోటానుకోట్లు సంపాదించిన రామారావుగారికి చాలా సిగ్గుచేటని నేను భావిస్తున్నాను; తలవంచుకొనే విషయంగా భావిస్తున్నాను· ఈ ప్రభుత్వం జిల్లాకు ఒక ఆడిటోరియం ప్రారంభిస్తుందని ఆశిస్తున్నాను· ఆడిటోరియముల నిర్మాణానికి ఈసారి కేవలం లక్షల రూపాయలు మాత్రమే ఇవ్వడం జరిగింది· వచ్చే సంవత్సరం బడ్జెట్‌లో అయినా కనీసం 70, 80 లక్షల రూపాయలు కేటాయించి ప్రతి జిల్లాలోనూ ఒక ఆడిటోరియం నిర్మిస్తే బాగుంటుంది· ఇకపోతే ఇక్కడ రవీంద్రభారతిలో ప్రోగ్రాం ఏర్పాటు చేయాలంటే 4, 5 వేల రూపాయలదాకా ఖర్చు అవుతోంది· అంత డబ్బు ఖర్చుపెట్టి ఏ నాటక కళాకారుడు ప్రోగ్రామ్స్ ఇవ్వడం సాధ్యంకాదు· కాబట్టి వీలైనంత త్వరగా రవీంద్ర భారతి రెంట్‌ను తగ్గించి కళాకారులు చక్కటి ప్రదర్శనలు ఇచ్చే అవకాశం కల్పించాలని కోరుతున్నాను· యువతీ యువకులు, విద్యార్థులు సమాజంలోని అశాంతి నుంచి కనీసం 3, 4 గంటల పాటైనా ప్రశాంత వాతావరణంలో గడిపేందుకు ఇలాంటి సాంస్కృతిక ప్రదర్శనలు తోడ్పడతాయి కాబట్టి సమాజంలో అశాంతిని కొంచమైనా తగ్గించే అవకాశం వుంటుందని మనవిచేస్తున్నాను· కొద్దిసేపైనా మనం అశాంతిని ఆపినవాళ్లం అవుతాము· అందువల్ల సాంస్కృతిక శాఖకు హెచ్చు మొత్తాన్ని కేటాయించవలసిన అవసరం వుందని ఈ సందర్భంలో మనవిచేస్తున్నాను· మనకు వున్న వెయ్యి కోట్ల రూపాయల బడ్జెట్‌లో కనీసం 10 కోట్ల రూపాయలైనా సాంస్కృతిక శాఖకు కేటాయించాలని కోరుతున్నాను· ఇక ఎకాడమీల విషయానికి వస్తే ఎకాడమీలను పునరుద్ధరించడం చాలా మంచిది· గత ప్రభుత్వం రద్దుల ప్రభుత్వంగా మారి అన్నింటితోపాటు ఎకాడమీలనుకూడా రద్దుచేసింది· అంజయ్యగారు ఆరు అణాల కూలీగావున్నా ముఖ్యమంత్రి అయ్యాక విశాలమైన మనసుతో కళలకు ఎంతోసేవ చేశారు· అదేవిధంగా ఈనాడు ముఖ్యమంత్రిగావున్న చెన్నారెడ్డిగారు 40 సంవత్సరాలనుంచి, అంటే నా చిన్నప్పటినుంచి నాకు తెలుసు· ఆయనకు కళలంటే ఎంతో ఇష్టం· ఆయన రెండవసారి ముఖ్యమంత్రి అయిన ఈ చారిత్రాత్మక తరుణంలో కళాకారులకు మళ్లీ మంచి భవిష్యత్తు వుంటుందని భావిస్తూ ఎకాడమీల పునరుద్ధరణ విషయం కూడా చెప్పదలచుకొన్నాను· ఎకాడమీలు అంటే రాజకీయంగా నిరుద్యోగులైన వారికి ఉద్యోగాలు ఇవ్వడానికో లేక వ్యక్తిగత స్నేహితులను ఉద్ధరించడానికో కాకుండా నిజమైన కళాకారులకు, సాహితీవేత్తలకు, సంగీతకారులకు చక్కని అవకాశం లభిస్తుందని

ఆశిస్తున్నాను. చాలాగొప్ప విషయం ఏమిటంటే ఈవాళ బాలమురళీకృష్ణగారు తిరిగి తన గాన మాధుర్యముతో ఆంధ్రప్రదేశ్ ప్రజల మనస్సులను ఉర్రూతలూగించడానికి, తిరిగి తన కార్యక్రమాన్ని ఈరోజే ప్రారంభించిన తరుణములో అకాడమీలను ప్రారంభించేటప్పుడు, ప్రభుత్వము ఇంతకుముందే అకాడమీలవల్ల జరిగిన లోపాలు ఏమిటి? ఏ విధంగా ఆ లోపాలను సవరించవలసిన అవసరముంది? వాటిని పునరుద్ధరించే సమయంలో ఆ లోపాలు తిరిగి రాకుండా సవరించవలసిన అవసరం వుందని నేను భావిస్తున్నాను.

క్రీడారంగములో, మనదేశంలోవున్న దాదాపు 80 కోట్ల మందిలో క్రీడాకారులు ఒకరు కూడా సియోల్‌లాంటి అంతర్జాతీయ స్పోర్ట్స్‌లో పార్టిసిపేట్ చేయలేదు. అది మన అనాశక్తి అని అనడంలేదు. కానీ చూపించ తగినంత ప్రోత్సాహముగానీ, ఇవ్వవలసిన సహాయాన్నిగానీ వారికి ఇవ్వడంలేదు. క్రీడాకారులకు ప్రతి జిల్లాలో ఒక ఆడిటోరియం మన లాల్ బహదూర్ స్టేడియం లాంటిది నిర్మించవలసిన అవసరం వుంది. వెయ్యి కోట్లు ఏ విధంగా ఖర్చు చేస్తాము? దాదాపు ప్రతి సంవత్సరం 1500 కోట్లు ఖర్చు చేస్తాము. కళలకు, క్రీడలకు ప్రత్యేకంగా ప్రతి సంవత్సరము 10 కోట్లు కళలకు, 10 కోట్లు క్రీడలకు ఖర్చు చేయాలని నేను కోరుతున్నాను. వాటిని అభివృద్ధిచేసి, చక్కటి క్రీడా కారులను తయారుచేయుటకు ప్రయత్నిస్తారని ఆశిస్తున్నాను.

మన భారతదేశములో, ఆంధ్రప్రదేశ్‌లో, కర్నాటకలో లిపి రెండు భాషలకు ఒకే రకమైన లిపిని తయారుచేయడానికి ప్రయత్నం చేస్తున్నారు. ఈ రెండు రాష్ట్రాలవారికి ఒకే లిపివుంటే — మొత్తం 14 రాష్ట్రాలకు 14 భాషలు వుండడం కంటే బహుశా ప్రయత్నంచేస్తే, ప్రతి రెండు రాష్ట్రాలకో లేక మూడు రాష్ట్రాలకో ఒక సంయుక్త లిపి ఒక కామన్ లిపి విషయంలో తగిన శ్రద్ధచూపి, కర్నాటక, ఆంధ్రప్రదేశ్‌లోని సాహితీపరులను సమావేశపరిచి, ఒక కామన్ లిపిని ఏర్పాటు చేయవలసిన అవసరముంది. ఈ అవకాశమిచ్చినందుకు హృదయ పూర్వక కృతజ్ఞతా పూర్వక అభినందనలు తెలియజేస్తూ సెలవు తీసుకుంటున్నాను.

శ్రీ డి. రాజగోపాల్:— అధ్యక్షా, ఈరోజు తాత్కాలిక పద్దులమీద గౌరవ సభ్యులు చాలామంది మాట్లాడారు. ఈ బడ్జెటు ప్రసంగములో మంత్రివర్యులు చెప్పినట్లుగా ఈ బడ్జెట్ ఎలొకేషన్‌చూస్తే, విద్యను మెరుగుపరచే అనుకూలమైన పరిస్థితులులేవని స్పష్టంగా కనిపిస్తున్నవి. ఒకమాటలో చెప్పాలంటే వివిధ విద్య నివేదికలను గతములోనివి చూచినట్లయితే, 1948లో రెండు కమీషన్లు లక్ష్మణస్వామి మొదలియార్ అధ్యక్షతన, రాధాక్రిష్ణన్‌గారి అధ్యక్షతన ఏర్పాటు చేయబడినవి. దీని ముఖ్యోద్దేశము ఏమంటే మన దేశములో అందరిని అక్షరాస్యులను చేయడం. 1948లో ఆనాటి ప్రభుత్వము వాటిని ఏర్పాటు చేయడం జరిగింది. వాస్తవంగా ఇప్పుడువున్న పరిస్థితి చూస్తే, 60 శాతంపైబడి నిరక్షరాస్యులు వున్నటువంటి దౌర్భాగ్యపు పరిస్థితి మనము చూస్తున్నాము. అదే సందర్భంలో 1964లో కొఠారి కమీషన్‌ను ఏర్పాటుచేస్తే, ఈ కమీషన్ 1966లో నివేదికను సమర్పించింది. దానియొక్క పరిస్థితి ఏమంటే, అందరికి విద్య అనేది ముఖ్యాంశము. కానీ వాస్తవంగా చూస్తే, మనదేశములో, మన రాష్ట్రములో వివిధ సంస్థలను మెరుగుపరుద్దా మంటే, వివిధ ప్రణాళికల క్రింద మొదటి ప్లాన్‌లో 5.3, సెకండ్ ప్లాన్‌లో 4.9, మూడవ ప్లాన్‌లో 3.3, నాలుగువ ప్లాన్‌లో 2.2, ఐదవ ప్లాన్‌లో 2.2, ఆరవ ప్లాన్‌లో 2.2, 7వ ప్లాన్‌లో 2.5 అంటే ఈ ప్రణాళికల బడ్జెటు కేటాయింపులు చూస్తే, ఇపుడున్న కాంగ్రెసు

పార్టీ ఆనాడు సెంట్రల్ అధికారంలో వుంది. ఒక మాటలో చెప్పాలంటే భారతదేశములోగానీ, మన రాష్ట్రములోగానీ, కేవలం నేతి బీరకాయలో నెయ్యి వుందని చెప్పే కబుర్లు తప్ప, ఈ బడ్జెటు ఎలొకేషన్ చూస్తే, విద్యను మెరుగుపరచే అవకాశం, మన రాష్ట్రములోగానీ, భారతదేశములోగానీ కాంగ్రెసుపార్టీ ప్రయత్నం చేయలేదనే విషయం ఈ బడ్జెటు ఎలొకేషన్ వల్ల తెలుస్తున్నది. ఆర్టికల్ 45 తమరికి తెలుసు. తమరు ఎడ్వకేట్ కూడా. రాజ్యాంగములో చెప్పింది ఏమిటంటే 6 సంవత్సరాల నుండి 11 సంవత్సరాలలోపున్న బాల బాలికలకు ఉచిత నిర్భంధ విద్యను నిర్దేశించింది. మన రాజ్యాంగ నిర్మాతలు ఆర్టికల్ 45ను పెట్టినా అనేక కమిషన్లను వేసినా, వాస్తవంగా విద్య ఎట్లా వుందంటే, కేవలం మాటల్లో తప్ప, ఆచరణలో లేదనేది బడ్జెటు ఎలొకేషన్‌చూస్తే విద్యను మెరుగుపరచే విధానం లేనట్లు అర్థమవుతున్నది. ఏ దేశములోనైనా, దేశముయొక్క పాలకవర్గముయొక్క అనుకూలతగా బడ్జెటు ఎలొకేషన్ వుంటుందనేది అర్థమవుతున్నది. స్వతంత్రము వచ్చి 40 ఏండ్ల తరువాత కూడా మన రాష్ట్రములోగానీ, దేశములోగానీ, సమాజ అవసరాల దృష్ట్యా, ప్రజల అవసరాల దృష్ట్యా, సాంకేతిక అవసరాల దృష్ట్యా, ఈ విద్య అభివృద్ధి అవ్వదని ఈ బడ్జెటునుబట్టి అర్థమవుతున్నది. ఒకమాటలో చెప్పాలంటే స్కూళ్ళకు, సెకండరీ స్కూళ్ళకు 6 నెలలకు 252 కోట్లు కేటాయించారు. బడ్జెటులో 27 లక్షలు మాత్రమే కేటాయించారు. ప్రయిమరీ స్కూళ్ళకు 163 లక్షలు కావలెనని చెప్పారు. కానీ బడ్జెటులో 30 లక్షలు మాత్రమే కేటాయించారు. నాన్ గవర్నమెంటు, డిగ్రీ కాలేజీలకు 1989-90లో 59.5 కోట్లు కేటాయిస్తే, 1990-91 సంవత్సరానికి 39.12 కోట్లు కేటాయించారు. ఇ.బి.సి. స్కాలర్‌షిప్స్ ఆర్థికపరమైన వెనుకబడిన విద్యార్థులకు 1989-90లో 210 లక్షలు కేటాయిస్తే, 1990-91లో 64 లక్షలు కేటాయించారు. అంటే ఎస్.సి. విద్యార్థులకు బుక్స్‌కు 1989-90లో 40 లక్షలు కేటాయిస్తే, 1990-91లో 25 లక్షలు కేటాయించారు. వీటిని బట్టి చూస్తే, కేవలం ఈ బడ్జెటు ఎలాట్‌మెంట్ విద్యార్థులయొక్క అభివృద్ధికి గాని, విద్యావకాశాన్ని మెరుగుపరచుటకు గాని వీలులేనట్లు అర్థమవుతున్నది. మన రాష్ట్రములో స్కూలు ఎడ్యుకేషన్, ప్రయిమరీ ఎడ్యుకేషన్. ఇంటర్మీడియట్, జూనియర్, డిగ్రీ కాలేజెస్, యూనివర్సిటీ ఒక భాగము, ప్రయిమరీ ఎడ్యుకేషన్ ఒక భాగము టెక్నికల్ ఎడ్యుకేషన్ ఒక భాగముగా వున్నాయి. ఆపరేషన్ బ్లాక్ బోర్డు స్కీము ప్రవేశపెట్టడం జరిగింది. ఈ స్కీముల్లో ఎన్.ఆర్.ఇ.సి. గ్రాంట్సు వున్నాయి. దీని క్రిందనే రాజీవ్ గాంధీగారు రోజ్‌గార్ యోజన ప్రవేశపెట్టారు. వీటిల్లో గ్రామాలలో చాలా స్కూళ్ళు సగానికి సగం కంప్లీట్ అయి, అనేక బిల్డింగ్స్ పూర్తి అయ్యాయి. కానీ ఆపరేషన్ బ్లాక్ బోర్డు స్కీములో కంప్లీట్ అయిన బిల్డింగ్స్ క్రింద ఎంత బడ్జెటు కేటాయించారు? అనేక గ్రామాలలో ఈ స్కీము క్రింద సంగిల్ టీచర్స్‌ను డబుల్ టీచర్సుగా చేయాలనే ఉద్దేశముతో అనేక బిల్డింగ్స్ ప్రారంభించారు. గ్రాంట్సు లేవు. పనులు ఆగిపోయాయి. బడ్జెటు ఎక్కడా లేదు. అభ్యుదయ పాఠశాలలు గౌరవనీయ ముఖ్యమంత్రి చెన్నారెడ్డిగారు 1979లో ప్రవేశ పెట్టారు. ఎన్.టి.రామారావుగారు వచ్చిన తరువాత, వాటిని రద్దు చేశారు. మరల వీరు వచ్చిన తరువాత ఇపుడు స్టార్టు చేశారు. అభ్యుదయ పాఠశాలలు విషయం ఏమిటంటే, అక్కడ రిలిజియస్ యాస్పెక్ట్సు ఎక్కువగా విద్యార్థులకు అనేక స్కూళ్ళలో చెబుతున్నట్లు తెలుస్తున్నది. అభ్యుదయ పాఠశాలల్లో అనేక మంది టీచర్లకు జీతాలు లేక ఇబ్బందులు పడుతున్నారు. జీతాలు లేకపోవడంతో వాళ్ళు పాఠాలు చెప్పే పరిస్థితిలో లేరు. అభ్యుదయ

పాఠశాలలను బాగా రన్ చేయాలంటే ఈ స్టేట్‌లోని ఆల్ టీచర్ యూనియన్ లీడర్స్‌ను పిలిచి, ఏ విధంగా చేస్తే బాగుంటుందో వారితో ఆలోచన చేయాలని కోరుతున్నాను.

ఒకేషనల్ కోర్సుకు సంబంధించి, క్వాలిఫయిడు టీచర్సులేక, అనేక స్కూళ్ళు నడుస్తున్నాయి. ఏ ఏ వాటికి ఏ ట్రేడ్స్ కావాలో ఆ ట్రేడ్స్ ఇవ్వకుండా, ఆ ఏరియాకు సంబంధము లేని ట్రేడ్స్ ఇవ్వడం జరుగుచున్నది. ఒకేషనల్ కోర్సులో ఎన్.టి.ఆర్. వున్నప్పుడు ఏమి చేశారంటే, అన్ని స్కూళ్ళు కలిపి, మండల్‌ను హెడ్‌క్వార్టర్‌చేసి, ఏర్పాటు చేశారు. దీనిమీద మీ విధానమేమి? ఎన్.టి.ఆర్. వున్నప్పుడు, ఒకేషనల్ కోర్సుకు సంబంధించి మండల్ హెడ్‌క్వార్టర్‌లో ఒక స్కూలునుపెట్టి నడిపించారు. దీనిమీద మీ విధానమేమి? పాత పద్ధతినే నడుపుతారా? లేక కొత్త పద్ధతిని ప్రవేశపెడతారా?

దృశ్య శ్రవణ విధానము టి.వీ.లు చూచినట్లయితే ఇది ఎంత దౌర్భాగ్యమంటే, స్కూళ్లలో టి.వీ.లు వచ్చాయి, అన్ని వచ్చాయి. బిల్డింగ్స్ వుంటే, తలుపులు వుండవు, కొన్నిచోట్ల బిల్డింగులు లేవు, అందువల్ల టి.వీ.లు కొన్నిచోట్ల సర్పంచ్‌ల ఇండ్లలో, లేక టీచర్ల ఇండ్లలో పెట్టేశారు.

50 స్పెసిఫిక్ ఫర్నిచర్, స్పెసిఫిక్ స్టాఫ్ లేకుండా దృశ్య శ్రవణ విధానం అనే స్కీమును ప్రవేశపెట్టడంవల్ల అనేక వ్యయ ప్రయాసలు కలుగుతున్నాయి. టి.వీ.ని పెట్టినప్పుడు ఖచ్చితంగా ఒక వాచ్‌మెన్, ఒక స్వీపర్, స్కూలు బిల్డింగు, తలుపులు అన్నీసరిగా పెట్టి చేయండి. అప్పుడు కొంతయినా ప్రయోజనకరంగా వుంటుంది. అలా కాకపోతే కేవలం టీచర్స్ ఇండ్లలోనో, సర్పంచ్‌ల ఇండ్లలోనో, టి.వీ.లు వుండిపోవడం తప్ప, అనుకున్న విధంగా ఉపయోగపడడం లేదు.

కంటింజెన్సీ ఫండ్ విషయం చూద్దాం. ప్రైమరీ స్కూల్సు విషయంలో నెససరీ ఫర్నిచర్, చాక్‌పీస్‌లు, బ్లాక్‌బోర్డులు, బిల్లలు లేక, కనీసం కూర్చోవడానికి గదులు కూడా లేక, చెట్లక్రింద, రోడ్ల ప్రక్కన అనేక స్కూల్సు నడవడం మనం చూస్తున్నాము. అటువంటి పరిస్థితులలో కంటింజెన్సీ ఫండ్‌ను పెంచకుండా 1974 పే స్కేల్సు ప్రకారం యిస్తున్న 6 శాతం ఫండ్సే యిప్పటికీ యిస్తున్నారు స్వీపర్స్ విషయంలో జీతాలను రూ.75 నుండి రూ. 150 కి, తరువాత రూ. 200 కి పెంచడం జరిగింది. కంటింజెన్సీ ఫండ్ మాత్రం పెంచకుండా 1974 పే స్కేల్సు ప్రకారమే 6 శాతం వుంచడంవల్ల, చాక్‌పీసెస్, బ్లాక్‌బోర్డులు, బిల్లలు, చివరకు క్లాస్ రూమ్స్‌కు రంగులు కూడా వేయించని పరిస్థితి నేడు ఏర్పడింది. స్వీపర్సు విషయంలో కూడా పూర్తి వేతనాలను యివ్వడం కోసం బడ్జెట్ ఎలాట్‌మెంట్‌లో వారికి సపరేట్‌గా ఎలొకేషన్ చేయవలసిందిగా కోరుతున్నాను. కంటింజెన్సీ ఫండ్‌ను యిప్పుడున్న ఆరు శాతం నుండి పది శాతానికి పెంచవలసిందిగా కోరుతున్నాను.

టెక్స్టు బుక్స్ విషయం తీసుకుందాం. ఇది చాలా ముఖ్యమైన యిష్యూ. టెక్స్టు బుక్స్ విషయం ఒక్క మాటలో చెప్పాలంటే, యస్.సి., బి.సి., యస్.టి. విద్యార్థులకు టెక్స్టు బుక్స్ ఫ్రీగా సరఫరా చేస్తామని ప్రభుత్వం చెబుతున్నప్పటికీ విద్యా సంవత్సరం మొదలై సగం గడిచిపోయిన తరువాతనే హాస్టల్స్‌కు కానీయండి. ఎలిమెంటరీ స్కూల్సుకు కానీయండి, హైస్కూల్సుకు కానివ్వండి అచ్చు పుస్తకాలు వస్తున్నాయి. అసలు ప్రభుత్వ

విధానం ఏమిటి? బుక్స్ కొనడానికి ఆర్థికంగా యిబ్బంది పడుతున్న వారిని ఆదుకోవడానికి, విద్యార్థులు చదువుకోవడానికి ఈ పథకం ప్రవేశపెట్టడం జరిగింది. కానీ ప్రభుత్వం ఏమి చేస్తోందంటే, విద్యా సంవత్సరం జూన్‌లో మొదలవుతే, ఎప్పుడో అక్టోబర్‌లోనో, నవంబర్ లోనో బుక్స్ యిస్తారు. ఇలా యివ్వడంవల్ల హాస్టల్ వార్డెన్స్, స్కూల్ టీచర్స్, బుక్స్ బయట పర్చేజ్ చేయడం జరుగుతోంది. నేను చెప్పేది ఏమంటే అచ్చు పుస్తకాలను సక్రమంగా యస్.సి.; యస్.టి., బి.సి.లకు ఒకటవ తరగతి నుండి పదవ తరగతి దాకా సకాలంలో, ఉచితంగా సరఫరా చేయవలసిందిగా కోరుతున్నాను. విద్యా సంవత్సరం మొదలు కాగానే ఖచ్చితంగా టెక్స్ట్ పుస్తకాలు విద్యార్థులకు అందేలా చూడాలి.

గవర్నమెంట్ ప్రెస్ విషయం చెబుతాను. గవర్నమెంట్ ప్రెస్ చాలా బిజీగా వున్నట్లుగా ప్రభుత్వం వారు చెబుతున్నారు. టెక్స్ట్ బుక్స్ ప్రింటింగ్‌తోబాటు అనేక ప్రభుత్వమునకు సంబంధించిన కార్యక్రమాలు కూడా వున్నందున టెక్స్ట్ బుక్స్ ప్రింట్ చేయలేకపోతున్నట్లుగా ప్రభుత్వం చెబుతోంది. 1989-90 సంవత్సరంలో 203.3 లక్షల పాఠ్య పుస్తకాలను గవర్నమెంట్ ప్రెస్ ప్రింట్ చేసింది. 12.9 లక్షల టెక్స్ట్ పుస్తకాలను ప్రైవేటు ప్రింటింగ్ ప్రెస్‌చేత ప్రింట్ చేయించింది. 1990-91 సంవత్సరానికి వచ్చేసరికి ఏమి చేశారంటే 156.8 లక్షల టెక్స్ట్‌బుక్స్ మాత్రమే ప్రభుత్వ ప్రింటింగ్ ప్రెస్‌లో యివ్వడానికి ప్రభుత్వం ఒప్పుకుంది. గత ప్రభుత్వం 203.3 లక్షల పాఠ్యపుస్తకాలను ప్రభుత్వ ముద్రణాలయంలో ప్రింట్ చేయగా, ఈ ప్రభుత్వం 1990-91 సంవత్సరానికి 156.8 లక్షల టెక్స్ట్ బుక్స్‌ను గవర్నమెంటు ప్రెస్‌కు యిచ్చి, 103.9 లక్షల టెక్స్ట్ బుక్స్‌ను ప్రైవేటు ప్రెస్‌కు యివ్వడానికి సిద్ధం అవుతోంది. ఈ బడ్జెటును బట్టి చూస్తే ఈ విషయం స్పష్టం అవుతోంది. దీనివల్ల 'బోఫోర్స్' కుంభకోణానికి మించిన కుంభకోణం యిందులో వుందేమో, అంతకుమించిన కమీషన్స్ వున్నాయేమో అనే అనుమానం కలుగుతోంది. గవర్నమెంట్ సెంట్రల్ ప్రెస్‌లో వున్న ఎక్విప్‌మెంట్‌ను ఉపయోగించకుండా, ఈనాడు ఆ ప్రెస్ ఖాళీగా వుంది. ప్రెస్ ఖాళీగా వున్నప్పటికీ, పాఠ్యపుస్తకాలను గవర్నమెంట్ ప్రెస్‌లో ప్రింట్ చేయించకుండా, ప్రైవేటు ప్రెస్‌లకు యివ్వడంవల్ల, విద్యార్థులకు, ప్రజలకు, మాకు కూడా (ఏం.ఎల్.ఏ.లకు) ఇందులో ఒకరకమైన కమీషన్ అందుతోందేమో అనే అనుమానం కలుగుతోంది. టెక్స్ట్ బుక్స్ అన్నింటినీ గవర్నమెంటు ప్రెస్‌లోనే ప్రింట్ చేయించవలసిందిగా మీ ద్వారా ప్రభుత్వాన్ని కోరుతున్నాను. ఎందుకంటే అనేక సంవత్సరాలుగావున్న ఎక్విప్‌మెంట్‌నంతా ఉపయోగించకుండా గవర్నమెంట్ ప్రెస్ ఖాళీగా వుంది. వెస్ట్ బెంగాల్, తమిళనాడు, కేరళ రాష్ట్రాల మాదిరిగా గవర్నమెంట్ ప్రెస్‌లో బిజీ వర్క్ వుంటే, ప్రైవేట్ ప్రెస్‌లనుండి టెండర్స్‌ను కాల్‌ఫర్‌చేసి, ఆ బుక్స్‌ను మీరే సరఫరా చేయండి. అలా చేయడంవల్ల, గవర్నమెంటు టెక్స్ట్ బుక్స్ ప్రింట్ చేయడం లేట్ చేయడం వల్ల, ప్రైవేటు ప్రెస్‌లవారు బ్రహ్మాండంగా ప్రింట్‌చేసి, బ్రహ్మాండంగా అమ్ముకునే పరిస్థితి వుండదు. గత ప్రభుత్వంలో మాదిరిగానే 203 లక్షల పుస్తకాలను గవర్నమెంట్ ప్రింటింగ్ ప్రెస్ ద్వారా ప్రింట్ చేయించండి. అదే సందర్భంగా ప్రైవేట్ ప్రెస్ ద్వారా టెక్స్ట్ బుక్స్ ప్రింట్ చేయాలంటే, కేరళ, వెస్ట్ బెంగాల్, తమిళనాడు మాదిరిగా టైటిల్‌ను గవర్నమెంట్ తరఫున వుంచుకొని, ప్రింట్ చేయించుకొని, కాపీరైట్ మాత్రం ప్రైవేటు ప్రెస్‌లవారికి యివ్వండి. గవర్నమెంట్ ప్రెస్ బిజీగా వుంటే, టెక్స్ట్ బుక్స్ ప్రింట్ చేసే టైమ్ లేకపోతే, టైటిల్ మీదగ్గర పెట్టుకొని, కావలసిన పుస్తకాలను ప్రింట్ చేయించి,

ఆ పుస్తకాలను ప్రభుత్వం ద్వారా సరఫరా చేయవలసిందిగా కోరుతున్నాను. అలా కాకుండా, ప్రైవేటు ప్రెస్‌లకు యిచ్చినట్లయితే, ఖచ్చితంగా ఏదో కొంత ఆశించి, కొంత అన్యాయంగా, అక్రమంగా సంపాదించడానికి, వారికి యిచ్చినట్లుగా అనుమానం కలుగుతుంది. కనుక పైన సూచించిన విధంగా చేయవలసిందిగా తమ ద్వారా ప్రభుత్వాన్ని కోరుతున్నాను.

అధ్యక్షా, స్కూల్స్ యిన్‌స్పెక్టర్స్ విషయం తీసుకుందాము. స్కూల్ యిన్‌స్పెక్టర్స్ మండల్ లెవెల్‌లో, అన్ని లెవెల్స్‌లో కూడా వున్నారు. వీరందరిపైన జిల్లా లెవెల్‌లో డి.ఇ.వో.గారు వున్నారు. ఏ పేటలో, ఏ గ్రామంలో, ఏ తాలూకాలో ఎక్కడ ఏయే స్కూల్సు వున్నాయో వారికి తెలియదు. ఎప్పుడూ చెకప్‌కు పోయే అవకాశం వారికి రాదు. ఆయన ఎప్పుడూ, ఎగ్జామినేషన్స్ ఎలా కండక్టు చేయాలో, పని విధానం ఎలా వుండాలో, అటువంటి విధానాలు తప్ప వాస్తవంగా డి.ఇ.వో.గారు స్కూల్సును తనిఖీ చేయడం లేదు. మేము చెప్పేది ఏమిటంటే తమిళనాడు, పశ్చిమబెంగాల్‌లో మాదిరిగా, జిల్లా పాలనా యంత్రాంగంలో కలెక్టర్ తరువాత ఆర్.డి.వో. వున్న విధంగా డి.యి.వో. తరువాత డివిజనల్ ఆఫీసర్, ఆ విధంగా ఒక ఆఫీసర్‌ను ఎపాయింట్ చేయండి. మండల్ లెవెల్‌లో అపాయింట్ చేయండి. ప్రతి స్కూలును చెకప్‌చేసి టీచర్స్ విద్యార్థులకు ఏ విధంగా చెబుతున్నారో, స్టాండర్డ్ ఏ విధంగా వుందో ఎంక్వయిరీ చేయకపోతే విద్యా విధానం సక్రమంగా వుండదు. ప్రస్తుతంవున్న స్కూల్స్ యిన్‌స్పెక్షన్ విధానం మారాలి. సిటీస్‌లో, టౌన్స్‌లో ఒకే కాంపౌండ్‌లో రెండు, మూడు కాన్వెంట్స్ పెట్టుకునే అధికారం ప్రభుత్వం యిస్తోంది. ఆటస్థలం, బాత్‌రూంలు, లెట్రిన్లు లేకుండా, బిల్డింగ్సు కట్టుకునే పరిస్థితి కూడా లేకుండా కొన్ని స్కూల్సు వుంటున్నాయి. ఒకే కాంపౌండ్‌లో రెండు, మూడు స్కూల్సు కట్టుకోవడానికి మీరు పర్మిషన్ యివ్వకుండా, ప్రభుత్వ రూల్సు ఫాలో అయిన వారికే పర్మిషన్ యివ్వండి. ప్రశ్న పత్రాల లీకేజ్ నుండి, బడ్జెట్‌ల లీకేజీ నుండి, ప్రభుత్వ విధానాల లీకేజీవరకు అనేక లీకేజీలను మనం చూస్తున్నాము. లీకేజ్ విషయంలో మంత్రులు రాజీనామాలు చేయడం కూడా మనం చూస్తున్నాము. పదవ తరగతి, ఇంటర్‌మీడియేట్, డిగ్రీ స్టేజ్‌లలో కూడా లీకేజ్, ప్రశ్న పత్రాలు లీక్ కావడం మనం చూస్తున్నాము. పేపర్ సెట్టింగ్‌కు యిచ్చేటప్పుడు, మైనారిటీ యిన్‌స్టిట్యూషన్స్ వారికి కాంటాక్టు చేయండని అంటున్నాము. ఆ కాంటాక్టుచేసే సందర్భంలో మైనారిటీ యిన్‌స్టిట్యూషన్స్‌వారు, ఆ ప్రశ్న పత్రాలను మనసులో పెట్టుకొని బయట లీక్ చేస్తున్నారు. అందువల్ల రాష్ట్రంలోని ఏదో ఒక జిల్లాలో ఏవో ఐదో, ఆరో ప్రశ్నలు దిగిపోతే మొత్తం స్టేట్ అంతా, ఎగ్జామ్స్ క్యాన్సిల్ చేయడం అనేది సబబుకాదు. ఎన్నో వ్యయ ప్రయాసలకు ఓర్చి పరీక్షలను కండక్టు చేయడం జరుగుతోంది. ఈ సందర్భంగా నేను ఒక సూచన చేయదలచుకున్నాను. లీకేజీ ప్రాబ్లం పోవాలంటే ఈ క్రింది మూడు పాయింట్స్‌ను పాటించవలసి వుంటుంది. 1 మైనారిటీ యిన్‌స్టిట్యూషన్స్ వారికి పేపర్‌సెట్ చేసుకునే అధికారం యివ్వండి. 2. జోనల్ వైజ్‌గా పేపర్‌సెట్ చేయండి. జోనల్ సిస్టం లేకపోతే ఒక దగ్గర పేపర్ అవుట్ అయితే రాష్ట్రం అంతటా పేపర్‌రాని పరిస్థితి వుంది. 3. మల్టిపుల్ క్వశ్చన్ పేపర్స్ యివ్వాలి. ఒక పరీక్ష హాలులో ముప్పది మంది విద్యార్థులువుంటే నాలుగైదు రకాల పేపర్స్ యివ్వండి. అప్పుడు మాస్ కాపియింగ్ జరుగదు. నాలుగు రకాల పేపర్సు యిస్తే ఎవరికి ఏ పేపర్ వస్తుందో, ఎవరికీ తెలియదు. అప్పుడు ఈ లీకేజ్ ప్రాబ్లం వుండదు. ల్యాంగ్వేజ్ ప్రాబ్లం విషయం చూద్దాం. ఫస్టు ల్యాంగ్వేజ్ తెలుగు, సెకండ్ ల్యాంగ్వేజ్ హిందీ, థర్డ్ ల్యాంగ్వేజ్

యింగ్లీషు. ఈనాడు రాష్ట్రావసరాలనుబట్టి యింగ్లీషు లేకపోతే ఇంజనీరింగ్, మెడిసిన్, లా మొదలైన కోర్సులు చదవడం కష్టం అవుతుంది. పోస్టుగ్రాడ్యుయేషన్ మొదలైనవి యింగ్లీషు లేకపోతే చదవడం కష్టం అవుతుంది.

ఆచరణలో చూస్తే ఫస్టు లాంగ్వేజి తెలుగు అవుతుంది. సెకెండ్ లాంగ్వేజి హిందీ అవుతున్నది. కానీ మన అవసరాలను దృష్టిలో పెట్టుకుని తెలుగు ఫస్టు లాంగ్వేజిగా, సెకెండ్ లాంగ్వేజి ఇంగ్లీషు, హిందీని తర్డ్ లాంగ్వేజిగా పెట్టాలి. అట్లా పెడితే గానీ రాష్ట్ర అవసరాలు తీరవు.

ఎంట్రెన్స్ పరీక్షల విషయం: ఇవి మనం ఇస్తున్న డిగ్రీలకే విలువ లేకుండా పెడతున్నారు. డిగ్రీలో ఫస్టు వచ్చినా, ఎంట్రెన్స్‌లో ఫెయిల్ అయిన వారున్నారు. కనుక ఎంట్రెన్స్ పెట్టినప్పుడు 50 శాతం ఎంట్రెన్స్‌లో మార్కులు, మిగతా 50 శాతం ఇంటర్ మీడియేట్ లేదా డిగ్రీ మార్కులు లెక్కకు తీసుకుంటే, అటు ఎంట్రెన్స్‌కు, ఇటు డిగ్రీకు వాల్యూ ఇచ్చినట్లు ఉంటుంది. దీనివల్ల చాలా మంది విద్యార్థులకు అన్యాయం జరగదు.

టెక్నికల్ ఎడ్యుకేషన్ విషయం: ఐ.టి.ఐ.లు, పాలిటెక్నిక్‌లు నడుపుతున్నారు. రెండు ఎయిడెడ్ ఇంజనీరింగ్ కాలేజీలు, 17 ప్రయివేటు పాలిటెక్నిక్ కాలేజీలు ఉన్నాయి. పాలిటెక్నిక్ కాలేజీలు, ఐ.టి.ఐ. కాలేజీలు చూస్తే, 20 ఏళ్ళ క్రితం పెట్టిన పరికరాలే ఆ పాలిటెక్నిక్ కాలేజీలలో ఉన్నాయి. సంవత్సరాలు గడిచినా క్రొత్త పరికరాలు ఉండవు. ఆల్ ఇండియా కౌన్సిల్ ఫర్ టెక్నికల్ ఎడ్యుకేషన్ సర్టిఫికేట్స్‌ను ఇస్తుంది. ఆ స్టాండర్డ్సు కూడా మెయిన్‌టైన్ చెయ్యలేకపోతున్నారు. పాలిటెక్నిక్ కాలేజీలలో కానీ, ఐ.టి.ఐ.లలో కానీ స్టాండర్డ్సు లేవు. స్టాండర్డ్సు మెయిన్‌టైన్ చెయ్యాలి. చాలా కాలేజీలలో రివైజ్డ్ స్కేల్స్ ఇవ్వకుండా, జి.వో. 948 అనే ఎరియర్స్ లేని దానినే అమలు చేస్తూ, స్టాఫ్‌ని హెరాస్ చేస్తున్నారు. వీరవాసరం పాలిటెక్నిక్ కాలేజీ స్టాఫ్‌కి పోస్టింగ్ ఆర్డర్స్ లేవు, సర్వీస్ రిజిస్టర్స్ లేవు. రివైజ్డ్ స్కేల్స్ ఇవ్వడం లేదు. వారిని హెరాస్ చేస్తున్నారు. ఆ కాలేజీ కరస్పాండెంట్ ఎక్స్ ఎం.ఎల్.ఎ. ఫార్మర్ జిల్లా ప్రెసిడెంట్. వారిని అడిగితే, "ప్రభుత్వం మాది, మినిస్టర్ మా వారు. మేము చేసుకుంటాము" అంటూ ప్రాపగాండా చేస్తున్నారు. ప్రభుత్వమే జి.వో. జారీ చేసింది. పాలిటెక్నిక్ కాలేజీలు ప్రారంభించాలంటే, గవర్నమెంటు రూల్స్ ప్రకారం పే స్కేల్స్, సర్వీసెస్ అమలు చేయాలని అన్నారు. ఆ జి.వో.ను ఇంప్లిమెంట్ చెయ్యాలి. రెండు నెలల క్రితం మంత్రిగారిని తీసుకువెళ్ళాము. తెలుగుదేశం ప్రభుత్వం కాదు, మేము చాలా స్పీడు అనివారన్నారు. ఏమి స్పీడో కానీ రెండు నెలలు దాటినా వారి సమస్యలు తీరలేదు. వెస్టు గోదావరిలో తణుకు, పోడూరు కాలేజీలలో ఇస్తున్నారు. వారికి స్కేల్స్, సర్వీస్ రిజిస్టర్స్ అమలు చేస్తున్నారు. ఒక జిల్లాలో రెండు కాలేజీలలో ఇస్తూ, ఒక్క జిల్లాలోనే, కాంగ్రెస్ పార్టీ వారి కాలేజీ కనుక ఇవ్వడం లేదు. మంత్రిగారు ఆలోచించి, వెంటనే తగుచర్య తీసుకుని, వారికి న్యాయం చేయాలని కోరుతున్నాను. ఐ.టి.ఐ. కాలేజీ విద్యార్థులు 1 లక్షా, 80 వేలమంది, పాలిటెక్నిక్ వారు 63 వేల మంది ఉన్నారు. వారికి అప్రెంటిస్‌షిప్ ట్రయినింగ్ ఇవ్వకుండా ఇబ్బంది పెడుతున్నారు. ప్రయివేటు ఐ.టి.ఐ. సెంటర్స్ 225, గవర్నమెంటు సెంటర్స్ కొన్ని ఉన్నాయి. ఐ.టి.ఐ. విద్యార్థికి రూ. 70 చొప్పున స్కాలర్‌షిప్ ఇస్తున్నారు. ఫీజులు

విద్యార్థికి రూ. 120 ఇస్తున్నారు. ఇదేం పద్ధతి? 10వ తరగతిలో రూ. 120 ఇచ్చి, 10వ తరగతి పాసయిన తరువాత, ఐ.టి.ఐ.కి వస్తే రూ. 70 ఇవ్వడం న్యాయం కాదు. వీరికి కూడా రూ. 120 ఇవ్వాలి. స్కాలర్‌షిప్ డబ్బు పెంచాలి. ఖచ్చితంగా ప్రభుత్వం వీరికి అప్రెంటిస్‌షిప్ సౌకర్యం కల్పించాలి. విద్యార్థులు చాలా బాధపడుతున్నారు. తక్కువ స్కాలర్ షిప్‌వల్ల, చదువుమానుకునే పరిస్థితి కూడా ఏర్పడుతున్నది. టెక్నికల్ ఇన్స్టిట్యూషన్స్‌లో విద్యార్థులకు బి.సి., ఇ.బి.సి. స్కాలర్‌షిప్స్ లేక ఇబ్బంది పడుతున్నారు. పాలిటెక్నిక్ స్టూడెంట్స్‌కు పార్ట్‌టైం బి.టెక్ కాలేజీలు మూడు పెడతామని గత ప్రభుత్వం హామీ ఇచ్చింది. ఆ హామీని నెరవేరుస్తారా? చెయ్యాలని కోరుతున్నాను. ఈ బడ్జెటులో దాని గురించి ఎక్కడా లేదు. చెప్పాలి.

డిగ్రీ కాలేజీలు: డిగ్రీ కాలేజీలలో చాలా వాటిలో స్టాఫ్‌లేక, లెక్చరర్లు లేక, బిల్డింగులు లేక, ఫిజికల్ డైరెక్టర్స్ లేక ఆటస్థలాలులేక, లైబ్రరీలు లేకుండా ఉన్నాయి. వాస్తవంగా చాలా డిగ్రీ కాలేజీలు అవసరం ఉన్నాయి. కానీ జూనియర్ కాలేజీలే ఉంటున్నాయి. ఆచంటలో ఒకే ఒక జూనియర్ కాలేజీ ఉంది. నా చిన్నప్పుడు పెట్టిన కాలేజీ అది. డిగ్రీ చదవాలంటే 10 కి.మీ. దూరంలో పెనుగొండకో, పాలకొల్లుకో వెళ్లాల్సి వస్తున్నది. మేము అడిగాము. అక్కడి అవసరం దృష్ట్యా డిగ్రీ కాలేజీ పెడతారా? బడ్జెటులో డిగ్రీ కాలేజీల విషయం చెప్పలేదు. ఉన్న బడ్జెటు, ప్రస్తుతంగల కాలేజీలకే చాలని స్థితిలో ఉంది. ఇంకా క్రొత్తవాటి సంగతేం చూస్తారు? క్రొత్తగా పెట్టేవాటి విషయం చెప్పకుండా, విద్యా అవకాశాలను మెరుగుపరుస్తామని చెప్పడంవల్ల లాభమేమిటి? వెనుకబడిన రాష్ట్రాలలో – విద్యా విషయకంగా, మన రాష్ట్రం తొమ్మిదవది: బడ్జెటులో స్వయం ఉపాధి పథకాలు కల్పిస్తామని గొప్పగా చెప్పారు. డిగ్రీ కాలేజీలలో స్టాఫ్ సర్వీసులు రెగ్యులరైజ్ కాలేదు. ప్రయివేటు పి.జి. డిగ్రీ కాలేజీలలో చేరిన వారి సర్వీసులు పర్మనెంట్ కావాలంటే పబ్లిక్ సర్వీస్ కమీషన్ టెస్ట్ పాస్ కావాలన్నారు. ఎప్పుడో 15 సంవత్సరాల క్రితం చేరిన వారికి, ఆ రూల్స్ ప్రకారం రెగ్యులరైజ్ చేసి, గవర్నమెంటు స్కేల్స్ ఇవ్వాలి. వారిని మళ్లీ సర్వీస్ కమీషన్ టెస్ట్ పెట్టి సెలెక్ట్ చేయడమేమిటి? కనుక వారిని వెంటనే రెగ్యులరైజ్ చేయండి. గవర్నమెంటు స్కేల్స్ ఇవ్వకుండా, రెగ్యులరైజ్ చెయ్యకుండా ఉంటే కష్టం. గత ప్రభుత్వం 13 డిగ్రీ కాలేజీలను స్వాధీనం చేసుకున్నారు. కానీ అక్కడ పనిచేసే వారి సర్వీసులు ఇంత వరకూ రెగ్యులరైజ్ చెయ్యలేదు. చేస్తారా? సర్వీసెస్ కౌంట్ చెయ్యకుండా ఉంటే, పెన్షనరీ బెనిఫిట్స్, పి.ఎఫ్. సదుపాయాలు లేక బాధపడతారు. కనుక వారి సర్వీసెస్ రెగ్యులరైజ్ చెయ్యాలని కోరుతున్నాను.

ప్రయివేటు ఇంజనీరింగ్ కాలేజీలను మెయిన్‌టైన్ చేయలేకపోతున్న వాటిని గవర్నమెంటు స్వాధీనం చేసుకోవాలి. ప్రయివేటు పాలిటెక్నిక్, కాలేజీలలో నెలకు రూ. 4 నుండి రూ. 5 వేల వరకు విద్యార్థి నుండి కలెక్ట్‌చేస్తూ, కనీసం స్టాఫ్‌కి జీతాలు కూడా ఇవ్వకపోతే ఎట్లా? మిస్‌మేనేజిమెంట్ చేసే ప్రయివేట్ పాలిటెక్నిక్ కాలేజీలను గవర్నమెంట్ తీసుకోవాలి. చెప్పిన మాటలను అమలు చేస్తేనే విద్యార్థులకు ఉపయోగం. తద్వారా దేశం అభివృద్ధి చెందుతుంది. కేవలం బడ్జెటులో కబుర్లు చెబితే చాలదు. బడ్జెటులో సరైన ఎలాట్‌మెంట్ లేదు.

ఇకనైనా ప్రయిమరీ ఎడ్యుకేషన్‌ను కంపల్సరీ చేయండి. అందరికీ ఉచితంగా టెక్స్టు బుక్స్ పంపిణీ చేయడం, స్కాలర్‌షిప్స్ మంజూరు చేయడం జరగాలి. అప్పుడే చెప్పిన మాటలు అమలుకు వచ్చినట్లు. కేవలం పుస్తకాలలో చెబితే లాభం లేదు. 1948వ సంవత్సరం నుంచీ కమీషన్స్ వేస్తున్నారు. రాధాకృష్ణన్ కమీషన్, కొఠారీ కమీషన్, మొదలియార్ కమీషన్ ఎన్నో ఉన్నాయి. ఆర్టికల్ 44 క్రింద రాజ్యాంగం చెబుతోంది. అన్నీ బ్రహ్మాండంగానే ఉంటాయి. ఆచరణలో ప్రణాళికా పెట్టుబడులు, కేటాయింపులు పెరిగితే తప్ప విద్యార్థులకు లాభదాయకం కాదు. చాలామంది డాక్టర్లు, ఇంజనీర్లు ఉద్యోగాలు లేకుండా ఉన్నారు. 28 లక్షల మంది నిరుద్యోగులున్నారు. డాక్టర్లు, ఇంజనీర్లు అమెరికా, రష్యా వంటి దేశాలకు వెళ్ళి జీవిస్తున్నారు. మన దేశంలోని మేధావంతులు మనకు ఉపయోగంగా లేరు. వారిని మన దేశమే ఉపయోగించుకోవాలి. అంటే వారికి అవకాశాలు, అర్హతలు, సదుపాయాలు కల్పించాలి. అప్పుడే బడ్జెటు కబుర్లు, థియరీలు ఇంప్లిమెంట్ అవుతాయి. బడ్జెటు నిధులు పెంచకుండా చేస్తే, ఆచరణ సాధ్యంకాదు. ఖచ్చితంగా స్కూల్ ఎడ్యుకేషన్ మీద శ్రద్ధ తీసుకోవాలి. రోశయ్యగారు లెక్కలు చాలా చెబుతున్నారు. అవి కరెక్టుకావు. అది తెలుసుకోవాలంటే ఎడ్యుకేషన్ అవసరం. చాలా మంది రోశయ్యగారి ఉపన్యాసం చూసి బ్రహ్మాండంగా ఉంటుందని, స్కూల్స్ బాగా పెడతారని, హాస్టల్స్ కడతారని అనుకుంటున్నారు. కానీ ప్రాక్టికల్‌గా జరుగవు అని తెలియదు. కారణం అందరూ చదువుకోలేదు కనుక. చదువుకుంటే, రోశయ్యగారు చెప్పినా, నేను చెప్పినా, ఎవరు ఏం చెప్పినా స్టడీ చేస్తారు. కనుక ఎడ్యుకేషన్ కంపల్సరీ చేయండి. ఎలాట్‌మెంట్ పెంచండి. అప్పుడే రాష్ట్రాభివృద్ధికి వీలు కలుగుతుంది. బడ్జెట్ ఎలాట్‌మెంట్ తగ్గించినందుకు నేను నిరసన తెలియచేస్తూ, నాకీ అవకాశం ఇచ్చినందుకు ధన్యవాదాలు తెలుపుతున్నాను.

### ప్రకటన :

### శ్రీ జె. రామమోహనరావు అరెస్టు, తదుపరి విడుదల గురించి

Mr. Deputy Speaker:- I am to announce to the House that Sri J. Rama Mohan Rao was arrested at Kurnool on 6-4-90 for ~~staging Dharna in front of Andhra Bank, Rajahmundry and later~~ released on the same day.

Now, the House is adjourned to meet against 8.30 A.M. tomorrow.

(The House then adjourned at 1.49 P.M. to meet again at 8.30 A.M. on Tuesday, the 10th April, 1990.)